రఘువంశ గీతిక

కవికుల తిలకుని - కమ్మని సంస్కృత
'రఘు వంశమ్ము' ను - రమ్య కావ్యమున
కనువాదమ్మిది - ఆంధ్ర గేయముగ !

విద్వాన్. లగడపాటి భాస్కర్,
యం.ఏ., యం.ఇడి.,

శ్రీ జ్ఞాన ప్రసూనా ప్రచురణలు
5-592, ముత్యాలమ్మ గుడి వీధి
శ్రీకాళహస్తి - 517644.

RAGHU VAMSA GEETHIKA

(Geyam)

LAGADAPATI BHASKAR, M.A.,M.Ed.

Editor & Publisher :
Smt. L.Syamala Devi, B.Sc., M.A., M.Ed.
5-592, M.G.Street,
Srikalahasti - 517644

First Edition :
May 2003

మూల్యము : రూ.120/-

Printed at :
Neo - Soft Computer Institute,
Near Ambedkar College,
Baglingam Palli, Hyderabad - 44.

(Computer Operator):
B.Rajkumar, B.A., M.D.S.E.,

అంకితం

శ్రీభద్రాచలాధిష్ఠితులై
భక్తజన కల్పకాలై
ప్రభాసిస్తున్న కరుణా
ప్రపూర్ణులు
శ్రీ సీతారాముల
పాదపద్మములకు.



నా ప్రయత్నం గురించి..

భారత రామాయణాలు భారతీయుల జీవన స్రవంతికి అటునిటు గట్లు. పండితునికీ, పామరునికీ గూడ నిత్యజీవితంలో ఎదురయ్యే ఎన్నో సంఘటనలకూ, సంఘర్షణలకూ, ఈ రెండు గ్రంథాల నుంచీ పోలికలు దెచ్చి చూపడం; అవసరమైనప్పుడు ఓదార్పు పొంది పరిస్థితులతో రాజీ పడటమూ తెలుసు. శ్రీరామ చంద్రుణ్ణి కవులు రాజచంద్రుడంటే, విజ్ఞులు అధర్మాన్ని అంగీకరించని నిష్ఠుర దండనాశీలిగా, వీరులు జగదేక పరాక్రమోపేతుని గా పేర్కొన వచ్చు గాక ! సామాన్యులకు మాత్రం ఆయన దేవతా మూర్తుడు ! పట్టాభిరాముని పటమో, ప్రతిమో లేని గ్రామా లీదేశంలో లేవంటే అతిశయోక్తి గాదు. ఆసియా దేశాలన్నింటిలోనూ అనేక విధాలుగా ఈ రామచరితం వినిపిస్తూ వుంది. అందుకే రామునికి సీతేనూతుం దనే ప్రశ్న ఉదయించింది ! మంచి పాలనను 'రామ రాజ్యం' గా, మంచి దాంపత్యాన్ని 'సీతా రాముల జంట' గా, వింటున్నాము. విడదీయరాని అన్నదమ్ముల అనుబంధం రామలక్ష్మణులనే ద్వంద్వ సమాసంగా సార్థక మయ్యింది. జన జీవనంతో విడరాని సంబంధం ఉన్నందువల్లే ఎన్నో రామాయణాలు ద్భవించాయి. ఇంకా, ఇంకా ఉద్భవిస్తున్నాయి. విసుగు లేకుండా ఎక్కువ మంది అక్షరాస్యులు వాల్మీకాన్నైనా, మొల్లనైనా చదువుతూనే ఉన్నారు. ఆధునికులు కొందరు త్రేతాయుగం నాటి వస్తువును ఈ నాటి సాంఘిక పరిస్థితులతో పోల్చి ఖండన మండనలు కూడ చేస్తూ, ఆ కథా వస్తువును విడరాని దానినిగా చెప్పకనే ఒప్పు కుంటున్నారు.

అలా వస్తు ప్రశస్తిని బట్టి కవులూ, కవుల గొప్పదనాన్ని బట్టి గ్రంథాలూ, ప్రసిద్ధి కెక్కుతున్నాయి. సాధారణ కవుల నటుంచి కాళిదాసు వంటి మహాకవి విషయాని కొస్తే ఆయన ఏది చెప్పినా క్రొత్తదనం కొట్ట వచ్చినట్లు కనిపిస్తుంది. ప్రతి ఊహా

మనోహర దృశ్యమే ! ప్రతి పలుకూ ప్రతిధ్వనిస్తుంది. ప్రతిఫలిస్తుంది. పరవశింప జేస్తుంది. పరిమళిస్తుంది. ప్రకాశిస్తుంది. పట్టి కుదుపు తుంది. పుట్టెడు భావాన్ని కుమ్మరిస్తుంది. అందుకే ఆనాక ధీమాతో ఆ మహాకవి రస వృత్తి కోసం కథనొక్కదాన్నే తీసి కొని, చిన్న చిన్న వివరాలతో సహా వర్ణించి, పాఠకుని పట్టుకొనే ప్రయత్నం చేయలేదు. ఒక్క వంశంలో వచ్చే ఎందరివో, ఎన్ని సందర్భాలవో, కథ లెన్నుకొని, ఏక సూత్రంలో కూర్చి, ఔత్సుక్యావహంగా రచించి, ఔరా ! అనిపించే క్రొత్త పంథా త్రొక్కాడు.

అందరూ రాముని కోసం రామాయణం చదువుతారు. అందులో రాముని కాలానికి ఎక్కువ ప్రమేయం వుంది. శ్రీమహా విష్ణువు మానవుడై జన్మించిన వంశం గొప్పది. అతనికి తలిదండ్రులుగా, తాత ముత్తాతలుగా, అని పించుకొన్న వారు గూడ ధన్యాత్ములు ! ఆవంశం వలన భూగోళం మీద సాగరం వెలసింది. అది చంద్రాదులకు జన్మస్థాన మయ్యింది. వైకుంఠుని శయ్యా మందిరమే అయ్యింది. ఆ వంశంలోనే రఘువు లాంటి వీరుడూ, త్యాగీ, శతముఖాల ఫల సంపన్నుడూ, పుట్టి వంశస్థాపకు డయ్యాడు. ఆయన వెనుక తరాలవారు రాఘువు లయ్యారు. ఆ రఘువు పేరనే ఆ వంశం ఖ్యాతికెక్కింది

ఒక వ్యక్తి గొప్పదనానికి స్వీయ శక్తీ, పరిస్థితుల ప్రభావమే కాక, వంశం కూడా ఎంతో దోహదం చేస్తుంది. అందుకే శ్రీరాముని ఘనత తెలుసుకొన గోరేవారు, ఆయన దివ్య చరితం ఆలకింప గోరేవారు, అతని వంశ వృత్తాంతాన్ని గూడ కూలంకషంగా తెలుసుకో కుతూహల పడతారని కాబోలు కవికుల గురువు రఘు వంశ కావ్యాన్ని రచించి వుంటాడు. ఫలాన్ని భక్షిస్తూ, దాని రుచిని పొగిడే వారు సామాన్యంగా, ఆ ఫలాన్నిచ్చిన వృక్షాన్ని గూర్చి ఎక్కువగా ఆలోచించరు.

అది కృతఘ్నత. కాని, కాళిదాసు ఫలం తిని వృక్షాన్ని మరచి పోయిన వారికి దాన్ని గుర్తు చేయడం వరకే గాదు, దర్శనఫలం లోనే ఫలాస్వాదన మాధుర్యం చవిచూడ గలిగే టట్టు చేయ గలిగాడు.

కథా వైవిధ్యం గల ఈ మహాకావ్యం ఆయన కావ్యాల్లో చివర, నాటక రచనకు ముందూ చేసి ఉంటాడని ఊహిస్తారు బాగా... కుమార సంభవం వంటి కమ్మని, సర్వాంగ సుందర వైవి...ధ్యం తర్వాత, దీనిని అనేకానేక సూత్రాలను వ్రేళ్లతో నియంత్రిస్తూ తోలుబొమ్మల్ని ఆడించే నిపుణుడిలా, కొన్ని గంటల్లో వెండి తెరమీద ఎన్నెన్నో దృశ్యాలను చూపి మైమర పించగల సినీ దర్శకునిలా, కంటికి కొట్టవచ్చినట్టు అగుపించే వాక్చిత్రాలతో ఈ కావ్య నిర్మాణం చేశాడు. ఇందులోని కథలు రామాయణ మంత ప్రసిద్ధాలు కావు. పూర్వ రాజుల భవనాల్లో వైభవాలు దర్శించడానికి వేళ్లే పర్యాటకుల లాగా, కుతూహల మున్నవారు కాళిదాస కవితా హర్మ్యం ఎంత చిత్ర, విచిత్రమైన నగిషీలతో, మయసభను మరపించే అపూర్వ సృష్టి విన్యా సాలతో, అలరారు తున్నదో చూడవచ్చు.

నిపుణుడైన దర్శకుడూ, వ్యాఖ్యాతా లేకుండ ప్రాచీన చారిత్రక శిథిలాలు దర్శించి తృప్తి పడలేనట్టు, కాళిదాసు కవిత్వాన్ని-భాషా సారళ్యమున్నా-అర్థం చేసుకొని ఆనందించ డానికి కొంత అధికారం కావాలి. భారతీయ సంస్కృతీ సంప్రదా యాలూ, వేద పురాణ ప్రమాణాలూ, ఆచార వ్యవహారాలూ - అంతో యింతో తెలిసి వుంటేనే గాని ఆ మహాకవి చమక్కులూ, పదాల గారడీలూ, సముద్ర తీరంలో ఎత్తైన స్థంభం మీద తిరిగే దీపపు వెలుగు పుంజంలా-మరల మరల, ఏదో ఏదో ద్యోతక పరుస్తూ, ఎంతో దూరం మన చూపు వెళ్లేటట్టు చేస్తూ ఉండే భావార్థ ప్రకాశకాలైన వాక్య విన్యాసాలూ, మనకు అర్థం కావు.

అలరింప జేయ లేవు. అలాంటప్పుడు అనువాదంలో కవి హృదయం ఆవిష్కరించి పూర్తిగా చూపడం తరంగాని పని.

వ్యక్తికీ-ప్రతిమకీ, గాయకుని గాత్రానికీ - గాత్రానుసారి యైన వాయిద్యానికీ, వెన్నెలకూ-కృత్రిమ విద్యుద్దీప కాంతికీ ఉన్నంత తేడా మూలానికీ అనువాదానికీ ఉండనే ఉంటుంది. పైగా మూలకర్త ఎటు వెళ్లినా ఆయనకు స్వేచ్ఛ వుంది. అనువాదకుడు అడుగులో అడుగు వేయవలసిన వాడు. ఇదే కష్టం. సంస్కృతంలో ఒక్క పదంలో కాదుగదా, ఒక్క పదాంశంలో, ఒక్క దళంలో, ఒక్క అలంకార కీలకాన్ని, ఒక శ్లేషనీ, ఒక ధ్వనినీ, ఎంతో గంభీరమైన భావ బీజాన్ని, నిక్షిప్తం చేయవచ్చు. ఆ గీర్వాణంలో అలతి పదాలతో, అలతి శ్లోకాలతో, ముక్తకంలో లాగా విడి విడిగా భావ వ్యక్తీకరణ చేసుకుంటూ పోవడం కాళిదాసు పద్ధతి. ఇక అందాల మహలు అదే తయారవుతుంది. వర్ణనా హర్మ్యాల నిర్మాణం కోసం ఇతర కవుల్లా పని గట్టుకొని చేసినట్టుండదు.

అంత్రాను వాదాలు ఈ కావ్యానికి ఇది వరకే గద్య పద్యాలలో వచ్చాయి. చక్కని చిక్కని భాషలో, ఖచ్చితమైన మాత్రా నియమంతో, గానాను కూలంగా, గేయంగా రాయాలనే తలంపుతో నేనీ పనికి పూను కొన్నాను. కార్యం ఎంత కష్టమైనదో తెలుసు. దిగిన తర్వాత అది ఊహకు మించిన లోతున్నదన్న సత్యం తెలిసింది. కొన్ని చోట్ల శ్లోక భావం నాలుగు చరణాల్లో ఇమడలేదు. కొన్ని చోట్ల నాలుగు చరణాలకు చాలలేదు. వెంటవెంటనే గేయం నడక మార్చడం, పద్యంలో ఛందస్సు మార్చినంత అనువుగా ఉండదు. కనుక ఎక్కువ భావం ఉన్న శ్లోకానికి అనువాదం చిక్కగా కుదించీ, తక్కువ భావంగల శ్లోకానువాదం ధారాళంగా సాగదీసి చేయవలసి వచ్చింది.

తప్పని చోట్ల కొన్ని ద్విపదులూ, పంచ పదులూ, షట్పదులూ కూడ చేయ వలసి వచ్చింది.

పందొమ్మిది సర్గలతో, రాముని వెనుక కుశుని విడిస్తే చెప్పుకోదగ్గ గొప్ప కథనం లేని, అగ్ని వర్ణుని పర్యంతం వ్యాపించిన రఘువంశ కావ్యాన్ని పూర్తిగా అనువదింప దలపలేదు. శ్రీరామ పట్టాభిషేక పర్యంతమే చేయదలచి అంతటి తో విరమించాము. కనుక పదునాల్గవ సర్గ లో రామపట్టాభిషేకం తో ఈ కావ్య గేయానువాదం ముగింప బడినది. కాళిదాసు హృదయం, కావ్య హృదయం కూడా, ఇంతలోపలే ఆవిష్కరింప బడగలదని అనుకొంటున్నాము. ఆ మహాకవే ఈ కావ్యాదిలో తనను గూర్చి వినయంగా చెప్పుకొంటూ 'మంద బుద్ధిని నేను కవి యశస్సు కోసం ప్రాకులాడటం లో, పొడుగరి అందుకో దగిన ఎత్తైన వృక్షములోని ఫలాన్ని మరుగుజ్జువాడు అందుకో గలిగినట్లు' ఈ సూర్య వంశ వర్ణన అనే గురుతర కావ్యానికి పూనుకొన్నానని చెప్పుకోగా, ఆ మహాకవి శ్లోకాల్ని, నా భాషలో, అందరికీ అందుబాటు లోని గేయంలో చెప్పబూనటం దుస్సాహసమే ! అయినా కాళిదాసు వస్తువును ముట్టుకొన్నందు వల్ల పూలతో గూడిన నారకు తావి అబ్బినట్లు నాకూ కొంత కవి యశం, యశము లభించ గలదనే స్వార్థం నా ఈ ప్రయత్నంలో ఉంది. విద్వాంసులకే విద్వాంసుల పరిశ్రమా, కవులకే కావ్య కళా మర్మాలు తెలుస్తా యంటారు గనుక, సహృదయ కవి పండితులు ఇందులోని గుణలేశాన్ని మెచ్చుకొంటే సంతోషం. కాళిదాసు కవితా క్షీరంలో నేను కలిపిన నీటితో పాటు ఈ సేవ్య మిశ్రమాన్ని పాఠక హంసల పాలు గావిస్తున్నాను. అందించిన సేవ నాది. ఆస్వాదించిన రాసిక్యం పాఠకులది.

సదా మీ సాహితీ సేవకుడు,
లగడపాటి భాస్కర్.

శ్రీకాళహస్తి,
(స్వభాను, వైశాఖం.)

రఘు వంశ గీతిక : సర్గ - 1

వంశ ప్రశస్తి.....

కడలి రశన - గాగ నొప్పు
కమ్మనైన - భూ ఖండము..!
సువిశాలము - సుంద రమ్ము..
సుర సీమకు - ప్రతి రూపము !.. 1

అట్టి భూమి - కేలిక లా
రాజులు, రఘు - వంశీయులు..!
పుట్టుకతో - పరిశుద్ధులు ..
కర్మ వీరు - లకళంకులు !.. 2

స్వర్గలోక - పర్యంతము
స్యందనముల - నడుపు వారు..!
అక్కరతో - అగ్ని కార్య
మను దినమ్ము - దీర్చు వారు!.. 3

కోరి వచ్చు - నర్థి కొంగు
బంగారము - చేయువారు..
క్రూరుల శి - క్షించు వారు,
కర్తవ్యము - దీర్చు వారు !.. 4

దానములను - చేయుటకే
ధనముల నా - ర్జించు వారు..
అనృతమునకు - నులికి వారు
అతి భాషణ - చేయ బోరు !.. 5

కీర్తి కొఱకు - జైత్ర యాత్ర
సంతుకు సం - సార యాత్ర..!
బాల్యమందు - బ్రహ్మ చర్య
మనుసరించి - విద్య బడసి, 6

యౌవనాన - గృహస్థులై
వయసు మీర - వనము నందు,
వరలుదు రా - భూమి పతులు
భక్తిని, మరి - ముక్తి గోరి ! 7

దిలీప చక్రవర్తి

వేదములకు - ఓం కారము
ఆది యైన - యట్లు గాగ..
వైవస్వతు - డను మను విల
వెలసె మొదటి - రాజుగాగ. 8

అతని వంశ - మందు బుట్టి
అలఘు కీర్తి - నంది నాడు,
పాల కడలి - చంద్రు నట్లు
పరి శుద్ధుడు - దిలీపుడును ! 9

అతని మేను - సమున్నతము
అతని రూపు - అపురూపము
అతని జ్ఞాన - మద్భుతమ్ము
అతని చేష్ఠ - సాధు మతము ! 10

అరికి భీతి - గొల్పు నతడు
ఆశ్రితులకు - ప్రియ కరుండు..
వీరమె భీ - కరము గాని,
కరుణ గలదు - గుండె నిండ ! 11

తన పాలన - లో దోషుల
తగిన రీతి - దండించుట,
హద్దు మీర - రతని ప్రజలు
సాంప్రదాయ - ముల బద్ధులు ! 12

వేయి రెట్లు - వృష్టి నివ్వ
భానుడు గ్రహి - యించు నీటి,
అటులె ప్రజా - వృద్ధి కొఱకు
పన్నుల గ్రహి - యించు నితడు ! 13

సేన యేల ? - అతని కది
రాజ లాంఛ - నమ్మె కాని,
కార్య సాధ - నకును బుద్ధి,
కడు నెక్కిడి - విల్లు కలదు ! 14

అతని మంత్ర - మతి గూఢము,
ఫలము చేత - నది యూహ్యము ! 15
పురుషార్థము - నెరవేర్పగ
పూనె గాని - తన దేహము !
భీతి చేత - నాత్మ రక్ష
చేయు నంచు - చెప్ప దగదు ! 16

ఆర్తి లేక - పుణ్యములను,
ఆశ లేక - అర్థములను..
అర్జనమ్ము - చేసి యతడు
అనుభవించె ! - అవని మించె ! 17

ఒరుల గూర్చి - యెరిగె నేని
ఒక్కింతయు - పలుక బోడు..
ఓర్చును తగు - శక్తి యున్న,
గుప్త దాన - ములను మిన్న ! 18

వివిధ శాస్త్ర - పారగుడై
శిష్ట ధర్మ - కర్మ గుడై,
విషయాలకు - జిక్క నట్టి
వృద్ధు డైన - పిన్న యతడు ! 19
శిక్ష రక్ష - పోషణముల
శ్రద్ధగ జరి - పించి ప్రజకు..
దిలీపుడే - తండ్రి యాయె,
తలపరు నిజ - పితల నేరు ! 20

దండ్యులనే - దండించును,
సంతతికే - సతిని గొనును !
అర్థ కామ - ములు రెండును
అతని యెడల - ధర్మమునకె ! 21

ఇంద్రుని మె - ప్పించె నతడు,
ఇల జన్మము - లెన్నొ చేసి..!
ప్రతిగ నతడు - వాన కురుసి
భువిని పో - షించె మురిసి ! 22

తమ సంపద - లొకరి కొకరు
లోక విభుడు - నాక విభుడు..
తమిని యిచ్చి - పుచ్చు కొనగ
తనిసెను లో - కాలు రెండు ! 23

ఆ దిలీపు - కీర్తి నెవరు
అనుక రింప - లేరు చూడ,
చౌర్య చర్య - లేదు వీట,
చోరు డనుటె - చేదు మాట ! 24

అర్తుని కౌ - షధము వోలె
ఉత్తము డఖి - మతు డరియును,
ప్రీతి పాత్రు - నైన దుష్టు
వీడు విషాం - గమును వోలె ! 25

వేయు మాట - లేల ? విధియు
వెలయు దిలీ - పుని కాయము..
పరుల శ్రేయ - ములకు గూర్చు
పంచ భూత - ములను గూర్చె ! 26

అతని చేత - లతని చర్య
లన్నియు న - న్యోప కృతికె ! 27

అంబు నిధియె - అగడ్తగా
వేలయె మొల - నూలు గాగ..
భూమండల - మొక పట్టణ
మా భూపతి - శాస నాన ! 28

దిలీపుని ఆర్తి - ఆశ్రమ ప్రయాణము

మగధ వంశజ - యైన మానిని
మానసము దా - క్షిణ్యముల ఖని !
అల సుదక్షిణ - నామ ధారిణి
అలరె నాతని - ధర్మ పత్నిగ ! 29

అంతి పురిలో - ఇంతు లెందరు
అతని కున్నను - అతి మన స్విని..
ఆ సుదక్షిణ. - రాజ్య రమలనె.
ఆత డెంచును - ఆత్మ సఖులుగ ! 30

ఆ ప్రియాంగన - యందు నాత్మజు
నంద గోరు ది - లీపు కోర్కెలు..
ఆశలకె యూ - పిరులు నింపెను
అతని కోర్కెలు - వీడ కుండెను ! 31

ఏదియే నొక - వ్రతము నెఱపగ
ముదముతో సం - తతిని బొందగ..
రాజ్య భారము - మంత్రు లందిడి
రాజు వెడలె వ - సిష్ఠు జూడగ..! 32

బ్రహ్మ చర్యము - నూని దంపతు
లాత్మ నిష్ఠను - అరిగి రాశ్రమ
మతి గభీరం - బైన రథమున..
మెఱపు దీగయు - నింద్ర గజమును
వాన మేఘము - పైని జనినటు ! 33

ఆశ్రమంబున - కార్తి గూర్పక
అలతి పరివా - రమున బోయిన..
సురుచి రంబగు - దంపతుల, తే
జమున సేనల - భ్రాంతి గల్గెను ! 34

సార వృక్షపు - జిగురు వాసన
సార పుష్ప ప - రాగ సారణ !
లలిత చలిత వ - నాంత పాదప
విసరమై విల - సిల్లె గాలులు ! 35

తేని రథ చ - క్రాల ధ్వనులను
మేఘ గర్జగ - నెంచి నెమళులు,
విన్చె షడ్జమ - స్వరము, వేడుక
వినుచు రా జా - శ్రమము కేగగ ! 36

శంక వీడిన - జింక లిరుగడ
నిలచి యుండగ - హరిణి కన్నుల,
భార్య కన్నుల - గాంచె ప్రభుడును..
చెలువయును తన - మగని కన్నుల
పోల్కలను గనె - లేళ్ల పురుషుల ! 37

మధుర మై చెవి - సోకు సారస
కూజితము విని - మోము లెత్తిన..
రాజు, రాణియు - జూచి రచ్చట
స్తంభ విరహిత - తోరణమ్ముల ! 38

పవన మును కూ - లముగ వీచుచు
భావి ఫలితము - ముందె చూపగ..
ధూళి వ్రాలని - రథ జవమ్మున
తరలి పోయిరి - సతియు పతియును ! 39

కొలని తామర - కూర్మి గంధము !
అలల కల్లో - లమున శీతము !
ఆత్మ నిశ్వా - సముల బోలిన
దాని నాఘ్రా - ణించు చేగిరి ! 40

తామొసంగిన - యూపములనే
తాల్చి గుర్తుగ - వెల్గు గ్రామము
లందు యాజ్ఞికు - లొసగు 'నాశిసు`
లంది, ముందుకు - సాగి పోయిరి ! 41

క్రొత్త నేతులు - గొంచు వచ్చిన
గొల్ల పెద్దల - జూచి ప్రీతిని..
దారి ప్రక్కల - నున్న వృక్షపు
పేళ్ల నడుగుచు - సాగిపోయిరి ! 42

రాజ దంపతు - లట్లు రాజిలు
వేషముల వెలు - గొంది పోవగ..
చంద్రునికి చి - త్రకును యోగము
కల్గి నట్లుగ - కాను పించెను ! 43

దర్శనీయము - లైన దృశ్యము
లెల్ల జూపుచు - ధర్మ పత్నికి,
సాగగా నా - తేడు ముందుకు
సమయ దీర్ఘత - తెలియ దాయను ! 44

అస దృశంబగు - యశము నందిన
ఆ దిలీపుడు - ఆత్మ సఖితో..
అలసి పోయిన - అశ్వములతో
చేరె నాశ్రమ - మపర సంధ్యను ! 45

అప్పు డప్పుడె - యాశ్ర మమునకు
కుశలు, సమిధలు - కూర్చు ఫలములు..
తెచ్చు తపసుల - కెదురు కోల్లై
ఎగయు జ్వాలల - నొప్పు నగ్నులు ! 46

పర్ణ శాలల - వాకిళుల లో
నివ్వరిని గొను - లేళ్ల గుంపులు..
ఋషుల పత్నుల - సంత తులవలె
మసలె వాడుక - పడిన వగుటను ! 47

నీటి కుండల - చెట్ల పాదులు
నింపు ముని క - న్యకలు తొలగిరి..
నీరు ద్రావగ - వచ్చు పక్షులు
బెదరునని తా - మున్న నచ్చట ! 48

పర్ణ శాలల - ముందు బోసిన
నివ్వరిని పా - యంత నమ్మున..
ప్రోగు చేయుచు - నుండ, చెంతనె
నిలచె లేళ్లును - నెమరు వేతల ! 49

గాలిలో పై - పైకి లేచెడు
పొగలు దెల్పును - అనల జ్వాలనము..
పొగల గంధము - దెల్పు చాహుతి
అతిథులకు నవి - గూర్చు సుకృతి ! 50

వశిష్ఠుని దర్శనము

అట దిలీపుడు - రథము దిగి, తా
నరిగె నాశ్రమ - మాత్మ సఖితో..
శాస్త్రి దృక్పథ - మున్న రాజును
సపత్నీకులు - మునులు గొలిచిరి ! 51

పత్నితో జని - ప్రభుడు తన గురు
జూచె భార్యా - యుతు వశిష్ఠుని..
'స్వాహా' సేవిం - పగ వెలింగెడు
హవ్య వాహును - బోలు వానిని ! 52

రాజ దంపతు - లరసి మ్రొక్కగ
రాజగురు దం - పతుల కప్పుడు..
ప్రేమతో నా - శీర్వ దించిరి
అల వసిష్ఠుడు - అరుంధతియును ! 53

ఆశ్ర మమ్మున - అతిథి సత్కృతి
అర్థిమై, వి - శ్రాంతి గూర్చగ..
అంతటాముని - అధిపు గన్గొని
అడిగె కుశలము - లతని భూమిని ! 54

మాట నేర్పరి - యౌ దిలీపుడు
అరి భయంకరు - డైన భూపుడు..
ఆ యధర్వణ - వేద పారగు
తోడు, పార్థము - గాగ నిట్లనె ! 55

స్వామి ! దైవిక - మానుష్యమ్ములు
ఆపదల నీ - వాపి కాచుట..
రాజ్యమున స - ప్తాంగ రక్షణ
కేమి లోటని - చెప్ప వచ్చును ? 56

లక్ష్య మొకటినె - కొట్ట గల నా
అస్త్ర నిచయము - లేల స్వామీ ?
మంత్ర మహిమను - మీరు శత్రుల
మఱుగు నుండియు - మట్టు బెట్టగ ! 57

హోతవై నీ - వగ్ని లందున
వేల్చు హవ్య మ - వగ్ర దోషము
చేత నిండెడు - సస్య ముల కిడు
గాదె ! పుష్కల - మైన వర్షము ! 58

నీ వ్రతా ధ్యయ - నమ్ము మహిమనె
నాదు పాలన - లోని మనుజులు..
నిండు నూఱే - ళ్ళీతి బాధల
దక్కి సుఖములు - బడయు వారలు ! 59

బ్రహ్మ జన్ముడు - మాకు గురువై
బరగి నిరపా - యముగ మాకై..
చింత జేయగ - వంత లెట్టులు
చేర గలవో ! - స్వామి మాకును ! 60

సంపదలకును - కొదువ లేదిల,
రత్న ప్రసవయొ - రాజ్యమో ముని !
కాని మీ కో - డలు ప్రజావతి
కాని కతమున - కుందు చుంటిని. 61

నేను చేసెడి - శ్రాద్ధ కర్మలు
నాదు వెనుకను - సాగ వనుకొని..
పితృ దేవులు - పితృ భోజ్యము
తృప్తిగా గై - కొన రొకప్పుడు ! 62

నేనొసంగెడు - నీరు వారలు
నా పరమ్మున - దొరుకదను వగ..
వెచ్చ నూర్చుచు - వేడి వేడిగ
త్రాగు చుందురు - ధార్మి కోత్తమ ! 63

యజ్ఞ కర్మల - శుద్ధు డైనను
పుత్రహీనత - పొలుపు దప్పితి..
చక్ర వాళ మ - హీంద్ర మట్టుల
సప్రకాశుడ ! - నప్రకాశుడ !.. 64

తపము దానము - దెచ్చు పుణ్యము
తనకు పరమున - గూర్చు సౌఖ్యము !..
శుద్ధ వంశము - నందు సంతతి
స్వామి ! యిహ పర - సౌఖ్య ప్రదమగు ! 65

స్రష్ట వౌదు ! వి - శిష్టముని, నీ
యాత్రే మమ్మున - ఫలము నివ్వని
వృక్ష మటు సం - తాన రిక్తుని,
నన్ను గని దయ - జూడ రేలని ? 66

అంత్య ఋణమును - దీర్చ లేనను
ఆత్మ వేదన - యనవ రతమును..
స్నాన మాడని - సామ జమునకు
కట్టు గొత్తటు - కూర్చు బాధను ! 67

గురుని ఆశ్వాసము - ఉపాయము

అనిన తేనిని - వినిన ముని తన
ధ్యాన స్థిమిత వి - లోచ నమ్ముల..
సుప్త మీన - మైమ్మన మడు గటు
క్షణము మిన్నక - యుండె నేమిటో !?.. 68

కొంత వడికా - యపర బ్రహ్మయు
తేని యనప - త్యతకు కతమును..
దివ్య దృష్టిని - దెలిసి దయతో
అతని కిట్లని - చెప్ప దొడగెను ! 69

'ఆర్తి నందకు - మునివి నాథా !
అసలు కథ యిది - వినుము శ్రద్ధగ.. 70

స్వర్గమున సుర - నాథు గొల్చియు
సరగ భూమికి - వచ్చు నప్పుడు..
కల్ప వృక్షపు - నీడ బండిన
కామ ధేనువు - కనవు నీవును..! 71

స్నాత యౌ నీ - ధర్మ పత్నిని
తలపు నందిడి - తరలి వచ్చుచు..
ధేను వందన - మాచరింపక
తగని యపచా - రమును జేసితి ! 72

పత్ని దలచుచు - నపత్యమునకు
పరుగు లెత్తెడు - నిన్ను గినిసిన..
సురభి తన సే - వలను జేయక
సంతు లేదని - శాపమిచ్చెను..! 73

ఆమె శాపపు - వాక్కు లప్పుడు
గగన గంగను - నీదు దిగ్గజ
ధ్వనుల యందున - గలసి పోవుట,
వినరు నీవును - నీదు సారథి..! 74

పూజ్యులను పూ - జింప కుండుట
కోరి శ్రేయము - లద్దు కొనుటే !..
ఆమె యిప్పుడు - వరుణ దేవుని
దీర పుత ప - హాయ్యా గొనగి ! 75

ఉరగ బంధ క - వాట మైనది
ఉరు రసాతల - మందు నున్నది..!
నీవొనర్చిన - తప్పు నిప్పుడు
చెప్పి కొనగా - దొరుక దాయెను ! 76

ఆమె పుత్రియె - నాదు ధేనువు !
ఆమె ప్రతిగా - నీమె గొలువుము..
నిష్ఠతో నీ - సతియె తోడుగ
గొల్చి తేనియు - గూర్చు ఫలమును ! 77

అనుచు నుండగ - మాట మధ్యనె
అరుగు దెంచెను - అడవి నుండియు..
అమర ధేనువు - అనుగు పుత్రియు
అల వసిష్ఠుని - యిష్ట ఫలమును ! 78

పల్ల వారుణ - వర్ణ మొప్పగా,
చంద్ర వంకను - బోలి నుదుటను..
తెల్ల మచ్చను - దార్చి శశి తో
నొప్పు సంధ్యన ! - నుండె నందిని ! 79

వత్సమును వీ - క్షింప నందికి
కుండ పొదుగటు - చేపి వెచ్చగ..
కురిసె క్షీరము - అతి పవిత్రము !
భూమి దడుపుచు - గోము జూపుచు ! 80

ధేను ఖురములు - రేపు ధూళులు
తాకె తేని ప - వి|త్రు జేయగ..
శకున లక్షణ - మెఱుగు మునియిటు
తెలిపె శుభ సం - సిద్ధి సూచన ! 81

ఓయి రాజా ! - చూచితే యిట
మాట లోనసె - మాతృ మూర్తిగ
డాయ వచ్చిన - ధర్మ దేవత ?
నందినీ దయ - కలిగె నీకిక
అందు నోయీ ! - అఖిల శుభములు ! 82

కంద మూలము - లరసి మెసవుచు
సంతతము నీ - ధేను మార్గము
అనుసరింప - ననుగ్ర హించును,
విద్య లభ్యా - సకుని కట్లుగ ! 83

ధేనువాగిన - నీవు నాగుచు,
నీరు త్రావుచొ - నీవు త్రావుచు..
నిలచు చోటను - నీవు నిలచుచు,
నీడ వలె సే - వింప వలయును ! 84
నీదు సతి స - ద్భక్తి తోడను
ఉదయ మున పూ - జించి వన మున
కనిపి, సంధ్యా - సమయ మందున
ఎదురు సని కొని - తేర గావలె ! 85

మహిమగల - యీ యావు నీపై
కనికరము జూ - పించు దాకను,
నిష్ఠతో సే - వించి నీపిత
వలె సపుత్రకు - డౌచు వరలుము ! 86

అనుచు ముని యా - శీస్సు లొసగగ,
దేశ కాల - జ్ఞుడు దిలీపుడు..
భార్యతో గురు - భక్తి యుతుడై
వ్రతము గైకొనె - గురు ననుజ్ఞను ! 87

మహిమ గల నా - బ్రహ్మ మునియును
రాజు కర్షము - లైన వసతుల
కూర్పు గలిగియు - కూర్పు డాయెను,
వ్రతు డతండని ! - హితము గాదని ! 88

వారి నిద్రకు - పర్ణశాలయు
కుశకు దర్భల - పడక లిచ్చెను..
ఒంటిదై యా - జంట నాడటు
కూర్కి, వేదా - ధ్యయన మునువిని,
మేలు కాంచెను ! - మేలు కాంచెను ! 89

రఘు వంశ గీతిక: సర్గ - 2

గోసేవ...

తెలతెల వారెడు - వేళ దిలీపుడు
తన సతి పూజల - దనిపి నందినిని..
దుగ్ధము ద్రావగ - దూడను విడచియు
వనమున మేతకు - వదలెను ధేనువు ! 90

శ్రుతి మార్గము జను - స్మృతి యన నప్పుడు
అతి భక్తిని నా - యతివ సుదక్షిణ..
నందిని వనమున - కరుగుచు నుండగ,
అనుసరించె తా - వన పర్యంతము ! 91

భూపతి తన సతి - వెనుకకు ననిపియు
నాల్గు పయోధులు - పొదుగన నొప్పెడు
వసుధను వలె, గురు - ధేను రక్షణకు..
తరలెను వనికిని - దయా సముద్రుడు ! 92

వ్రతుడౌ తేనికి - స్వీయ రక్షణకు
మను సంతతి కెన - యైన పరాక్రమ
మున్నది కావున - నెవ్వరి తోడును,
ఒల్లక వెనుకకు - బంపెను సేనను ! 93

రస వంతములగు - తృణ కుబ్జంబుల
నందిడి, నందిని - అటు నిటు తిరుగగ..
ఈగల ద్రోలుచు - నింపుగ దువ్వుచు,
స్వేచ్ఛగ జను గో - సేవను నుండెను ! 94

గురు నిర్దేశము - తో నటు ధేనువు
చేతల జేయుచు - సేవ లొనర్చుచు..
రాజ చిహ్నముల - దాల్పక వనముల
దిరుగుచు నున్నను - తెలిసెను రాజని ! 95

వంకర దిరిగిన - వన లతలను, సిగ
వీకను గట్టియు - ధనువును బట్టియు..
గో సంరక్షణ - నెపమున వన మృగ
సంతతి గొట్టగ - నో ! యన దిరిగెను.. 96

అనుచరు లెవ్వరు - లేని కతమ్మున
వరుణుని బోలిన - వాని దిలీపుని..
వన వృక్షములే - పార్శ్వ వర్తులై,
పక్షుల ఋతముల - వింతల దెలిపెను ! 97
వాయు సఖుండగు - హవ్య వహను వలె
వెలుగుచు వచ్చెడి -వాని దిలీపుని..!
లాజలు జల్లెడు - పుర కాంతల వలె
పూవుల రాల్చుచు - గాలుల యానతి
తీవలు అర్చలు - గూర్చెను తేనికి ! 98

కరుణకు కుదురౌ - హృదయము గావున,
కరమున కార్ముక - మున్నను తేనికి..
బెదరక హరిణులు - పెద్దగు కన్నుల
కలిమికి ఫలముగ - గాంచును నాతని ! 99

వన దేవత లా - యువనీ నాథుని
కీర్తిని వంశపు - నాళము లందున,
నిండిన గాలుల - పిల్లన గ్రోవిగ
మ్రోయుచు కీర్తన - జేయగ వినియెను ! 100

ఛత్రము దాల్పక - జను భూపుని శ్రమ,
గిరి నిర్ఝరముల - కడు తుషార ముల..
గుబాళించు సుమ - గంధ పవనములు
మేనికి దాకుట - మెల్లగ దీరెను ! 101

రక్షకు డగు నా - రాజడు గిడుగనె
వర్షము లేకనె - దావ శమన మును..
వనమున ఫల పు - ష్పము లవ్వారిగ
వర్షిలె ! జాంతవ - క్రోధము సడలెను ! 102

పల్లవ రాగము - ప్రసరణ జేయుచు
భాస్కర, ధేనువు - లిర్వురు దిక్కుల..
పావనములుగా - జేసి దినాంతము
నిజవా సములకు - అభి ముఖు లైరటు ! 103

అతిథుల, పితరుల - దేవతలకు గా
అనయము అర్ఘము - గూర్చెడు నందిని..
గూడి దిలీపుం - డను స్థానమును
కూడిన శ్రద్ధన - పోడిమి మించెను ! 104

పంకము వెలువడు - వన వరాహముల
పాదపముల కెగ - బ్రాకు బర్హముల..
అల్లన జింకలు - నిండిన బయళుల !
నల్లనైన వని - నరసె దిలీపుడు ! 105

తొలి యాతగు టను - నిండు పొదుగుతో
నందిని బరువుగ - నడచెను చెలువై..
ఉన్నత దేహము - మోయు ప్రయాసను
తిన్నగ సాగె ది - లీపుడు ధీరత ! 106

నందిని వెంటను - వచ్చెడు తనపతి
నెదిరి సుదక్షిణ - అనిమిష యౌచును..
ఉడుగక, జలమును - ద్రాగు నుషోషన !
కన్నుల తోడనె - కాంక్షను ద్రావెను ! 107

వెనుక దిలీపుడు - ముందు సుదక్షిణ,
వేడుక మధ్యను - వెలసెను నందిని..!
చూడగ చెలువౌ - పగలికి రాత్రికి
మధ్యను మొలసెడు - పర సంధ్యానన ! 108

* * *

కోరికల నీ - డేర్చు ద్వారము
కొమ్ము లకు నడి - మింటి ద్వారము !
క్షీర నిధియగు - నందినికి తా
పార్థివేశ్వరి - పాత్ర తోడను.. 109

చుట్టి భక్తిని - చేసె నర్చన
గట్టి దౌ తన - కాంక్ష దీరను..!
వత్సమున కయి - కూర్మి యున్నను
ఓర్మి నందిని - పూజ లంగొనె ! 110

సాంధ్య కృత్యము - దీర్చి గురుదం
పతుల కెఱిగిరి - రాజు, రాణియు..
పాలు దీసిన - వెనుక గోవుకు
మరల మ్రొక్కిరి - కూర్కు ముందుగ ! 111

నృపుని సేవల - నందు నందిని
క్రమముగా ని - ద్రింప, సతిపతి..
తాము నిద్రకు - జారి లేచిరి
వేకువనె చిగు - రించు కోర్కెల ! 112

దీన జన బం - ధువు దిలీపుడు..
వ్రత విశిష్టుడు - సు దక్షిణ తో,
ధేను పాలకు - డౌచు నిరువది
దినము లిట్టులు - గడిపె శ్రద్ధగ ! 113

పరీక్ష...

పార్థివు భక్తిని - పరికించుటకై
పావని నందిని - ఆపై దినమున..
హిమ వంతమ్మున - గంగ దిగెడు నా
మహిత స్థలమున - గరిక పట్టుగని, 114

మేయుచు పచ్చిక - ముందుకు పోవుచు,
గిరి గహ్వరమున - జొరబడె నచ్చట..!
మహిమ గలది కద - మాగురు గోవని
మృగ బాధల తా - హాని గాంచ దని.. 115

కడు సుందరమా - హిమ వత్ప్రకృతి
గాంచుచు, క్షణమా - తేడే మరియెను..!
ఆ క్షణముననే - ఒక హర్యక్షము,
సరభస గతి లం - ఘించి యావుపై.. 116

పడి గుహ లోనికి - లాగుచు నుంతగ,
'అంబా !' అనెనది ! - అటుగని తేడును..! 117

ధాతు మయంబగు - కొండ నెత్తమున
పూచిన లొద్దుగు - బోలుచు నెఱ్ఱగ..
పంచానన మా - పాటల ధేనువు
పై నుండుట గని - ప్రభు డచ్చెరువున ! 118

సాధు శరణ్యుడు - శత్రు విదారియు,
నగు రాజును తన - చేతకు సిగ్గిలి..
సంహరింప దగు - సింహము జంపగ
సాచెను శరధిని - శరముకు చేతిని ! 119

ఆశ్చర్యముగా - నాతని హస్తము
చిత్రార్పిత మటు - చలింప దాయెను..!
కట్టు వడిన తన - కరమున విభుడట
అడరె మంత్రమున - బద్ధ భోగియటు ! 120

సింహ సత్త్వుడా - వసుధేశుడు తన
యత్నము విఫల - మ్మగుట కక్కజము
నందుచు నుండగ - మరి విస్మయముగ
మానుష భాషను - మృగేంద్ర మిట్లనె ! 121

పార్థివేంద్ర ! నీ - శ్రమము ఫలింపదు
బాణము విడచుట - వ్యర్థము నాయెడ..!
వృక్షములను పెక - లించ గల్గినను
పెనుగాలెటు,భూ - ధరము గదల్చును ? 122

శంకర కింకర - శ్రేష్ఠుడ నేనును,
కుంభో ధరుడను - నికుంభ తుల్యుడ..
వెండి కొండ నా - వెలయు నందిపై
కెక్కగ నాపై - నడుగిడు శర్వుడు ! 123

దేవదారు తరు - వదెగను, దానిని
ఉమా మహేశులు - పుత్రుగ జూతురు..
ఒక తరి వనగజ - మొందు గండమును
రాయగ కండూ - తికిని గాయ పడె ! 124

ఆ గాయము గని - అగజ వగచినది
అసుర క్షతుడగు - స్కందుని గనినటు !
ఆపై యేన్గులు - రాకుండగ నిటు
హరుడు సింహముగ - నునిచెను నన్నిట ! 125

శివ నిర్దేశం - బిది వసు ధాధిప !
చంద్ర సుధలు రా - హువునకు బోలెను,
ఆకటి కల్పిత - యాహా రంబిది..
అలవి గాదు త - ప్పింప నేరికిది ! 126

గురు భక్తిని చూ - పించితి వీవిక
నరవర ! వెనుకకు - మరలుము, ఊరక !
శస్త్రము వ్యర్థ - మ్మై చనియొడు తరి
శస్త్ర ధరుడు సి - గ్గిల్లగ బోలదు ! 127

ప్రౌఢముగా మృగ - రాజు పల్కనిటు
పృథ్వీశుం డవ - మానము మానెను..
'పరమేశుని మహి - మమ్ము చేత గద
ప్రతి హతాస్త్రు డై - బరగితి నే' నని ! 128

ఫాల లోచనుని - వీక్షణ ములతో
బద్ధమైన వ - జ్రాయుధు కరమటు !
ప్రథమ ప్రయత్నము - విఫలము కాగా,
ప్రభు డిటులనె - నుడి వోని యత్నమున ! 129

'వ్యర్థ ప్రయత్నుడ - నగు నేనిప్పుడు
వచించు పలుకులు - పరిహా సమ్ములు..
అయినను ప్రాణుల - యంతర భావము
ఎఱిగిన విజ్ఞుడ - వని వచియింతును ! 130

సర్వేశ్వరు డగు - శివుడు నీకు వలె
పూజ్య తముడు నా - కెప్పుడు గూడను..
ఆహితాగ్ని మా - గురుని గోవు నిటు
హనన మగుట గని - యునాదరింతునె ? 131

నీ యాకటికై - ఈ నా తనువును
నిండు మనముతో - నేనర్పింతును..
విడుమా గోవును ! - పాంథ్యోత్సుకమా
వత్సము గుడుపగ - నుఱికెడు దానిని !' 132

ఆ పలుకులు విని - అభవుని లెంకయు
దంష్ట్రల వెల్గుల - ధవళిమ మెఱుపుల..
గుహాంతరమ్ముల - చీకటి చెదరగ..
నవ్వుచు పలికెను - నరవరుతో నిటు ! 133

'నీ యధికారము - నీ యౌవనమును !..
నిరుపమ సుందర - మౌ నీతనువును,
ఆవును గాచెదు - అల్ప హేతువున
అర్పణ చేయుట - అవివేకము గద ! 134

భూత దయాపరు - డనుకొను నీవీ
గోవును గాచిన - సుఖపడు నొక్కటె..
భూపాలకుడై - పిత వలె ప్రజలను
కోట్లను కావగ - వచ్చును బ్రతికిన ! 135

కల గోవొకటిని - పో గొట్టితి వని
గురు కోపమునకు - గొంకగ నేటికి ?
ఘనమగు పాడుగుల - గోవుల కోటుల
కూరిమి నొసగియు - కోపము మాన్పుము ! 136

శుభముల కాకర - మైన శరీరము
శ్రద్ధగ కావగ - దగినది రాజా !
గోవును గావక - స్వర్గము రాదను
బాధయేల ? నీ - రాజ్యమె స్వర్గము !` 137

అని విరమించిన - మృగేంద్రు వాక్కులు
గుహా ముఖంబున - ప్రతిధ్వనించుచు..
హిమాల యుండును - నా మాటలనే
మహీశు కెఱిగిం - చెడు నటు తోచెను ! 138

కంఠీరవ మిటు - పలుక దిలీపుడు,
భయమున మిడుకుచు - తననే జూచెడు
ధేనువు పై దయ - గల్గి పరంపడి
నివేదించె తన - మనో గతమ్మును ! 139

'క్షతి' కి రక్షణము - గూర్చుటె యర్థము..
'క్షత్ర' శబ్దమౌ - నపుడె సార్థకము !
తద్విరుద్ధముగ - నడచెడు వానికి
ధరణీ రాజ్యము - ప్రాణము, వ్యర్థము ! 140

అన్య ధేనువుల - దీనికి బదులుగ
అర్పించుట యను - టర్థము లేనిది..
కామ ధేనువుకు - తగ్గనిదౌ నిది !
కట్టు వడెను శివ - శక్తిని నివ్విధి ! 141

మహా మహిమమౌ - మహర్షి గోవిది,
మాదేహము గొని - విడువుము మంచిది..
నీ యొకటి కా - టంకము గలుగదు
నా గురు క్రియలకు - విఘ్నము జరుగదు ! 142

నీవును నొక ప్రా - ణిని సేవించుచు
యత్నముతో తరు - రక్షణ సేతువు..
నేనును 'రక్ష్యము' - రక్షింపక నెటు
నిలువగ గల్గుదు - నా గురు ముందున ? 143

నను చంపగ దగ - దని తోచినచో
నశ్వరమౌ, ఈ - దేహమ్మును గొని
శాశ్వతమగు నా - కీర్తి దేహమును
కాపుము మాకది - కోరగ దగినది ! 144

సంభాషణతో - స్నేహము కలియును
శివ సేవక ! మన - కల్గే స్నేహ మిట
కల్గుట గోరితి - నా ప్రార్థన మును,
కాదన బోకుము ! - కనికరింపు మన.. 145

సింహము సమ్మతి - నందిని విడువగ
బాహు స్తంభనము - విడివడె తేనికి..
ఆయుధ మావల - నైచి యతండును,
ఆమిష పిండము - వలె తన దేహము
అర్పణ చేసెను - ఆ మృగ రాజుకు ! 146

అవనత శిరమున - అవి కారమ్మగ
ప్రతీక్షింప హ - ర్యక్ష పతనమును..
'వత్సా ! లెమ్మ' ను - వాక్యము వినబడె,
కేసరి లేదట - కలదు నందనియె..! 147

అందుల కాశ్చ - ర్యంపడు రాజున
కత్యా దరమున - అనె నా నందిని ! 148

'ఓ సత్పురు షా ! - వసిష్ఠ మహిమను
నన్నా కాలుం - డైన గదల్పడు..! 149

ఎంత యొ నీచి - త్తమ్మను శోధన
నింతయు నా క - ల్పించిన మాయయె..
నీగురు భక్తికి - నా పై జాలికి,
అలరితి కోరుము - కోర్కెల కురియుదు !' 150

అన నంజలియై - యవనీ నాథుడు
వదాన్య, విక్రమ - వీర ప్రశస్తుడు..
వంశ ప్రవర్తకు - డగు పుత్రుని తన
దయిత సుదక్షిణ - యందు కోరికొనె ! 151

సంతసమున నా - సురభి వరమ్మిడి
పత్ర పుటము గొని - పాలు ద్రావు మన..
'పావని ! నీ వ - త్సము గ్రోలగ నీ..
హోమము నను విని - యోగము గానీ.. 152

మిగిలిన క్షీరము - గురు ననుమతితో
నా రక్షితమగు - భూముల పన్నును..
ధర్మ సమ్మతిని - స్వీక రించుటు
తప్పక త్రావుదు' - నని వచియించెను ! 153
ఆ వినయమ్మున - కలరిన ధేనువు
హిమగిరి గహ్వర - మును వీడినదై..
ఆశ్రమమున నా - శ్రమమును జేరెను
అనుగ మింప త - న్నవనీ నాథుడు ! 154

వదన కుతూహల - మర్థము దెలుపగ
నందిని వరమును - నరవరు డప్పుడు..
ముందుగ గురునికి - తదుపరి దయితకు
చూపుల, మాటల - దెలిపెను, చెప్పెను ! 155

ఉత్తమ గుణుడగు - నుర్వీ నాథుడు
ముని యనుమతితో - హోమాదికముల..
మిగిలిన పాలను - తన కీర్తిని వలె
తెల్లని వానిని - త్రాగెను తమితో ! 156

అవ్విధి గోసే - వా వ్రత పారణ
జేసిన రాజును - రాణిని, యమ్మని..
స్వస్త్యా శీస్సుల - నొసగి కూర్మితో
సాగ నంపె తగ - సతీ సమేతుని ! 157

ధేను వత్సముల - ప్రదక్షిణలతో
పెను పొందగ తన - శుభ ప్రభావము..
వ్రతముల నోర్పును - నేర్చి వెలుంగుచు
భార్యా యుతుడై - వెడలె దిలీపుడు ! 158

శ్రవణ శుభగమై - సుఖ యానకమై
కుదుపులు లేకను - కదిలెడు రథమున..
పూర్ణమనోరథ - మైన కోర్కె వలె
నొప్పెడు రథమున - నొప్పుగ తరలెను ! 159

వ్రతమున కృశుడై - వచ్చిన వానిని,
కళా క్షయమ్మున - కంటి కానకను..
విదియ శశాంకుని - రేఖ విధమ్మున
పరగెడు ప్రభు ! పుర - జనములు గాంచిరి ! 160

మహేంద్ర విభవుడు - మహీశు డప్పుడు
పురజనోత్థితము - కేతన యుతమగు..
పురము జొచ్చి భో - గీంద్ర భోగియన
నొప్పు భుజముపై - తాల్చె రాజ్యమును ! 161

అత్రి లోచనో - ద్భవమగు జ్యోతిని
అమృత కిరణుం - దాల్చు గగనమున !..
అగ్ని యుమియు శివ - తేజము దాల్చిన
అమర గంగవలె - దిలీపు వంశము.. 162

దివ్యముగా, ది - క్పాలుర యంశలు
కల్గిన గర్భము - దాల్చె సుదక్షిణ !.. 163

* * *

రఘు వంశ గీతిక: సర్గ - 3

సత్త్వ లక్షణ - సుదక్షిణ

మగని మమతల - పంట కంటికి..
మహిత జ్యోత్స్నల - నెలవు చెలులకు !
అల సుదక్షిణ - తాల్చె గర్భము
అవుర ! కులమును - నిల్పు, శుభము ! 164

ఒలయు మృద్వా - సనల మోమున
ఒప్పు రాణిని - రాజు మూర్కొని..
అడవిలో తొ - ల్కరిని దడిసిన
సరసి మూర్కొను - సామజంబటు,
సేద దీరడు - తృప్తి నందడు ! 165

భూమినే స్వ - ర్గమ్ము గాగను
అనుభవింపగ - బోవు పుత్రుని,
గర్భమందున - దాల్చె కావున
భోగ్య వస్తువు - లిష్టపడ దా
రాణి మట్టినె - కోరు చుండెను ! 166

సిగ్గుతో మది - లోని కోర్కెల
చెప్ప దాయమ - నాకు కావున,
ఇష్ట సఖి కే - దిష్ట మైనదొ..
తెలిసి తెల్పు డ - టంచు చెలులకు
తెలిపె విభుడతి - ప్రేమ మీరగ ! 167

ఆమె కోర్కెలు - ఎట్టి వైనను
అప్పు డప్పుడె - తీర్చ బడియెను,
ఆ పరాక్రమ - శాలి కెదురే
దెక్క డున్నను - దక్క కుండెనె ?! 168

నిధుల గర్భము - నందు దాల్చిన
సాగ రాంబర - పృథ్వినిని బలె..
అగ్ని గర్భగు - జమ్మి నట్లుగ
ఆత్మ సఖి నా - తేడు కన్గొ నె..! 169

పత్నిపై గల - ప్రేమ కనువుగ
పరగు హృదయా - దార్యస్ఫూర్తిగ..
విక్ర మార్జిత - శ్రీకి దగినటు
నెరపె పుంసవ - నాది కర్మల.. ! 170

గర్భ భారము - చేత నలసత,
గృహామునకు - విచ్చేయు భర్తకు..
కనులు కరములు - కదల మ్రొక్కగ
లేచు పత్నిని - చూచి పొంగును ! 171

గర్భ భరణము - చేయు నిపుణుల
బాల వైద్యుల - బిలచి రాజిల..
కురియు మేఘము - కొఱకు గగనము
జూచు నటు సతి - చూచు చుండెను ! 172

గ్రహాము లైదును - రవిని గలువక
ఉచ్ఛ దశలో - నున్న లగ్నము..
నందు శచి వలె - నా సుదక్షిణ
కనెను పుత్రుని - కడు సమర్థుని ! 173

* * *

ఉత్తరి దిక్కులు - ఆయె ప్రసన్నము
లంతట హాయిగ - నొలసెను పవనము !
అగ్ని హవిస్సుల - గొనె ప్రదక్షిణల..
అనువుగ శుభములు - అలమెను నెల్లెడ ! 174

ప్రసూతి గృహమున - పండిన బాలుని
మిసమిస మేన్విద - జల్లెడు వెలుగుల..
వెలవెల బోయిన - నిశా దీపములు
వెలసెను చిత్రా - ర్పితముల వడువున ! 175

తనికి పుత్రో - దయ శుభవార్తను
చెప్పిన అంతః - పురజనమ్ములకు..
ఆరా జొసగని - అమూల్య వస్తువు
లొక్కటి, రెండవి - ఛత్ర, చామరలు ! 176

నిశ్చల నేత్రాం - బుజముల పుత్రుని
కొమరును గ్రోలగ - కూరిమి ప్రభునికి..
ఆత్మా నందము - అడుగని యడుగదు
అమృత కిరణుని - గను నబ్ధికి వలె ! 177

జాత కర్మముల - జేయ వసిష్ఠుడు
చక్కగ వెలిగెను - రాజ ప్రసూతియు..
మంచి గనిని జని - యించిన రత్నము
మహి సంస్కారము - నంది వెల్గు నటు !   178

నట నోత్సవముల - నవలా మణుల్లును
శ్రవణ శుభగముగ - మంగళ ఘోషలు !
చెలగెను నా మను - జేతుని నగరిని..
చయ్యన నట్టులె - దేవాధ్వములను !   179

పితౄణంబును - పెను బంధమ్మును
పెడబాపిన నా - ప్రియ సుతు జననము
తోడ ప్రహృ ష్టుం - డైన దిలీపుని
పాలన మందట - లేదొక బద్ధుడు !   180

శ్రుతాంత పర్యం - తమును విద్యకును,
ఆహవమున నరి - జనాంత మునకును !
అరుగు నాత్మజుం - డనెడు నర్థమున
'రఘు' వని పేరిడె - రవికుల తిలకుడు !   181

తనియుని ప్రేమల ! - తండ్రి సంపదల !
అనుదిన మందుచు - ననుంగు తనయుడు,
రవి వెలుగును గొని - పెరిగెడు శశి వలె
జవమున పూర్ణ శ - శీరుండా యెను !   182

కుమారు గాంచిన - నుమా మహేశులు,
జయంతు జూచిన - శచీంద్రు లట్టుల..!
తాదృశులగు నా - రాజ దంపతులు
తాదృశ తనయుని - జూచుచు మురిసిరి ! 183

దాది పలుకు తొలి - పదముల పలుకుచు
దాది వ్రేలు గొని - పదముల నిడుచును,
దాది సూచనను - తండ్రికి మ్రొక్కెడు
తనయుడు తండ్రికి - హర్షము గూర్చెను ! 184

సుతునొడి నిడుకొని - స్పర్శ సుఖమ్మది
సుధా నిషే క - మ్మయి చొక్కింపగ..!
కను లరమొడ్పుగ - కాంక్షను జనకుడు
గ్రహించె తనయుని - స్పర్శ రసజ్ఞత..! 185

చౌల మొనర్చియు - చదువగ ననిపిన
చలమున జదివెడు - నెయ్యుల గూడియు,
లిపిని నేర్చె వా - ఙ్మయము జొచ్చె వా
ర్ధిని బడు పటు - నదీ ముఖమ్మటు..! 186

అంతట నుపనీ - తుండయి కొమరుడు
గురులకు ప్రియుడయి - శిక్ష నందు నెడ
గురు యత్నమ్ములు - అవంధ్య మాయెను,
పాత్రుని యెడ క్రియ - ఫలము నందుగద ! 187

నాల్గు శరధులను - బోలిన విద్యల
నరవర సూతియు - తరించె శీఘ్రమె !
నాల్గు జడధులను - బోలిన దిక్కుల
రవి, తురగమ్ముల - దరించు రీతిని ! 188

కృష్ణా జినముల - దాల్చియు పుత్రుడు
పితృని వలననె - నేర్చె నస్త్రముల..!
ధరణీ పాలుడె - గాడు దిలీపుడు
ధర నజేయుడౌ - ధన్వియు నౌగద..! 189

అంతట జనకుడు - అనుంగు సుతునకు
గోదానమ్మును - వివాహ విధియును,
వెను వెంటనె నెర - వేర్చగ, రఘువును..
భార్యలతో నుడు - తేడున వెలిగెను..! 190

విశాల వృక్షము ! - విరిసిన కంఠము !
దృఢ బాహువులను - దుర్నిరీక్ష్యుడై,
తండ్రిని మించెను - తనయు డున్ని టను..
అయిన, నమ్రు డతి - వినయ మందునను ! 191

చిర కాలమ్ముగ - దాల్చిన దగుటను
బరువయి తోచెడు - రాజ్య భారమును..
ఒకింత లఘువొన - రింపగ తనయుని,
యువరాజును గా - జేసె సమర్థుని ! 192

గుణాభి లాషిణి - యగు సెరి, కమలము
విడచి నిజాంశను - సమీ పోత్పలము
జొచ్చెడు రీతిని - దిలీప ప్రభుశ్రీ
చేరెను యువరా - జగు నా రఘువును ! 193

వాయు సహాయ్యుం - డగు హుత వహువలె
వెడల మేఘములు - వెలిగెడు రవి వలె..
మద విగళిత మా - మదేభ మట్టుల !
పుత్ర యుతుడు ప్రభు - డసాధ్యు డాయెను ! 194

రాజ పుత్రకుల - గూడి ధన్వి యై
రఘు రక్షింపగ - యాగాశ్వమ్ముల..
శతమఖ తుల్యుడు - చేసె దిలీపుడు
శతమఖమ్ములను - నొకటి తక్కువగ ! 195

యువరాజు - అశ్వరక్షణ

నూరవ యాగము - దొడరి దిలీపుడు
విడువ మఖాశ్వము - వదిజను దానిని..
రక్షక ధన్వుల - నెదుటనె శక్రుడు
తిరోహి తుండయి - తస్కరించి చనె ! 196

అదిగని యక్కజ - మున రఘు సేనలు
అతి విషాదమును - అందిన వారెను !
అప్పుడె వసిష్ఠు నావు - 'నందిని' యు
అరుగు దెంచె నట - కదృష్ట వశమున ! 197

పవిత్ర మగునా - గో మూత్రమ్మున
తన లోచనములు - దుడిచిన, రఘువుకు
అద్భుతముగ నా - శ్చర్య జనకముగ
అతీంద్రి యమ్మగు - దర్శన మబ్బెను ! 198

తేరికి గట్టిన - తురగపు దుడుకును
ఉడుపుచు సారథి - రథమును నడుపగ..
యాగాశ్వమ్మును - అపహరించి కొని
అరిగెడు నింద్రుడు - నగుపడె తూర్పున ! 199

అని మేషములా - లోచన శతముల..
హరి దశ్వమ్ముల - హయ హారిని గని..
అమరేంద్రుం డత - డౌనని వెనుకొని,
అనియెను రఘు పతి - గభీర స్వనమున ! 200

* * *

ఓహో ! మహేంద్రా ! - మఖాంశ మందెడు
అమరులలో నీ - వాద్యుడ వందురు !
అట్టిగుటను నా - తండ్రి యాగమును
నెరపగ నీ విటు - చెరుప దలంతువె ?! 201

త్రిలోక నాథుడ - వగునీ వెప్పుడు
దండింపగ వలె - యజ్ఞ విరోధుల !
ఈ విధి నీవే - ధర్మ పరుల వౌ
క్రతువుల జెరచిన - కలదే ధర్మము ?! 202

'అశ్వమేధ' మను - యాగ సాధనము
అగునీ యశ్వము - అత్యుత్తమ మౌ !
అందరికిని స - న్మార్గ దర్శియగు
అమ రేంద్రుడ ? - అప మార్గము ద్రొక్కుట ? 203

అని రఘు పతి ప్రౌ - ఢముగా బల్కిన
విని దేవేంద్రుడు - విస్మయ మందుచు..
రథము మరల్చియు, - రఘు కభిముఖుడై
ప్రత్యుత్తర మిటు - లివ్వగ జొచ్చెను ! 204

*   *   *

రాకుమార ! - నీ పలుకులు
అక్షర స - త్యమ్ము, లైన..
కీర్తి ధనుడు - కల కాలము
తన కీర్తిని - పరుల నుండి.. 205

రక్షించుక - తీరవలె, ను
పేక్ష జేయ - తేలి కగును !
త్రిలోకాల - నా కీర్తిని
నీ జనకుడు - దాట జూచె ! 206

హరియే పురు - షోత్త ముండు !
హరు డొక్కడె - మహేశ్వరుడు !
అటులే నే - శతముఖుడను..
అన్యుల కీ - పేర్లు దగవు.. 207

అందు కొఱకె - యాగాశ్వము
అపహ రింప - వలసి వచ్చె..
విఘ్ను దీని - విడిపించెడు
వ్యర్థమైన - ప్రయత్నమ్ము ! 208

అట్లు గాక - నా వాక్యము
అధిగ మించి - సాహసించి..
సగర సుతుల - మార్గమందు
చనగ బూన - భస్మ మౌదు ! 209

అనిన నవ్వి - నిర్భయముగ
అనియెం రఘువు - 'అమ రేంద్రా !
అయిన గాని యు - ధ్ధమును దాల్పు..
అపుడె నీను - గెల్తు నను..!' 210

అనుచ శరము - వింట గూర్చి
ఆలీ ఢత - నతడు నిల్వ..
అప్పుడ ! చూడ - శోభించెను
అల మహేశు - డనగ దీప్తి ! 211

రఘువు తిర - స్కృతికి నల్గి
నగారి యును - నవ జలధర,
బృంద క్షణ - చిహ్నిత మగు
వింట గూర్చె - సాయక మును ! 212

అసుర శోణి - తమ్ము తోడ
పరి చితమౌ - నింద్రు శరము..
తొలిసారిగ - రఘువు నురము
జొచ్చి త్రావె - నర రక్తము ! 213

విక్రమ శర - జన్ము డైన
రఘువు స్వీయ - సంజ్ఞ శరము
నాటె శచీ - ధవుని కఠిన
భుజమున - భయ దమ్ముగాగ ! 214

అంత బోక - కేకి పత్ర
శరమున రథ - ధ్వజము ద్రుంప..
సుర లక్ష్మి - కేశ ములనె
కోసిన గతి - వ్యథితు డాయె ! 215

సిద్ధ సైన్య - ముల సందడి
విజిగీషను - బోరు వారి..
శరములు గ్ర - ద్దలు ! పాములు !
నా బరగెను - దివికి ! భువికి ! 216

తెంపు లేక - వాస వుండు
బరపు నట్టి - యస్త్ర వృష్టి..
మేఘోద్భవ - మగు పిడుగును
జలము లీల - 'రఘు' నుడుపదు ! 217

అటుపై నమ - రేంద్రు చేత
అబ్ధి మథన - ధ్వనిని చెలగు..
శ్రీ గం ధాం - కిత చాపపు
నారి ద్రుంచె - నొక శరమున ! 218

అంతట నా - వింటి విడచి
అసాధ్యు డౌ - నరి నడపను..
గోత్ర పక్ష - భేదిని యగు
కులిశ మెత్తె - మొత్తె హరియు ! 219

వజ్ర ఘాత - మునను రఘువు
ఒక్క క్షణము - నొరిగి యుండి,
మరు క్షణము - బాధ పుచ్చి
ధీరత గడి - దేరి నిలచె ! 220

ఆ తీరున - కులిశాహతి
నాగి నిలచి - నట్టి ధీరు.. 221
ధీరత బల - భేది మెచ్చె !
మెచ్చు గుణము - గల్గు వాని
మెచ్చు గాదె - శత్రు వైన ?! 222
'నిరాటంక - ముగ కొండల
గూల్చిన యీ - కులిశమ్మును..
ఇంత దనుక - నోర్వడెవడు
నీకోర్చితి ! - నేమెచ్చితి ! 223

యాగాశ్వము - దక్క వేరు
వరము నొకటి - గోరి కొనుము..
ఇత్తు' ననుచు - నా దరమున
ఇంద్రు డనియె - రఘువు తోడ ! 224

అపర బాణ - మేయ నున్న
తరిని ప్రియము - లైన పల్కు
శక్రు నోట - వినిన రఘువు
యత్న ముడిగి - అనియె నిట్లు ! 225

'ఓ ప్రభు ! నీ - వశ్వమ్మును
విడువ వేని - యాగాంతము
నందు పూర్ణ - ఫలము గలుగ
జేయుము మా - తంఢ్రి కటులె ! 226

శంకరాంశ - సంజనితుడు
నా జనకుడు - దురా సదుడు,
ఆతని కీ - వార్త దెలుప
ననుపుము మీ - వారి నొకరి !' 227

అతని కోర్కె - నటుల దీర్చి
అమరేంద్రుం - డరిగె దివికి..
అతి సంతస - మేమి లేక
మరలె రఘువు - రాజా సభకు ! 228

దిలీపునకు - నీ వార్తను
తెలియనంప - దేవేంద్రుడు,
వ్య[illegible]సను - గాయ మైన
సుతుని బుజ్జ - గించె తండ్రి ! 229

ఈ విధమున - తిరుగు లేని
దిలీపుడును - జన్మ తుదిని,
స్వర్గమెక్కు - మెట్ల వంటి
తొంబది తొ - మ్మిది యగు, స
న్మఖములనే - చేసి నాడు ! 230
అటు పై విష - యేచ్ఛ లుడిగి
సుదక్షిణయు - తోడు రాగ..
వాన ప్రస్థ - మరిగె సుతుని
రాజ్య పీఠ - ముందు నునిచి ! 231

* * *

రఘు రాజ రాజ్య పాలన : సర్గ - 4

జనకు డొసంగిన - రాజ్య పదమున
రాణ మీరెను - రఘువు తేజము..
సవిత తేజము - సంక్రమింపగ
అపర సంధ్యను - అనలు నట్టుల ! 232

ఆ దిలీపుని - వెనుక నవనీ
రాజ్య మొదవెను - రఘువు కనియెడు
వార్తతో ప్ర - జ్వలిత మాయెను
వసుధ రాజుల - యెదను జ్వలనము ! 233

ఇంద్ర కేతన - మనగ నాతని
అభ్యు దయమది - భాస మానము..
అతని ప్రజలా - నంద మందిరి
ఎత్తి కన్నుల - హత్తి చూచుచు ! 234

ద్విరద గామియు - ధీరుడగు నత
డొక్క తరి రెం - డాక్ర మించెను..
అన్వ యాగత - మాస నమ్మును.
అటులె, యరి రా - జ్యమండ లమ్మును ! 235

సకల సామ్రా - జ్యాధి నేతను
గొలిచె లక్ష్మియు - గొడుగు తామం !
ఆమె కన్పడ - దనగ బోలదు..
కాస నమ్మును - ఘన పథమ్మున ! 236

పలుకు దేవియు - వేళవేళకు
వంది వాక్కుల - వెలసి యుండుట
అర్థయుతమౌ - స్తోత్ర వాక్కుల
అర్చ సేయును - అర్థు నతనిని ! 237

మనువు మొదలుగ - మాన్యులెందరో
స్వేచ్ఛ నేలియు - విడచి నట్టిదె..
యయిన వసుధయు - నితనివలననె
రక్షి గాంచె న - నన్య దీప్తిగ ! 238

తగిన రీతిని - దండ పాలన
బరపి మనసుల - కెక్కి జనులకు..
సీత ముష్టము - గాని మలయా
నిళిని వలె ధ - ర్మాస నస్థుడు ! 239

అతని గుణములు - అధిక మగుటను
జనులు జనకుని - మరువ జొచ్చిరి..
గున్న మావిని - ఫలము దోపగ
మావి పూవుల - శోభ మరువరె ! 240

క్రొత్త దొరకును - నీతి నేర్పుచు
కోవిధులు 'సద - సత్తు' దెల్పగ..
మొదటిదే మది - కెక్కి తేనికి
మ[illegible]ది మనసుకు - అనభి మతమగు ! 241

చంద్ర సంజ్ఞయు - సంత సమునకు..
తపసు డనుచును - తాప కారికి..
వలెను 'రాజ' ను - పేరు రఘువుకు
సార్థ కంబగు - ప్రజా రంజన ! 242

చెవుల దాకను - సాగి కన్నులు
చెలగె నాతని - పొగసు బెంచుచు..
కాని, కన్నుల - ఫలము వానికి
సూక్ష్మ కార్యము - లెఱుగు కొఱకే ! 243

శత్రు రాజుల - గాచి, క్రాచియు,
ఆత డవనిని - కుదుట బరుపగ..
అంబు సంభవ - శరల్లక్ష్మియు
వచ్చె రెండవ - రాజ్య రమయున ! 244

బొట్టు మిగులక - కురిసి బోరన
బరువు తీరియు - తొలగి మొగిళులు..
ఒక్క పారిగ - వెలిగె దిక్కులు
భూమి పతి దిన - పతి ప్రదీప్తుల ! 245

వర్ష ధనువును - దించె నింద్రుడు
వసుధ పాలుడు - నెత్తె జైత్రము !
ఇర్వురును లో - కార్థ సాధకు
లగుట, ధనువును - పూన రొక తరి ! 246

తెల్ల దామర - గొడుగు తోడను
తెల్లు వింజా - మరల తోడను..
వెలయు ఋతుపది - పోలెరాజును
కాని, సిరి నా - తేని బోలదు ! 247

కనులు గలవా - రెవరి కైనను
సౌమ్య సుముఖుడు - రాజు నందును,
రుచిర విధి రే - రాజు నందును
ప్రీతి సమరస - మౌ శరత్తున ! 248

తారకలు ! రా - యంచ బారులు !
తెల్ల కలువలు - గలుగు జలములు
రాజు కీర్తి ని - జల్లి నందున
వెల్లు నట్టుల - వన్నె మీరెను ! 249

వసుధ రక్షణ - జేయు వాడగు
రఘువు కీర్తిని - సరస కృతులను
పాడు చుండిరి - కాపు కొమిరెలు
చేత మలరగ - చెఱకు నీడల ! 250

ఏటి గట్లను - క్రుమ్ముచును పచ
రించు పొడవగు - మూపులను గల..
ఉద్ధతన్ము నా - బోతు రీతులు
రఘువు విక్రమ - మనుక రించెను ! 251

లోతు దటిగెను - నదుల కెల్లెడ
నడువ నిచ్చెను - ఎండి బురదలు !
అట్టి శరద - మ్మవని పాలుని
జైత్ర యాత్రకు - జేసె ప్రేరణ !   252

రాజ ధానికి - దుర్గ మునకును
రక్షగా తగు - సేన నునిచియు,
శుభమునకు పూ - జలను జేసియు
రఘువు వెడలెను - జైత్ర యాత్రకు !   253

పురము నందలి - వైదువలు తా
రాజు పై లా - జలను జల్లిరి..
మంద రమ్మును - మ్రోయు వెన్నుని
మీద క్షీర త - రంగముల గతి !   254

తూర్పు వేలుపు - తోడ దీటగు
నతడు తూర్పున - కరిగె తొలుతను,
పవన కంపిత - ధ్వజములను గన
బెదరు శత్రుల - బోలియుండెను !   255

రథము లాకస - మంట రేపిన
ధూళి నాపుచు - జలదముల వలె..
కరులు గదలగ - కాన బడియెను
మిన్ను మన్నుగ - మన్ను మిన్నుగ !   256

ముందు వీరము - అవల సందడి..
మరల ధూళియు - వెనుక రథములు !
కలిగి నాలుగు - వ్యూహములతో
ఒప్పినది యన - నడచె సేనయు ! 257

నీర మూరగ - జేసె నిసుకను,
నదులు దాటుట - కను వొనర్చెను..
చేసె నడవుల - బీళ్లు గాగను,
శ్రీ వైభవు - డతడు కావున ! 258

అతని వాహిని - అంగ బలమున
అరిగె ప్రాగ్దిశ - కతని వెనుకను..
హరజటా స్రవి - ముక్త వాహిని
అల భగీరథు - వెనుక జనినటు ! 259
రాజు వెడలిన - దారిలో గల
అవని పతు లతి - దీన మూర్తులు !
ఊడ బెరుకుచు - ఫలము లూడ్చుచు
వృక్ష సంతతి - భగ్న పరచుచు..
గజము పోయిన - గహన పథమున ! 260

* * *

తూరుపు దిక్కున - గల రాష్ట్రమ్ముల
ఆక్రమించి తన - పరాక్ర మముతో..
జేరె నతడు తా - శ్రీవన శ్యామల
భూములు తీరము - నంగల కడలిని ! 261

వంగ నృపాలుర - నున్మూలించియు
వచ్చు రాజుగని - సుహ్మ పాలకులు..
వరదకు వంగెడు - ప్రబ్బలి యట్టుల
ప్రణతులరై ప్రా - ణాలకు దక్కిరి ! 262

ఒక్క పెట్టునను - నోడ బలమ్ముల
వచ్చి యెదిర్చిన - వంగ నృపాలుర..
ఓడగ గొట్టియు - ప్రతిష్ఠ జేసెను
గంగ ద్వీపముల - కీర్తి కంబముల ! 263

అతడు పెగల్చియు - నావల నిల్పిన
ఆయా రాజులు - అడుగులపై బడి..
అధిక ఫలమ్మిడి - యాతని గొల్చిరి
అచ్చము వరి పై - రులకు నుద్దులుగ ! 264

కట్టు దేన్గులను - గట్టిన వంతెన
కపిశా నది నట - దాటి సేన తో..
కదిలె, నుత్కళులు - దారినిసూపగ
కడిది వీరుడై - కళింగ మునకును ! 265
మహేంద్రగిరి మూ - ర్థమ్మున నిల్చిన
అతనిని, గజపతి - కళింగ ప్రభుడును,
అస్త్ర సంత తుల - నా పియె దిర్చెను
తెక్కలు ద్రుంపగ - వచ్చిన వాసవు
రాల వర్షముల - పర్వతు డట్టుల ! 266

శాత్రవ శరములు - గురిసిన దుర్దిన
మా 'రఘు' పై చియు - మహేంద్ర గిరిపై..
మంగళ స్నాతుని - మహిమ దలిర్పగ
విజయ లక్ష్మితా - చేకొనె వేడుక ! 267

అంబుధి తీరము - నందున హాయిగ
వినోదించె శ్రమ - దీర సేనయును..
కొబ్బరి మీగడ - లరి కీర్తుల వలె
క్రోలెను తములపు - దొన్నెలలో గొని ! 268

ధర్మ జయము గొను - ధరణీ పాలుడు
పట్టుగ ప్రాగ్దిశ - బ్రాపు, మహేంద్రుని
శ్రీనటు గైకొని - చెలగె విభవ మున
కాని, రాజ్యమును - గొనడు గర్వమున ! 269

దక్షిణ విజయము

అంతట రఘువును - అగస్త్యు డుండెడు
దక్షిణ దిశపై - విజయ మొనర్పగ..
వెడలెను వేడుక - పోకలు పూచిన
వేలా తటిపై - విస్తృత సేనను ! 270

సేనలు పరిభో - గించి విడచుటను,
గజమద గంధము - గలిసి నందునను..
కావేరీ సతి - కల్మష పతి యున
సందేహాస్పద - పాగరు కాయెను ! 271

అంతట నాగవు - ఆతని సేనలు
ఆపై దవ్వుల - కేగి యాగినవి..!
పచ్చని పిట్టల - మిరియపు తోటల
పట్టులు ! మలయము - పైని గట్టులవి ! 272

[illegible]లకి పొడివలె - నెగయుచు రేగిన
తురగపు గిట్టల - ధూళియు నడగెను..
పరిమళ గజకట - మదజల మందున
పతిత మగుట తన - వాసిని గోల్పడి ! 273

తపనుని తీవ్రత - తగ్గించెడు, నా
దక్షిణ దిక్కున - అక్కజంబుగను..
అచ్చటి రాజులు - పాండ్యా ధీశులు !
ఎగగ జాలరు - రఘు ప్రదీప్తుల ! 274

తామ్రపర్ణి ముఖ - ద్వారము నందున
ఉదధిని ద్రచ్చియు - దెచ్చిన ముత్తెము
లిచ్చిరి, యూర్జిత - కీర్తిని బోలగ
వారలు తేనికి - వీర శుల్కముగ ! 275

శ్రీ గంధావృత - శైలము లందున
మలయా నిలు నటు - లిచ్చ కొలదిగను..
దక్షిణ దిక్కను - విలాస యువతీ
స్తన యుగ మున వలె - సంతస మందెను ! 276

సహింప జాలని - విక్రమ శాలియు
సంద్రము కెడమై - సహ్యాము దాటెను..
చీర జార కడు - సొబగౌ కటితో
నొప్పెడు ధరణీ - నింతంబు మన గిరి ! 277

పశ్చిమ విజయము

పశ్చిమంబును - బట్ట బోయెడు
ప్రభుని సేనలు - పఱచి కొనుటను..
భార్గ వాస్త్రము - చేత నెపుడో
విడిన సహ్యాము - సాగరంబును,
కలిసి నట్లుగ - భ్రాంతి గొల్పెను ! 278

పైని వస్త్రము - లేక స్వేచ్ఛగ
తిరుగు కేరళ - స్త్రీల ముఖముల..
మూగు ముంగురు - లందు వ్రాలిన
వాహినీ పద - రజము విప్పుగ
పూయు చూర్ణము - విలాసమ్ముగ ! 279

మొగలి పొదలను - వీచు గాలులు
మొగలి పుప్పొడి - మోసి తెచ్చియు..
వీరభటు లకు - క్రొత్త యూపిరి
పోయు నుత్సా - హమ్ము పొంగగ ! 280

కవచ కంకణ - ఘటా ఘటితము
సేన రణగొణ - ధ్వనుల గదలగ..
తాళవనముల - గాలి మర్మర
ధ్వనులు పరిభవ - మంది మ్రుందెను ! 281

ఖర్జు రీవృ - క్షాల గట్టిన
కరుల మదసౌ - రభము కొఱకై.
పొన్న పూవుల - నున్న యళులను
వచ్చి వ్రాలును - ఇచ్చ కొలదియు. 282

* * *

మదగజములు కూ - రాడిన చారల
మహోన్నతము లౌ - శౌర్య చిహ్నములు..
భాసిల నాతడు - త్రికూటాద్రి పయి
పాతెను విజయము - చాటు స్తంభమును ! 283

అంతట నాతడు - అవనీ పథమున
అరిగెను గెల్వగ - పార శీకులను..
ఇంద్రియ శత్రుల - నిగ్రహించుటకు
తత్త్వ యోగియెటు - తరలునో యట్టుల ! 284

యువనాంగన ముఖ - పద్మము లందున
మధు పశోభ సహి - యింపడు తేడును..
ఉదయాతపమున - వెలుగు కంజములు
అకాల జలద - మ్ముల నోర్వని యటు ! 285

తురగ సాధనులు - పశ్చిమ ప్రభువులు
దొమ్మిగా తలపడ - రఘు సేనలతో..
పర్విన ధూళుల - మ్రోయు చాపముల
గణినిజ నెరుగరు - నొండొరు లయ్యెడ ! 286

శ్మశ్రు ముఖమ్ముల - శత్రు శిరమ్ముల
బల్లెము చేగొని - ప్రభుడు ద్రుంపగను..
తేటులు మూగిన - తేనె పట్టు లటు
త్రెళ్ళిన శిరములు - ధరణిని గప్పెను ! 287
శేష శత్రువులు - శిరస్త్రాణములు
తీసియు శరణని - ప్రాణము దక్కిరి..
ఘనుల జృంభణము - ఎప్పుడేని యును
శాంతి నొందు గద - ప్రతి ప్రణతులతో ! 288
ఆతని యోధులు - విజయ శ్రమమును
మాపి కొనిరి మధు - రస సేనలతో..
ద్రాక్ష లతా కుం - జములను వేసులు
వాల్చి రత్న కం - బళముల బలిమిక ! 289

ఉత్తర విజయము

రవి సముండు, - రఘు ప్రభుండు,
తనదు దెసను - గెల్వగా..
అరిగె నంత - తరణి కిరణ
తతిని వోలు - నమ్ములన్ !
ఉదకసముల, - నుద్వీక్షుల
నుద్ధరించు - దీక్షతో ! 290

సింధు తీర - మందు నడచి
నర్థి శ్రమలు - దీరగా..
అతని తురగ - పంక్తి పొరలి
అంస ములకు - నంటగా
నల్ల దులుపు - కొనిన వార !
కుంకుమ పు - ప్పొడులను ! 291

హూణ ప్రభుల - యంతి పురిని
అంగ నలకు - చెక్కి ళుల్..
అమరె పాట - లమ్ము లగుచు
ఆత్మ విభుల - మగటిమిన్..
మించు రఘువు - చేష్టితముల
మేలిమి కను - గొంట చే ! 292

అతని కెదురు - నిల్వక, కాం
భోజ పతులు - అడకువన్..
గజముల సం - కెలల యూడ్పు
కడగిన యం - కోలముల్
అనగ ! నణగి - పోయినారు
అవన తులై - యంద రున్ ! 293
వారు కాన్క - పెట్టు నర్థి
వారు వములు - స్వర్ణముల్..
విరతి లేక - కోస లేశు
చేరుచునే - యుండియున్..

చేగ లేదు - గర్వ రేఖ
చిత్రమా ! ఆ - భూ విభున్ ! 294

అంత [illegible]రగ - మెక్కి యెక్కి
అగజ గురుని - శిఖరమున్..
రేగు గైరి - కాది ధాతు
పం[illegible]గమ్ము - చేతనా..
కూటములను - ప్రోదిసేయ
బో[illegible] మున్న - యట్లుగా ! 295
త[illegible]లము - గలిగి నర్థి
సిం[illegible] తతులు - గుహాలలో..
హే[illegible] [illegible]వ్వ - లించి మెడలు
మలచి యటులె - గాంచుచున్..
చూచు చూపు - దెలుపు సైన్య
ఘోషల గణి - యింపమిన్ ! 296
భూర్జ తరుల - మర్మరలను
గూర్చు మున్న - వైకడున్..
వంశ తతుల - గీత సృష్టి
వెలయ జేసి, - గంగ పై..
తుంపు రులను - గలసి వీచు
గాలి టీల్చి - రఘు పటన్ ! 297

పొన్న చెట్ల - నీడలందు
పరిమళించు - కస్తురిన్..

వెలయు చలువ - జాల తిన్నె
లాస నముల - జేరి, తా
సేద దేరి - నారు రఘువు
సేనలు బలు - జోదు లున్ ! 298

సరళ వృక్ష - ములకు సామ
జముల గట్టి - వేయగా..
వాని మెడల - సంకెల లగు
ఓషధీ ల - తాళి దా..
కాంతి, తేని - కుపకరించె
నూనె లేని - దివ్వె లై ! 299

రాజు విడిది - సేయు దిశల
కరుల మెడల - రాపిడిన్..
బెరడు లూడి - దేవ దారు
లున్న తీరు - దెల్పు నా..
బోయలకును - తేని కరుల
యొద్దు పొడుగు - లన్ని యున్ ! 300
పర్వతు లా - వీరులకును
ఉర్వీ పతికి - నచ్చుటన్..
ఘోర ఘర్ష - ణంబు పుట్టె
శరములు, పా - షాణముల్..
ఒరసి నిప్పు - లు ద్భవించి
ఎగసె నభ - వీధి కిన్ ! 301

అతని శరము - లధిగమించి
ఆరుల బార - ద్రోలగా..
విజయ సూచ - కమ్ము గాగ
వియ ద్వీథి - కిన్న రుల్..
భవ్య గీత - ములను బాడ
వినిరె యేడు - విందుగా ! 302

కొండ దొరలు - హస్తములను
కాన్క లూని - కొల్వగా..
తెలిసె నొకరి - కొకరి శక్తి
తేజము దీ - పింప గా..
హిమగిరి పస - నెఱిగె రాజు
గిరి యెఱింగె - రాజు నున్ ! 303

క్షోభ పడక - కీర్తి రాశి
నచట కుప్ప - వోసి, తా..
దిగెను రఘువు - పర్వతమును
మున్నొక పౌ - లస్త్యు డున్..
ఎత్తి నట్టి - దాని, తాను
సిగ్గు పరచు - పోలికన్ ! 304
అంత నతడు - దాటె నదిని
లౌహిత్యం - బనెడు దాని..
అతని కరుల - కట్టు గొత్తు
లైన యగరు - చెట్ల తోడ..

వణకె నౌర ! - ప్రాగ్జ్యోతిష
ప్రభువు ప్రాణ - భీతి తోడ ! 305

తరణి కిరణ - ములను గప్పి
జల్లు లేని - దుర్ది నమ్ము..
చేయు రఘువు - తేరి ధూళి
నేని యోర్వ - లేని వాడు..
ఓర్వ గల్గు - కేడ ? వాని
ఉద్ధృత మౌ - దండు దాడి ! 306

ఇంద్రు మీరు - పరాక్రముని
కొలిచె కామ - రూప ప్రభుడు..
కాన్క లిచ్చి - వేల కరుల !
కట విగళ - న్మద జలముల !
శత్రు వ్రాత - వారణముల,
చమూ శోభ - కారణముల ! 307

ఆ మహీశు - రమ్య పాద
ఛాయ రత్న - పుష్పములను..
పూజ చేసి - కామ రూప
ప్రభుడు ప్రభుత - నిల్పు కొనియె ! 308

దిక్కు లెల్ల - కొల్ల గొనిన
రఘువు రాజ - ధాని కట్టు..

మరలె, తనదు - తేరి ధూళి
ఛత్ర శూన్యు - లైన ప్రభుల..
మౌళి గప్పి, - ముమ్మ రముగ
మనుజ విభుడు, - ఒకడె యనగ ! 309

అంత వీర - మౌళి రఘువు
సర్వ శ్రీల - దక్షిణ గా..
ఇచ్చు సర్వ - జిన్నామక
యాగమునే - జేసె నౌర !
మొయిలు వోలె - నుదారులును
పుచ్చు కొనుట - లిచ్చు కొఱకె ! 310

మంత్ర యుక్త - క్రతు వొనర్చి
మనుజ పతుల, - యుద్ధ జితుల..
మర్యాదగ - ననిచి పుచ్చె
మనస్తాప - ములను దీర్చె..
సంత సమున - సతుల గూడ
స్వపురంబుల - కరుగ వారు ! 311

* * *

కౌత్సుని కథ :   సర్గ - 5

విశ్వ జిద్యాగమునను
ఉన్న కోశ వితతి నెల్ల,
అర్థులకును, అర్పించిన
అవనీశుని గోర వచ్చె. 312

వరతంతుని శిష్యుడొకడు
ప్రాప్త విద్యుడైన వాడు,
కౌత్సు డనెడు బ్రహ్మచారి
గురు దక్షిణ నివ్వగోరి ! 313

అతిథి గాగ వచ్చి నట్టి
యతని కెదురు సనెను రాజు..
బంగారము బదులు, మట్టి
పాత్రలోన నర్ఘ్యము గొని ! 314

మాన ధనుడు మానవేంద్రు
డర్చ చేసె తపో ధనుని,
అతిథి యాసీనుడుగా
ననియె నిట్లు కేలు మోడ్చి ! 315

'సవిత వలన సర్వ జగము
చైతన్యము నంది నట్లు,
ఎవని వలన జ్ఞానమెల్ల
బడసితివా గురుడు సుఖియె ? 316

శక్రు శంక గూర్చు రీతి
కాయ, వాఙ్మనో వృత్తి,
తపము జేయు తపోనిధుల
వృత్తి విఘ్న మొందదు గద ? 317

క్రియార్థమా. కుశల మేయు,
వేసి నాప రచటి మునులు !
బొద్దు లూడగాని దెచ్చి
వేని ప్రేమ బెంతు, రద్ది
మృగి శాబకముల కెప్పుడు..
క్షేమ మొదవు చుండు గాదె ? 318
అతిథి భోజనమ్ము నకును
ఆత్మ దేహ ధారణకును..
కూర్చ,నివ్వ రొసగు పైరు
పల్లె పసులు మేయవు గద ? 319
నీదు గురుడు ప్రసన్నుడుగ
అన్ని నేర్చి-గృహస్థుడుగ..
అనుమతి గైకొన్నాడవె ?
విశ్వ హితము-గూర్పదగిన
దగును ద్వితీ యాశ్రమమ్ము ! 320
రాక కారణమ్ము దెలిపి
పనుపు సేయ-నుత్సహింతు..
స్వామి ! యొకరి యాజ్ఞవలనొ ?
స్వార్థముననొ ? వత్సరిటకు ! 321

ఇటు లుదారు డైన రాజు
చేయు విన్నాపమును వినియు,
అర్ఘ్య పాత్ర-చూడగానె
ఆశ సన్నగిల్లి కూడ,
లేశ మేదొ-యాశ మిగిలి
కౌత్సు డనెను రాజు తో ! 322

'ఓయి తేడ ! నీ పాలన
జనుల కశుభ మనుట యేడ ?
సూర్యుడుండ చీకటులకు
చేతనౌనె-చూపు గప్ప ? 323

పూజ్యుల యెడ - భక్తి నీకు
వచ్చెను, అను - వంశ కముగ..
అయిన నేను - తరిని మించి
యరుగు దెంచి - తర్థి నగుచు ! 324

పాత్రులైన - వారి కెల్ల
దాన మిచ్చి - గాత్ర మొకటి
మిగుల నిలచి - యున్న నీవు..
నెగడు వాడ - వరణ్యా కుల
కిచ్చి ఫలము - బోసి గాను
నిలచు గడ్డి - దంటు వోలె ! 325

సార్వ భౌము - డయ్యు నీవు
పేద నైతి - యజ్ఞమునను..
చంద్ర కళల - ద్రావ సురలు
క్షయమె శ్లాఘ్య - మౌను గాదె ! 326

కాన నేను - గురుని కార్య
మన్య వలని - దీర్చు కొందు..
శరన్మేఘ - మయిన గాని
నీరు లేని - యపుడు దాని
చాత కమ్మ - గోర బోదు ! 327

* * *

అని తన దారిని - పోవగ నుండిన
ఋషీశు నాపియు - అడిగెను నరపతి..
'గురు దక్షిణ గా - గోరిన వస్తువు
ఎంతటి దగునో - యెరుగ జెప్పు' మని ! 328

విద్వాంసుండగు - నా వర వర్ణియు,
వర్జిత గర్వికి - యజ్ఞ ప్రకాశికి..
వర్ణ నియంతకు - వసు ధాధిపునకు,
ఉన్న కార్యమును - సాంతము జెప్పెను ! 329
విద్యల నెల్లను - బడసిన పిమ్మట
గురుని గోరితిని - దక్షిణ గొనుమని..
చిర కాలము పరి - చర్యల గొలిచిన
భక్తియ చాలనె - గురుడు ప్రథమమున ! 330

పట్టు దలగ నే - నాతని పలుకులు
వినకను మరిమరి - యడుగుట కినిసియు,
విద్యల సంఖ్యకు - నుద్దిగ ధనమును
పదియును నాలుగు - కోట్లను దెమ్మనె ! 331

ఇచ్చుట నర్ఘ్యము - నిచ్చిన పాత్రయె
తెల్పెను నీకడ - మిగిలిన సంపద..
ప్రభువను శబ్దమె - శేషించిన నిను
నిర్బంధింపను - పెద్ద ధనమునకు ! 332

వేద విదుండగు - ద్విజ వరు డట్టుల
పల్కగ, భూ సుర - రాజ కాంతియును..
పాప నివృత్తేం - ద్రియ వృత్తియు నగు,
భూపతి యిట్లనె - భూదేవుని తో ! 333

శ్రుత పారగుడౌ - విప్రుం డొకరుడు
గురు దక్షిణకై - రఘువును గోరియు,
వడయక వేరొక - వదాన్యు కొఱకై
పోవుట కోర్తునె ? - పోవని మచ్చును ! 334

ఆర్యోత్తమ ! నా - యగ్ని శాలలో
ఆగుడు కొంచము - నాల్గవ యగ్నిగ..
ఓర్మిని నొక్కటి - రెండు దినంబులు
ఆగిన యత్నము - జేతు నర్థ ముకు ! 335

అను నభ్యర్థన - కతడు వల్లె యన
అనితర ప్రజ్ఞుం - డవనీ పతియును..
కోరె వసుంధర - తనకై యర్థము
కోరి కుబేరుని - కొని చనుదెమ్మని ! 336

వశిష్ఠు మహిమను - విభుని స్యందనము
వరలగ గలదతి - విశృంఖలముగ..
సాగర పర్వత - వియ ద్వీథులను,
సారస గతి నత - డెత్తి పోవు నెడ ! 337

అర్థము కొఱకై - శివ సామంతుని
గెలువ దలంచుచు - పరుండె భూపతి..!
ప్రదోష వేళకు - నస్త్ర సంయుతము
ప్రభుని రథము సం - సిద్ధము సర్వము ! 338

ఉదయమ్మునసే - కుబేరు పైజన
నుత్తల పడు నా - రాజుకు దెల్పిరి
కోశాధిపు లా - రాత్రి కోశముల
కనకము వృష్టిగ - గురిసిన సంగతి ! 339

కుబేరు డొసగిన - కనక రాసులను
మేరు శృంగముల - దీటగు వానిని..
వజ్రాదులు ద - క్కన్య సంపదల
నెల్లను కౌత్సున - కిచ్చెను రఘువును ! 340

గురు దక్షిణకయి - మించిన ధనమును
కోరని యర్థిని ! - కోర్కెకు మిక్కిలి
ఇచ్చెడు ప్రభువును ! - నిద్ధ గుణులని..
ఇర్వురి మెచ్చిరి - అయోధ్య జనములు ! 341

ఒంటెలు వార్వము - లనేక ములపై
అర్థము లెత్తియు, - వినయముతో మెయి
వంచిన భూపుని - మహర్షి నిమురుచు
హర్షముతో నిటు - లనె పయనమ్మున ! 342

వృత్తి ధర్మలగు - రాజేశ్వరులకు
ధాత్రి యొసంగును - కోరిన వెల్లను..
విశ్వ నుతుండగు - నీ మహిమలతో
దివియే కోర్కెల - గురిసిన దారా ! 343

సకల శ్రేయముల - జెలగెడు నీవును
సర్వ విధమ్ముల - నిన్ను బోలునొక
సుతుని గందు వతి - శీఘ్రము, నిను నీ
జనకుడు బడసిన - భాతి విభూతిని ! 344

రఘువుకు నిట్టుల - దీవెన లిచ్చియు
గురువును జేరగ - జనియెను కౌత్సుడు..
దినమణి వలనను - ప్రాణులు వెల్గును
పొందెడు గతి సుతు - బడసెను ప్రభుడును ! 345

అజుని జననము

బ్రహ్మ ముహూర్తము - నందున రఘుసతి
బడసె కుమారుని - కుమార కల్పుని !
కావున 'అజు' డను - బ్రహ్మ నామమును
అమరగ నునిచెను - నాత్మజు కాతడు ! 346

వీర్య రూపముల - నూర్థ స్వమ్మున !
స్వభావి కౌన్న - త్యమున తండ్రియయి..
విద్యల నెల్లను - నొజ్జల గొల్చుచు
నందిన యజుడును - నందె యౌవనము ! 347

విదర్భ రాజగు - భోజుడు చెల్లెలి
కిందుమతికి, నే - ర్పఱచి స్వయంవర
మజునట బిల్వగ - నాప్తుని బంపెను,
దూతగ రఘు రా - జంతిక మునకును ! 348

సకల విధమ్ముల - శ్లాఘ్య బాంధవము
సుతుడు పెండ్లి కా - సన్న వయస్కుడు..
అని తగు సేనను - నిచ్చి యాత్మజుని
అని పెను విదర్భ - రాజ ధానికిని ! 349
నరేంద్ర సూతియు - తన వాహిని తో
నర్మద సమీప - మందున విడిసిన..
తరుణము నందా - నదిలో వనగజ
మీదుచు నున్నది - వచ్చెను గట్టుకు ! 350

దానిని గాంచిన - చమూ గజంబులు
అదుపును దప్పగ - నల్లరి పెట్టగ..
ఇరుసులు విరుగగ - తేరులు త్రెళ్లగ,
గుఱ్ఱము లటునిటు - త్రెంచుకు పర్వగ ! 351

కలగుండై నది - దండు సమస్తము..
గజము నడుంచెడు - జోదునె కానము !
అత్తరి 'వనగజ - మవధ్య' మని యజు
డొక్క కోలగొని - కొట్టెను కుంభము ! 352

అద్భుతముగ గజ - మంతర్హిత మై
ఆకాశంబున - దివ్య డొక్కరుడు..
అలరుల వానను - గురియుచు నజుపై
అలరెను గళమున - తరళ హారముల ! 353

విస్మయ మందెడు - విభునకు దివ్యుడు
తన వృత్తాంతం - బిట్టుల తెలిపెను..
గంధర్వేంద్రుడు -'ప్రియ దర్శనునకు
పుత్రుడ !'ప్రియంవ - దాఖ్యుడ నగుదును.. 354

మును గర్వించియు - మతంగ మునిచే
మతంగజముగా - శాపము బొందితి..
అతని కరుణనె - యాపై మోక్షము
గని యిపు డీచ్చట - గంటి స్వ-రూపము ! 355

నీయుప కృతి కే - బ్రతిగా నొసగుదు
గాంధర్వంబగు - సమ్మోహాస్త్రము..
అరి హింసనునది - లేదు ప్రయోగికి,
హస్తం గతమగు - జయము ధన్వికిని ! 356

అన'నటులే'యని - ఆ నృపచంద్రుడు
చంద్రజమై కడు - స్వచ్ఛ జలంబుల
బరగు తరంగిణి - నాచ మించియును,
అస్త్ర మంత్రమును - గొనె నాతని చే ! 357

పురము జేర నరు - దెంచు నజునికై
పున్నమి జాబిలి - కెదురగు కడలటు..
హర్షముతో రా - జర్షి యెదురుసని
ఆహ్వానించెను - అపూర్వ రీతిని ! 358

పురమును జొచ్చిన - అజునకు సిరులను
అర్పణ చేసియు - నమ్రత నడచెడు..
భోజుని గని జను - లను కొని రజుడే
గృహేశు డని, రా - జాగంతకుడని !.. 359

పూర్ణ కుంభములు - వెలయు ద్వారముల
ద్వార దర్శులతి - క్రొత్త మేడకును..
ప్రాంజలు లై పథి - మును సూచింపగ
విడిసెను అజుడును - యువకంతుండన !.. 360

వైతాళిక గీతలు

స్వయం వరాగత - రాజ లోకమున
కన్నె మిన్న గన - నుత్సుకుడౌ నజు
నంతర మున భా - సింపని రూపము
వదలక కదలగ - చేసె జాగరము ! .. 361
భుజ దండంబుల - కర్ణ కుండలము
లొత్తిడివడె ! మై - పూత వాసనలు..
శయ్యను నలిగిన - వస్త్రము వెలువడె !
తూరుపు నెరుపై - తొంగ లింపగా..
ఉత్తమ బోద్ధ కు - యుక్త వచస్కులు
వైతాళికు లై - పాడిరి సూతులు ! 362

* * *

రాత్రి గడచెను - రాజ ! శయ్యను
విడచి లేవగ - వలెను వెంటనె..
భూమి భరమును - చేయ బ్రహ్మయు
పూన్చె నిర్వుర ! - నొకడు సూర్యుడు !
నిద్రుడై భరి - యించె నిశలో ! ..
నీవు మేల్కని - యేలు పగటిని ! 363
ఒక్క పొరిగ - నీ యుషస్సున
నీదు కన్నులు - నీరజమ్ములు..
తుల్య యోగ్యత - వెల్గు గావుత !
భావ చలిత క - నీని కల్గల
వౌను కన్నులు ! - అబ్జములలో
అళులు గదలా - డుచును వెల్గును ! .. 364

చెట్లపై బడు - సూర్య్య వెల్గులు
విరులు వాడగ - తొడిమ లూడగ
చేయు, నవియే - సరోజమ్ముల
వికస నమ్మను - గూర్చు విందుగ ! ..
అన్య గుణ గ్రహ - లోలములు - ఈ
ఉదయ పవనము - లటుల నీముఖ
వాయు వశములు - గాగ వీచెను ! .. 365
తామ్ర వర్ణము - లైన భూరుహ
పల్లవంబుల - నుండి రాలెడు,
స్ఫటిక ధౌతము - లైన నీహా
రాంబు కణముల - కాంతి కెన, నీ
అధర దరహా - సాంకురము లా..
రదన కాంతుల - రమ్య దీప్తులు ! .. 366
సుప్రతాపుడు - సూర్య్య కంఢెను
ముందు చీకటి - నణచు నరుణుడు..
అటులె, యాహవ - మందు నీవే
అరుల నణపగ - నగ్ర గామివి..
నీదు జనకుడు - శాత్రవులపై
స్వయముగా పో - నేల భూవర ! .. 367

నీ గజంబులు - నిదుర వీడియు
సంకెలలు రవ - ళింప లేచెను !
ఉదయ భానుని - కిరణ యోగము
చేత దంతుల - దంత కాంతులు

వెల్గ, గైరిక - ధాతు నెత్తము
లైన భిన్న న - గాలె యనబడె ! .. 368
నీగుడారపు - శాల లందున
నిదుర లేచిన - తురగ ములకును,
లేహ్యముల తిన - బెట్టగా నవి
సైంధవం బగు - శిలా శకలము
లగుట, నోళ్ళకు - వేడి దగులుట..
మూతులను ద్రి - ప్పినవి వాసన ! .. 369
విరులు ననలును - వాడె శయ్యను,
కాంతి పరివే - షమును బాసిన
దీపములు వెల - వెల్ల నాయెను !
మేము పల్కెడు - పల్కు లన్నియు,
నీదు పంజర - కీర మిప్పుడు
నెమ్మి కలకల - బల్కె మేల్కను ! .. 370

* * *

వైతాళికు లిటు - బాడగ మేల్కని
శయ్యను వీడిన - నజు డలరారెను..
హంస రావముల - సురధుని పులినము
వీడి కదలు ఈ - శాన్య గజమ్మున ! .. 371
ప్రాతః క్రియలను - విధి యుక్తమ్ముగ
తీరిచి పార్థివ - పుత్రుడు చక్కగ..
యోగ్య వేషమును - బూని స్వయంవర
శుభ మంటపమును - చేరెను వేడ్కను ! 372

====*====

స్వయంవర మంటపము : సర్గ - ౬

సుఖోప చారము - లందుచు మంచెల
భద్ర పీఠముల - చారు వేషముల..
భాసిలు రాజకు - మారుల నజుడట
గని, విమాన చరు - లగు దివిజుల నటు !.. 373

అతనుని కొఱకై - యవిరతి వేడిన
రతిపై దయ హరు - డొసగిన దేహము..
దాల్చిన కంతుడు - నా జను 'అజు' గని,
ఆసుతకై రా - సుతులు హతాశులు !.. 374

భోజుడు నిర్దే - శించిన యున్నత
వేదిక సోపా - నమ్ముల నెక్కుచు..
అజు డలరారెను - ఉన్నత నగమున
కెగబుడు సింహ - కిశోరము భంగిని !.. 375

చిత్ర వర్ణమగు - రత్న కంబళము
పై సింహాసన - మధి రోహించిన..
రాకొమరుడు - కొమరారె, కేకి పై
రాజిలు కుమార - స్వామిని బోలెను !.. 376

బారులు దీరిన - భూపుల మధ్యను
ప్రాజిల సురుచిర - సుందర కాంతులు..
చూపరులకు శం - పాలత లల్లిన
జలద పంక్తులటు - దోచెను విందుగ !.. 377

మహిత మహీశుల - నేపథ్యమ్మున
అజు డర్హాసన - మందున వెల్గుచు..
సుర తరు వులలో - పారి జాత మటు
చూపరు లబ్బుర - మందగ బొల్చెను !.. 378

పౌరుల చూడ్కులు - నొరులను వీడియు
ప్రసరించెను నజు - నొక్కని మీదనె..
పుష్పిత తరులను - వీడి తుమ్మెదలు
గంధ మదోత్కట - గజమును గనునటు ! .. 379

రవి శశి వంశజ - రాజుల స్తుతులను
వందులు వంశ - జ్ఞులు పఠి యింపగ..
అగరు ధూపములు - నంట పతాకల
శంఖ తూర్యముల - ధ్వని దిశ లలమగ.. 380

ఆసడి కుద్యా - నముల బర్హములు
భ్రమసి నాట్యముల - నారం భింపగ..
పల్లకిలో, పరి - జనములు గొల్వగ,
పెండ్లి కూతురయి - వెడలె 'ఇందుమతి' ! 381

లోకోత్తర మగు - సుందర సృష్టిని
చారు లోచనను - చూడగ రాజుల
కనులు గదలినవి - కాని, శరీరము
లుండెను మంచెల - నున్న చోటులనె !.. 382

ఆ రమణిని గన - రాజ లోకమున
ప్రకాశితము లయి - ప్రణయ చేష్టలవి..
తోచెను వాసం - తిని గని ప్రవాళ
శోభల నల రెడు - చైత్ర తరువు లన ! .. 383

కేళి తామరను - అళులను ద్రోలియు
రేగిన పుప్పొడి - చక్రము గట్టగ..
కరద్వయి నాళము - గిఱ్ఱున ద్రిప్పెను
ప్రణయో త్కంఠుడు ! - ఒక పృథ్వీశుడు ! .. 384

అంసము నుండియు - జారిన హారము
మణి కేయూరము - నందు చిక్కు వడ..
ఉజ్జ్వల వేషుం - డొక పృథ్వీశుడు
సురచి తాననుడు - సరిదిద్దెను వడి ! .. 385

కనుల శోభ పిస - రంత దరిగెనని
వ్రేటు వంచి కొన - గోటి కాంతులను..
అడ్డుగ దీటుచు - స్వర్ణ పీఠమును
పదమున రాపిడి - జేసె నొక్కరుడు ! .. 386

ఒకరా జర్ధా - సనుడై వాలుగ
వామ భుజమ్మును - నానిచి మరియొక
భుజ మెగుడై మెడ - వెనుక హారములు
మెలిబడ ముచ్చట - లాడు చెలువితో ! .. 387

అవతం సముగా - నలరెడు కేతకి
నతి ధవళములౌ - నఖాంకు రమ్ముల
జీరెను యువ రా - జౌకడు, జవ్వనుల
పిఱుదుల కలనా - లైన యంగుళుల ! .. 388

శిరమున మకుటము - స్రస్తము గాకనె
రత్నాంశులతో - రసించు వ్రేళుల..
తడవుచు సరిది - ద్దును కిరీటమును
తావును దొలగిన - దాని దిద్దు గతి ! .. 389

మగధ రాజు

అవనీ పాలుర - వంశ వృత్తముల
పార మెఱింగిన - ద్వార పాలికయు..
'సునంద' యనునది - వధువును మొదటగ
మగధుని చెంతకు - దెచ్చిన దిట్లను ! .. 390

"మహిత సత్వుడగు - మగధాధీశుడు
మరుగును జొచ్చిన - శరణిడి మనుచును..
జన రంజకుడై - చరించు నీతడు
'పరంత పుం' డను - సార్థక నాముడు ! .. 391

"రాజ వతీయను - ప్రతీతి నీధర
దాల్చుట నీరా - జొక్కని వలననె..
గ్రహతారక లవి - యెన్ని యుండినను
రాత్రి వెల్గు లొక - శుధాంశు చేగద !? .. 392

"ఇతడెప్పుడు తా - నిష్ఠి పరంపర
ఇంద్రుని బిల్చుట - జేసి శచీసతి..
పారిజాతముల - దాల్చక కురులను
వెలుఁదు కపోలగ - వరలు విరహమున ! ..   393

"వరణీ యుండగు - నీతడు నచ్చిన
పాణి గ్రహ మై - పుష్ప పురమ్మును,
జొచ్చెడు వేళను - పురాంగనలు నిను
గవాక్షముల కను - విందుగ గందురు ! ..   394

అనవిని రాజ కు - మారిక నృపుగని
ద్విరేఫ యుతమగు - దూర్వా సుమముల
మాలిక నొకింత - జారగ నతనికి
బాజూవగు నంజలి - జేసి కదలి చనె ! ..   395

అంగ రాజు

వేత్ర హస్త యగు - సునంద వధువును
ఆపై పవనాం - కుర సంచలితము..
పద్మ సద్మమౌ - మానస సరసిని
మరాళి నట్లుగ - ముందుకు గొని చనె ! ..   396

"ఇతని గనుము - ఇభయాన ! అంగ విభు
డభినవ యౌవను - డప్ప రాశితుడు !..
సురర్షు లీతని - స్తూత్ర ధారులుగ
మహేంద్ర విభవము - నందెను నీతడు ! ..   397

"శాత్రవ విలాసి - నీ వక్షోజము
లంబడి యెడు క - న్నీటి బిందువులు..
ముత్యము లనవిల - సిల్లి, దారమది
లేని హారమిత - డొసగెన ? యనబడు ! .. 398

"శ్రీవాణులు ధీ - న్నాశ్రయు లైనను
పొగసున, సూనృత - వ్రతమున నీతని..
మించిన వారలు - లేరని యెంచుట
అంచితులయి, యెపు - డాశ యించెదరు ! .. 399

అని వచియింపగ - నాయమ పెడమొగ
మౌచును 'పద' మని - యడుగిడె ముందుకు
ఆతని మించిన - యర్థుడు కలడొకొ !
లోకుల రుచులవి - భిన్నములౌ గద ! .. 400

అవంతి రాజు

ఇందు మతిని గొని - ముందుకు పొగిన
దౌవారిక యట - జూపెను నామెకు..
పొడుపు మలను పూ - ర్ణేందునిభుని, యరు
లైన నరయదగు - నంగజ రూపుని ! 401

"ఉదగ్ర బాహుడు - విశాల వక్షుడు,
అవంతి దేశా - ధీశు డితండగు..!
భామ పొసనిడి - భాసుర తేజుని
చేసెనొ స్రష్టన - జెల్లు నితండును ! .. 402

"శక్తి యుతుండగు - నీతడు వెడలిన
సామంతుల మణి - కిరీట కాంతుల..
మాయగ గప్పును - తురంగ ధూళులు !
మాపగు వారల - కప్పటి కప్పుడె ! .. 403

"కాల నికేతను - డగుచు రాజులను
చంద్ర శేఖరుని - సన్నిధి జెలగుచు..
కృష్ణ పక్ష నిశ - లందును కాంతల
కూడును వెన్నెల - వానల నానుచు ! .. 404

"శిప్రా తరంగి - ణీ శీకరముల
గూడిన చల్లని - పిల్ల గాలులను..
ఈయువ రాజును - గూడి వేడుకగ
ఉద్యానమ్ముల - గడుప రుచింపదె ? .. 405

అను చెలి వాక్కుల - కలర దిందుమతి,
బంధు సరోజ - మ్ములకును భానుడు..
శత్రు పంక సం - శోష కారకుడు..!
అవంతి విభు డా - వంతయు గూర్పమి ! .. 406

<u>అనూప రాజు</u>

కమ్మగ కం - జాంత రమున
కదలు శోభ - లొలుకు దాని..
కమలజు కమ - నీయ సృష్టి
గానోపిన - సుగుణాఢ్యను ! 407

ఓజ ననూ - పేశు ముందు
ఆపినదై - భోజ కన్య..
కనియె సునం - దాఖ్య చెలియ
సుందరమౌ - చతురోక్తుల ! .. 408

"ఎవడు మున్ను - కర సహస్ర
మొప్ప సలిపె - దురము లెన్నొ..
పదునెన్మిది - దీవులందు
పాతె యూప - ముల.'యాజి' గ..! 409

"రాజ శ్శు - మునకు దగియు
బ్రహ్మ విద్య - నేర్చె నెవడు ?
వాడె కార్త - వీర్యు డనగ
నొప్పు గొప్ప - తేడు వినవె ?.. 410

"మనసు లోన - నెవని కైన
మలిన భావ - మొదవె నేని..
వాని ముందు - వ్రాలుఁ ధనువు
దాల్చి నట్టి - ధరణి విభుడు ! .. 411

"అంత రంగ - మందు నైన
అవిన యమ్ము - నోర్వ డతడు !
నాయకుడును - ప్రతి నాయకు
డగును చూడ - వెల్ల రకును ! 412

"వాసవు నే - తరిమి కొట్టి
విశ్వాహితు - డై బరగిన,
పంక్తి కంఠు - నల్లె త్రాట
గట్టి ఖైదు - చేసె నతడు ! 413

"బంధితు డై - చెఱ లోపల
పడి యుండిన - పౌలస్త్యుని,
జాలి దలచి - విడచి నాడు
జగజ్జేత - యర్జు నుండు ! 414

"ఆ మహాన్వ - యమున బుట్టి
విజ్ఞుల సే - వించు వాడు..
ప్రతి భాన్వితు - డైన వాడు
'ప్రతీపు' డన - బరగు వాడు ! 415

"గుణ సాంద్రుని - గూడి యితని,
చలన శీల - యైన లక్ష్మి..
సహజ మైన - దుర్య శమ్ము
చక్కగ బో - గొట్టు కొనెను ! .. 416

"ఆజి ననలు - బోలు నితడు
అసమోద్ధత - స్ఫూర్తి తోడ..
అవని పతుల - కాళ రాత్రి
యనగ నొప్పు - పరశు రాముఁ 417

"అతి ధారుణ - మౌ కుఠార
వాడి ధార - నైన నితడు
సార హీన - మైన కలువ
పత్ర రేఖ - యనుచు దలచు ! .. 418

"మనో హరము - 'మాహిష్మతి' !
నర్మద మేఖల, - పరిఖ గ..
నొప్పు గొప్ప - పట్టణమ్ము !
ఓ రమణీ ! - రమ్యమైన, 419

"సౌధ జాల - ముందు నుండి
నర్మద జల - వేణి జూడ
నుత్స హింతు - వేని ? వీని
యొడిని సిరివి - గమ్ము ప్రీతి ! .. 420

అనె సునంద ! - ఇందు మతియు
కదలి పోయె - ముందు నకును..
ప్రియ దర్శను - డైన గాని
శర ద్రాత్రి - మబ్బు వీడి, 421

శోభిల్లెడు - జాబిల్లిని
యొల్లని ప - ద్మని రీతిని,
ఒల్ల దాయె - ప్రతీపుని !
ఉల్లము క - దుపని మదనుని ! 422

శూర సేనుడు

అటజని కనియెను - ఆరా కొమరిక..
అన్య లోకముల - తన స్తుతి గీతుల,
వెలయగ జేసిన - భవ్యాన్వయుడగు
శూర సేన విభు - 'సుషేణ' నాముని ! 423

సునంద యా సుం - దరు జూపుచు ననె..
"ఓ యలివేణీ ! - నీప వంశజుడు
అగునీ భూపతి - 'యజ్వ' గౌరవము
నందిన రాజో - త్తముడై బరగును ! 424

"ఈతని గూడుట - గుణము లన్నియును
తాపస వాటిని - సత్త్వము లెట్టుల
జాతి వైరముల - మరచి మెలగు ! నటు
ఘర్షణ నొందక - కడు రాణించును ! .. 425

"సిరి సోదరుడౌ - శశాంకు నట్టుల
స్వావాసమ్మున - వెలుగు నితండును..
ఇతని ప్రతాపము - దుర్వీ క్షణమై
శత్రు సౌధముల - చెలగును నిరతము ! .. 426
"ఈతని కాంతల - జల కేళులలో
వక్ష గంధమది - క్షాళన కాగా..
మధురనె యుండియు - మహిత గాంగ జల
తరంగ సక్తము - అగు కాళిందియు ! .. 427

"వైనతేయునకు - వెరచి యమునలో
కాపుర ముండెడు - కాళియు డిచ్చిన,
అపూర్వ మణి తా - నురమున దాల్చుట
అధఃక రించును - కౌస్తుభ ధారిని ! 428

"ఓ జవ్వని నీ - వీతని వలచిన
చైత్ర రథమునా - బరగెడు వనముల
పుష్ప పల్లవా - లంకృత శయ్యల,
యౌవన సత్ఫల - మంది తరింతువు !.. 429

"గోవర్ధన గిరి - సుందర కందర
మందున గైరిక - గంధ స్యందులై..
శ్రీకర మార్ద్రము - లైన శిలలపై
కూర్చొని చూతువు - కేకి నాట్యముల !.. 430

అనగా నన్యుని - సతిగా నున్నది
యగు నాయము ! ఆ - వర్త మార్గమున..
ఎదురౌ కొండను - దాటి యుధధికిని
తరలెడు నదియన - తరలెను ముందుకు !.. 431

కాళింగుడు

బాహాశ్లేష వి - భాసి తాంగదుని
అరి విశంసు హే - మాంగద నాముని !
కమనీయుని కా - ళింగుని జేరియు,
సునంద వధువున - కిట్లనె ప్రౌఢిగ !.. 432

"సార మహేంద్రమె ! - చూడు మీతనిని
కందు మహేంద్రుని - పయోధి నాథుని !
విజయ యాత్రలో - మదమును నోడ్చెడు
కరుల నెపమ్మున - కదలు మహేంద్రము ! 433

"ఈ ధానుష్కుని - భుజద్వయి మీదను
కననగు రెండయి - గుణ కిణాంకములు !
స్వీయోద్ధతి నరి - శ్రీల గట్టు టలు !
సాంజన బాష్ప ని - షేక సూచనలు ! .. 434

"ఉదధి తరంగము - లుజ్వల కాంతులు,
సహజ సమీర స - మాగత ధ్వనులును..
హర్మ్యాంతర శ - య్యాగతు నీతని
సౌఖ శాయనికు - లై మేల్కొలుపును ! .. 435

"తెల్లని దీవుల - లవంగ లతికల
గూడిన సాగర - తీర పవనములు..
చెమరిన మేనుల - తనివి గూర్చు నటు
తిరుగ వచ్చు నీ - వీతని గూడిన ! .. 436

అను దౌవారిక - నా కర్ణించియు,
రమణీ యజ్ఞయు - రసజ్ఞ యయ్యును..
క్రియచే కర మా - కృష్టయయ్యె, సిరి
విధి యొల్లని దటు - పెడమొగ మైచనె ! .. 437

పాండ్యుడు

ఇందుమతిని - దౌ వారిక
ముందు నకును - గొని చనియెను
దివ్యులనే - క్రిందొనర్చు
నాగ పురా - ధిపుని, పాండ్యు.. 438
సుందరాంగు - ముందు నిల్పి
'చెకోరాక్షి ! - చూడు మితని !'
అనుచు నతని - వర్ణనమ్ము
చేయ దొడగె - సుందరముగ ! 439

"మెఱయు హార - ములను, నెఱ్ఱ
చందనంపు - లేప నముల..
హ్లాద మైన - యంగములను
అలరు నట్టి - పాండ్యు డితడు ! .. 440

"లేత యెండ - కెఱ్ఱ నైన
సానువుల గి - రీంద్ర మట్లు..
నదీ దీప్త - భూషితమౌ
నగ ము నగు - గను మీతని ! 441

"వింధ్య మణచి - నట్టి వాడు !
అబ్ధి గ్రోలి - నట్టి ఘనుడు !
అగస్త్యుడే - యితని యశ్వ
మేధమందు - స్నాతుడాయె ! .. 442

"అభవు వలన - దురాసదం
బైన యస్త్రి - మబ్బె గాన..
నాకమునకు - నెత్తి పోవు
రావ ణుండు - గూడ, వీని 443

"బారి దలగి - జన స్థాన
రక్షణమ్ము - జేసి కొనగ..
సంధి జేసె - నితని తోడ
శంక లేక - కించ పడక ! 444

"ఇతని చెట్ట - పట్టి తేని
అబ్ధి రశన - యై రసించు,
దక్షిణాశ - నీకు దగ్గ
సంతతి యగును - చక్కగాగ ! .. 445

"నాగవల్లు - లల్లి నట్టి
పూగ వృక్ష - శోభ లొప్పు..
ఏల కీల - బెనగి నట్టి
చందనముల - యంచ మొప్పు.. 446

"తనముల, తమా - లముల తోడ
మలయ తలము - లందు ప్రీతి..
ఇతని గూడి - ఇంతి ! నీవు
ఈప్సి తముల - నంద వచ్చు ! .. 447

అనెడు మాట - లిందు మతీ
యంత రమును - దాక లేదు..
సూర్య కాంతి - గాక చంద్రు
వలన పద్మ - మెట్లు విచ్చు ? 448

కదలు దీప - సెమ్మె వోలె
కదలి చనగ - నిందుమతియు..
భూపు లొక్క - రొకరి దీప్తి
తరిగె చంద్ర - హీన నిశగ !.. 449

<u>అజుడు</u>

ఆ రమణీ మణి - రఘు సుతు డాయగ
ఆతురు డతి సం - శయుడై యజుడును..
హృద యోద్గతమౌ - భావము నూర్పుగ
విడచెను, వలచునో - వలవదో యనుచును !.. 450

అనుపమ సుందరు - డజు నంతికమున
కరిగిన సుందరి - యాగెను నచ్చటె !
సుమ శోభితమౌ - రసాల సక్తము
షట్పద మింకొక - వృక్షము కేగునె ! .. 451

ఇందు మతికి లలి - తేందు కాంతికిని,
హృదయ మతని పై - చిక్కుట కన్గొని..
ప్రౌఢ వచస్సుధ - పలికెను సునంద..!
గడుసుగ నజు వృ - త్తము విస్తరముగ ! .. 452

"పార్థివు డిక్ష్వా - కుల వంశోత్తము
డనన్య కీర్తిగ - కకు త్థ్సుఁడొప్పగ..
ఉత్తర కోసల - రాజుల వంశము
'కాకుత్థ్సులు' గా - దాల్చెను సంజ్ఞను ! 453

"మహోక్ష రూపము-దాల్ప మహేంద్రుడు,
మూపున గూర్చొని - మహేశు బోలెను..
దురమును సల్పియు - దానవ కాంతల
గండ పత్రముల - మాన్పె కకుత్థ్సుడు ! .. 454

ఇంద్రుని యర్ధా - సనస్థు కకుత్థ్సు
వంశోద్భవుడై - దిలీప ప్రభుడును..
శతక్రతు నీర్ష్యను - శతక్రతుత్వమున
నొక్కటి తక్కై - యొప్పిన వాడిల ! 455

"అతడు ధరణిని - యను శాసింపగ
నడి వీధిని ని - ద్రించిన వణిజుని,
వస్త్రము కదుపదు - వాయు వేనియును !
[illegible]నకు చెయి - జాచు నెవండిక ? 456

"అతని పుత్రుడు - రఘు వారాజ్యము
నేలెడు నిప్పుడి - శౌర్య త్యాగముల..
యాగము కొఱకయి - యాశల గెల్చియు,
అర్థము సర్వము - దక్షిణ లొసగెను ! .. 457

"అద్రుల నెక్కియు - నబ్ధుల దాటియు,
పాతాళమ్మున - ప్రవేశించి యును..
ఉన్నతి నందుచు - నూర్ధ్వ లోకముల
కెరుగు నతని యశ - మెన్నగ నెటులగు ?.. 458

"ఆ కృత కృత్యుని - యాత్మజు డీతడు,
అందము నందున - జయంతు జోడౌ !
అన్నిట జనకున - కీడై భూ భర
మొప్పగ దాల్చెడు - అర్హత నందెను ! 459

"కులమును, రూపము - కొమరు ప్రాయమున
వినయ గౌరవము - లాయా గుణముల..
నీ సరియగు నీ - వితని వరించిన,
నిక్కము రత్నము - కలయు కాంచనము !.. 460

సరసముగా నిటు - సునంద పల్కిన
సిగ్గె శరీర - మైన్మన ఇందుమతి..
సుప్రసాదమౌ - స్నిగ్ధ దృక్కులను
వరణ దామమటు - వరించె నాతని ! .. 461

రా కుమారు కయి - రగిలిన ప్రేమను
సిగ్గు పెంపునను - చెప్పక యున్నను..
తనువున మొలచిన - పులకల నెపమున
తనలో భావము - తెలుపక తెలిపెను ! .. 462

ఈ విధి నొప్పెడు - ఇందుమతి ని గని
వేడుక పరిహా - సింప వేత్ర వతి..
'పదపద మింకొక - ప్రభుని గందు' వని,
వక్ర దృష్టి నన - వధు వసూయ గనె ! .. 463

అర్ఘ్య తలంబగు - అజుని కంఠమున
మంగళ చూర్ణము - వోలి గౌరమౌ..
వరణ మాలికను - చెలి సాయముతో
వేసె నిందుమతి - విపుల సభా స్థలి ! .. 464

శుభ కసు మమ్ముల - శోభిలు మాలిక
సుందరమై సువి - శాల వక్షమున
వ్రేల, నజుడు తన - యాత్మ దలంచెను
వైదర్భియె గళ - సీమ వ్రేలు నటు ! .. 465

శుభ్రాభ్రము నను - శశి తో జ్యోత్స్నగ !
సాగర సంగమ - మౌ సుర గంగ గ !
తుల్య గుణంబుల - యోగ మాయె నని
హర్ష పౌరు లన - అలిగిరి రాజులు ! .. 466

వరుని పక్షమౌ - వారల పులకలు,
రిక్త పోయెనను - వారల యలుకలు..
కంజో త్పలముల - కొల నుదయమ్మున
నట్టుల వివాహ - వేదిక యొప్పెను ! .. 467

పురప్రవేశము : సర్గ - 7

వాసిగ కుమారు - పాణిగ్రహ మైై
దేవసేన వెలు - గొందెడు వట్టుల..
అలరెడు నను జను - అజుని తోడ గని,
నగరిని ప్రవేశ - పెట్టె విదర్భుడు ! 468

విడిదుల వీడిరి - విగత తేజాలయి
వచ్చిన యుర్వీ - పతులు నెల్లరును..
ప్రభాత వేళను - ద్యుతి హీనము లా
గ్రహముల వలె - తమ కాంక్ష ఫలింపమి. 469

సాక్షాత్తుగ నా, - శచీ దేవియే
స్వయం వరమ్మున - నుండ, శమించిరి..
కాకుత్థ్సుని యెడ - మత్సరు లయ్యును,
కలతలు లేపరు - క్షత్రియ వీరులు ! .. 470

హరి విల్లన జను - తోరణమ్ములును,
నవోప చారము ! - నవీన మార్గము
లై బరగెడు నా - పుర వీథులలో..
వరలెడు ధ్వజములె - పందిరు లాయెను ! 471

వారల జూడగ - స్వర్ణ జాలముల
జేరిరి బిలబిల - పౌర కామినులు !
తత్తర మైయె యొక - బిత్తర కొప్పును
వీడియు, ముడువదు - కురులను పూలను !.. 472

కాలికి లాక్షను - బూయుచు తడితడి
పదముల బరువిడె - పడతి యొకర్తుక.
కంటికి కాటుక - దిద్దెడు కలికియు
కుంచెను బట్టుక - జేరె గవాక్షము ! 473

వాతాయన మున - విలో కించుచును,
రాకను వీడిన - పోక ముడిని సరి
గట్టిగ చేతను - చీరను బట్టుక
నిలచె నొకతె చెయి - నిలిపి నీవిపయి! 474

మణు లరగొరగా - గూర్చిన కాంచిని
చేత నిడియు నొక - చేడియ పరు విడ,
అడుగడు గునకును - అన్నియు జారుట
చివరకు నూలే - మిగిలెను చేతను ! 475

దర్శన లోలుప - లైన పురాంగన
లటు జాలకముల - గుమిగై చూడగ..
గంధ మరంద - మ్ములకు మధుపములు
మూగిన తామర - మాలలో యనజనె !.. 476

రఘు సుతు చూడ్కుల - గ్రోలెడు వారల
కన్యము, అనుభూ - తముగా బోవదు..
సర్వేంద్రియముల - వ్యాపారమ్ములు
చూడగ వారల - కన్నుల జొచ్చెను ! 477

'రాజుల చరితము - లెల్ల నెఱింగియు
స్వయం వరమునకు - చేరిచి వారిని..
ఇందిర వికుంఠు - నెన్ను కొనిన యటు
లిందు మతియు తా - నెన్ను కొనెను విభు ! 478

ధరణి జనించిన - రతీ మన్మథులు
వీరల గూర్చిన - బ్రహ్మయు సఫలుడు !'
అను పుర కాంతల - అమృతోక్త లను
ఆల కించుచును - అరిగె నజుండును ! 479

కల్యాణము

కరీమద్రమును దిగి - కామరూప పతి
కరమం దివ్వగ - కడగి రాఘవుడు..
బావ విదర్భుడు - దారి చూపగను,
మగువల మనముల - జొరబడు నట్టులె
వివాహ శుభ మం - టపమున జొచ్చెను ! 480
అతడర్హాసన - మధిరో హించియు
భోజార్పితమగు - సరత్న మర్ఘ్యము..
కాంతా కటాక్ష - ములతో గూడిన
మమతల దొంతర - మధు పర్కము గొనె ! 481

అతడవరోధి జ - నమ్ముల చేతను
వధువుకు క్రమముగ - జేర్చె వస్త్రమును..
జలనిధి నురువుల - జాబిలి వెల్గుల
చేతను, వేలకు - చేర్చెడు రీతిని ! 482

ఆపయి నత డ - ర్పించె పురోహితు,
నతడాజ్యమ్ముల - హోమ మొనర్చియు..
అగ్నిని సాక్షిగ - నిల్పి వధూవర
యోజన సల్పెను - సన్ముహూర్తమున ! 483

వధువు కరమ్మును - కరమున బట్టిన
వాడయి రఘు సుతు - డంతట వెలిగెను..
అశోక పల్లవ - మును గ్రహియించిన
రసాల కిసలయ - మనగా నొప్పుచు ! 484

వధూ కరాంగుళు - లతి స్విన్నము లయి,
వరుని కరమ్మది - రోమాంచిత మయి;
పాణి సమాగమ - పర్వము నందున
భావజు వృత్త - మ్మాయెను సరిసరి !.. 485

ఒకరి కొకరిపై - ఒకింత యొకింత
సాగును సరసత ! - సత్వర మెదురై
సిగ్గు బరువునను - మొగ్గి, మోడ్పు గను..
శుభ రమ్యమ్ములు ! - వారల దృక్కులు ! 486

ఎగయు శిఖావళి - నొప్పెడు పావకు
ప్రదక్షిణించు నా - భార్యయు భర్తయు..
పవలును రాత్రియు - నొండొరు దవ్వులచు
మేరువు దిరిగెడు - భాతిని నొప్పిరి ! .. 487

బ్రహ్మ కల్పులొ - గురువుల పనుపున
లాజల నగ్నిని - వేల్చిన వధువుకు..
అర్చి జనించిన - కాంతి, ధూమముల
చెవి కలువలుగా - చెలగె చెక్కిళులు ! 488

కన్నుల నీరై - కాటుక కరిగెను,
వాడె యువాంకుర - కర్ణ పూరమది !
చెక్కిళు లెరుపై - మొగ మింపారగ
చెలగెను కాంతకు - హోమ ధూమమున ! 489

పసిడి పీటలను - వెలసి వధూవరు
లార్ద్రాక్షతలను - స్వీకరించి రట..
వరిసగ స్నాతకు - లాప్త బంధువులు,
ఫుడమీసుండును - పురంధ్రు లిడగను ! 490

చెల్లెలి పరిణయ - ముల్లా సంబుగ
జరిపె భోజకుల - దీపకు డంతట..
వచ్చిన రాజుల - కర్హ భాజనము
లిచ్చి పంప నియ - మించె నిష్ఠులను ! 491

పైకి ప్రమోదము - లోన వికారము !
మకర నిలయు మౌ - మడుగన నొప్పుచు..
పార్థివ లోకము - ప్రతిగా కాన్కల
నిచ్చియు కుత్సిత - మై నీడ్కొని యెను ! 492

ఆ రుచిరాంగిని - యనువగు తరి, తా
పొందగ వచ్చని - పార్థివు లెల్లరు..
ముందుగ పన్నిన - యుక్తికి ననువుగ
మార్గము గాచిరి - రాఘువు గొట్టగ ! 493

అనుజ వివాహము - నధి కోత్సవముగ
చేసిన భోజుడు - సంపద లెన్నియొ..
అరణము గానిడి - యంపకమునకై
బావ వెంట జని - వీడ్కొని వచ్చెను ! 494

యుద్ధము

స్వీయ సంపద - లోటు వడి మును
కోస లేశుని - పైని క్రోధము..
పూని యుండిన - ప్రభువు లెల్లరు,
వాని పుత్రుడు - వధువు గైకొన
ప్రాత పగ నిట - దీర్ప బూనిరి ! 495
భువన మోహిని - ప్రాణ ప్రియతో
వచ్చు రఘు సుతు - రాజు లడ్డిరి..
'బలి' యొసంగెడు - శ్రీని గైకొను
ఆ త్రివిక్రము - శక్రు డడ్డుల ! .. 496

పితృ క్రమముగ - వచ్చు సచివుని
సేనతో కా - పుంచి వధువుకు..
రాజ వాహిని - దాకె నాతడు
శోణ నది యా - జాహ్నవిని వలె ! .. 497

రౌతు మరియొక - రౌతు తోడను,
రథికు డింకొక - రథికు తోడను..
బంటు బంటును - దాక సరిసరి,
పోరు భీకర - మాయె నచ్చట ! 498

తూర్యఘోషల - పల్కు దూరమి
వంశ నామము - లుచ్చరింపకె..
స్వీయ బాణము - లక్ష రములుగ
నెఱుక పరచిరి - ధన్వు లప్పుడు !.. 499

వారువము లెగ - రేపి నట్టిది,
రథపు ఘట్టన - రేగినట్టిది !
కరులు కర్దము - లూప, దిక్కుల
క్రమ్మి ధూళులు - కప్పె దుప్పటి ! 500

వీచు గాలికి - నోళ్లు తెరచిన
కేతనమ్ముల - లోని చేపలె..
త్రాగ బోలును - చమూ ధూళిని !
వాస్తవము లా - మత్స్యములు కడు
కలక నదిలో - ద్రాగు నీరటు ! 501
తెరపి లేకను - దుమ్ము క్రమ్మగ
చక్ర స్వనముల - స్యంద నములను..
ఘంటికా ధ్వని - గజము లివియని..
తెలిసె ప్రభు సం - జ్ఞలను సేనలు ! .. 502

యుద్ధ ధూళుల - యంధకారము
కనుల చీకటి - గప్పి, నాయుధ
క్షతిని సేనల - నోడు రుధిరము..
బాల భానుని - భంగి యారెను ! 503

నేల నెత్తురు - పాఱు చుండగ
ధూళి గాలిని - లేచి దూలుచు..
అగ్గి కదిపిన - నెగయు పొగలను
మెఱుపు రవ్వల - మిసల బోలెను ! 504

నేర్వ విలుకాం - డ్రేయు శరముల,
మధ్య శత్రువు - తున్మెనేనియు..
స్ఫీఁగ వేగము - చెడని యలుగుల
మొదటి సగమే - కొట్టు లక్ష్యము ! 505

కరుల దురమున - చక్ర, క్షురికల
తలలు తెగియును - మావటీండ్రకు..
చుట్టు దేగల - గోళ్ల దగులుట
నెట్టె భూమిని - పడవు వెంటనె ! 506

పడెడు తలలే - ఫలము లనుగా,
శిరస్త్రాణపు - పాత్రలో నిడి..
యుద్ధ భూమిని - పాఱు రక్తపు
భూమి, మిత్తికి - పాన భూమగు ! 507

పక్షి ముక్కున - బెరికి విసరగ
ముందు బడు మృదు - మాంసమును గొను,
మాంస లుబ్ధం - బైన నక్కయు
నమలి తాలువు - నొప్పి పుట్టుట ! 508

శత్రు కరవా - లమున ఖండితు
డైన యోధుడు - విమానమ్మును..
ఎక్కి వెంటనె - యొడిని యచ్చర
తోడ గనె తన - వారి దురమున ! 509

ఒకరి సారథి - నొకరు జంపగ
రథులె యుభయము - నడిపి, తురగము
లంతములు గా - గదలు పట్టియు,
గదలు వ్రయ్యగ - దిగిరి ముష్టికి..! 510

ద్వంద్వ యుద్ధము - నందు నొకటిగ
ధరణి గూలిన - వార లిర్వురు..
దివికి జని యొక - దేవ వేశ్యకు
అచట బోరిరి - అమరు లయ్యును ! 511

ఉభయ సేనలు - దాక నిట్టుల
జయము, బన్నము - గలుగ దొకరికి..
గాలి యటు నిటు - వీవ వారధి
యలలు నాడెడు - నటుల నాయెను ! 512

శత్రు బలముల - స్వీయ బలములు
అణగి నన్న అజు - డోర్చె నరులను..
గాలి యెదురై - పొగ మరల్చిన
అగ్ని యున్నెడ - నుండు నేకద ! 513

రథి, ధనుర్ధరు - డేక వీరుడు,
కవచి, యజూడొక - డాగె నందర..
ప్రళయ సమయో - ద్వేల జలధిని
ఆపు నాది వ - రాహ మట్టుల ! 514

బాణ తూణము - పైని నిరుకే
ల్పడుట, లాగుట - నేయు టెరుగము !
గుణము దివియగ - గుండ్రనై విలు
తానె యీనెనో - యేమొ ! శరముల ! 515

పెదవు రెజ్జగ - నౌడు గరచియు,
భ్రూ కుటిని పై - కెత్తి ముడిచియు..
హుంక రించుచు - శత్రు శిరముల
ద్రుంచి ధరణిని - గప్పి వైచెను ! 516

అరుల యస్త్రా - స్త్రములు గప్పగ
అజుని రథమున - ధ్వజమె యగుపడు
మంచు ముంచుకు - రా నుషస్సున
ఇంచుకే యగు - పించు రవియున ! 517

అంత, గంధ - ర్వాస్త్రమును మును
ప్రియంవద ద - త్తమ్ము విడచియు..
అజుడు నరిసే - నలను మోహము
నంద గూల్చెను - అస్త్ర యుతులను ! 518

ప్రేయసీ మధు - రాధ రాష్ఠము
లైన తన యో - ష్ఠముల శంఖము..
జేర్చి యుండెడు - నజుడు తనరెను
తన యశమ్మును - ద్రావ బోలన ! .. 519

శంఖ నాదము - గుర్తు పట్టిన
స్వీయ వీరులు - వచ్చి కాంచిరి..
సుప్త వీరులు - మధ్య ప్రభువును
ముకుళ తామర - సముల మధ్యను
బింబ చంద్రుని - బోలు వానిని ! 520
'మీదు కీర్తిని - కొనియు దయతో
ప్రాణములు గా - జేయ డజూడ` ను..
అక్షరమ్ముల - నరి ధ్వజమ్ముల
రక్త దిగ్గము - లైన యలుగుల
వ్రాయ జేసియు - మరలె సతికై ! .. 521
విశ్ర మించెడు - వింటి కొప్పున
బాహు వలవో - కగను నిల్పియు..
గుణము సడలిం - చుచును, నొసటను
చింద స్వేదము - చెలికి నిల్లను.. 522

"ఇందు వదనా ! - చూడు మెల్లర !
నఁదు మృదువౌ - నస్త్ర జితులను !
చేత జిక్కిరి - చెలువ ! శత్రులు
నీకు మ్రొక్కగ - గలరు యింకను' ! 523

అనగ తన సం - తసము సిగ్గున
సఖీ వాక్కుల - సరణి దెల్పెను..
తొల్కరికి ను - ప్పొంగు ధరణియు
నెమలి కేకల - పొగడు మొయిలును ! 524

అరి శిరమ్ముల - వామ పాదము
నుంచి ప్రియతో - కూడి తరలగ..
తురగ ధూళిని - కర్క శమ్మౌ
అలకలను నలి - రారు నాయుము..
వెలిగె జయశ్రీ - రూపు గనినటు ! .. 525

జయము, జాయను - వెంట దెచ్చిన
సుతుని బొగడియు - రఘువు శాంతికి
రవిజు లందరి - రీతి, వనగతు
డాయె, రాజ్యము - అజున కొసగియు ! 526

* * * *

కరము కల్యా - ణమును కుతుకము
కడుమనో హర - మైన మేదిని..
కొమరు కిందుము - తీ ద్వితీయగ
కరగతం బొన - రించె రఘువును ! 527

దుర్న యంబున - నేని రాజులు
దేని బడయగ - జూతు రజుడది
బడసె రాజ్యము ! తండ్రి యాజ్ఞను..
కాని, భోగము - గోరి పడయడు ! 528

అల వసిష్ఠుని - చేత సలిలము
బడసె నజుతో - ర్తోన వసుధయు..
అవని, యువనీ - పాలు రిర్వురు
ఆశ్వ సితు లభి - షేక పూర్ణులు ! .. 529

అథర్వజ్ఞుం - డౌ వసిష్ఠుని
క్రియల నజుడరి - దుర్వి దగ్ధుడు !
బ్రహ్మ తేజము - గలియ క్షాత్రము
వాయు వగ్నిని - గలియుటే గద ! .. 530

మరల ప్రాయము - బడసి వచ్చిన
రఘువె యన్నిటి - ననిరి ప్రజలును..!
నూత్న లబ్ధము - అవని నాతడు
నూత్న సతినటు - లనుభ వించెను ! .. 531

ముఖ ద్వారము - నందు ప్రతి నది
'తాన సాగర - ప్రియును' అనునటు..
అఖిల జనులకు - నిష్ట పాత్రుడు
అజుడు కా డ - ప్రీతు డెవరికి ! ‥ 532

కఠిన వృత్తియు - వాడు మృదువును,
మధ్య మార్గము - తోడ శత్రుల
వంచె, వృక్షము - నూడ బెరుకక
వంచు వాయువు - వోలె నాతడు ! ‥ 533

రఘువు వనమున - కరుగు నప్పుడు
ఆత్మజుడు తన - యంఘ్రు లంబడి..
'నన్ను వీడకు' - మనుచు వేడగ
వృద్ధ భూపతి - మెత్తబడియెను ! 534

అశ్రు ముఖుడౌ - నజుని కోర్కెను
దీర్ప నిలచిన - రఘువు కుబుసము
విడిన నాగము - వలెను సంపద
విడచి యొక పరి - దాల్ప డావల ! ‥ 535

నగరి వెలుపల - తపో వృత్తిని
తురీయాశ్రమ - మందు నుండగ..
అతని సతి, సుత - భోగ్య యౌస్నుష
గొలుచు రీతిని - గొలిచె రఘువును ! ‥ 536

మొదలి రాజిటు - విశ్ర మింపగ
అజాడు రాజ్యము - నేల బూనగ..
క్రుంకు చంద్రుడు - పొడుచు సూర్యుడు
పొల్చు నభమున - బోలె వంశము ! .. 537

తపము, ప్రభుతయు - తండ్రి తనయులు
పూని, మోక్షము - పొల్పు సిరులను..
పొంద పుడమిని - ధర్మ ద్వయమది
వెలసె నన ప్రజ - జూచె వారిని ! .. 538

ఓట మెఱుగని - సుస్థి రతకై
అజుడు సచివుల - గూడె నీతికి..
రఘువు శ్వా - త్పదము నందగ
అష్ట యోగుల - గలిసి మసలెను ! .. 539

యువక నేతయు - రాజ నగరిని
వరలె వ్యవహా - రాస నమ్మున..!
వృద్ధ నేతయు - ధ్యాన సాధన
కొఱకు నొప్పె కు - శాస నమ్మున ! .. 540

స్వీయ శక్తిని - శత్రు రాజుల
వంచె సంపద - కొఱకు నొకరుడు..
దేహ మందున - పంచ ప్రాణ స
మాధి కొకరుడు - చేసె సాధన ! .. 541

శత్రు గుత్నము - లన్ని భస్మము
చేసె గుత్న న్ప - పాలు డజూడును..
ఆత్మ కర్మల - జ్ఞాన వహ్నికి
ఆహుతిం గా - వించె రఘువును ! .. 542

ఘలము నందెడు - దాక వదలడు
క్రొత్త తేడెటు - లెత్తి పోయిన..
యోగమున పర - మాత్మ దర్శన
సిద్ధి దనుకను - స్థిరుడు రఘువును ! .. 543

పూని ప్రతి షి - ద్ధముల, నరులను
ఇంద్రి యమ్ముల - పట్ల నిరువురు..
మెల్కువ న్పచ - రించి, వృద్ధియు,
మోక్ష సాధకు - లౌచు మించిరి ! .. 544

కొడుకు కోర్కిని - కొన్ని యేండ్లిటు
గడపి వంశ క - రుండు రఘువును..
కడకు యోగ స - మాధి గతుడై
కలిసె పరమా - త్మని తమోహరు ! .. 545

తజ్ఞులగు పం - డితుల బోధన
తంత్రికై విల - పింప దగదని..
వంత వీడియు - నజుడు వింటిని
దాల్చి జగతిని - యేలు మేలుగ ! .. 546

ఇందుమతి యును - వసుధ, ఆతని
కూడి వెల్గిరి - పౌరు షాధికు..
వీర మాతగ - వెలసె నిజసతి,
రత్న సూతిగ - వరలె వసుధయు ! .. 547

దశరథ జననము

దశదిశల లమిన - ప్రశస్త కీర్తియు,
దశ సూర్యోద్గత - తేజిత మూర్తియు..!
దశ కంఠారికి - తగు జనకుండన
బరగిన ధశరథు - డజునకు పుత్రుడు ! .. 548

ఋషులయు వేల్పుల - పితౄ ణంబుల
శ్రుతమున, యజ్ఞము - సంతతి దీర్చియు..
ఋణ త్రయమ్ముల - విముక్తుడై యజు
డొప్పె ముక్త పరి - వేషు భానుగతి ! .. 549

ఆర్తుల భయముల - దీర్చగ బలములు,
పండిత సత్కృతి - కయి బహు శ్రుతమును,
బరగును రాజుకు - తోల్మియె కాదిల
గుణమును, పరహిత - గుప్తికె యాయెను ! 550

ప్రజా వత్సలుడు - సుపుత్ర కుండగు
తేడొక తఱి తన - సతితో పురమును
వెలువడి యుద్యా - నమున చరించెను,
నందనమున నా - వాసవు నట్టులు ! .. 551

అప్పుడు దక్షిణ - మహాబ్ధి చెంతను
అలరెడు గోక - ర్ణమున మహేశ్వరు
మ్రోలను వీణియ - మ్రోవ నారదుడు
ఉడు మార్గమ్మున - బడి చను చుండెను ! .. 552

అతని మహతీ - తలాట మందున
అలంకృ తంబగు - సుర సుమమాలిక..
నెగుర గొట్టి కొని - పోయెను గాలియు
పరిమళ కౌతుక - మున గొని చనెనన ! .. 553

కుసుమా సక్తము - లైన మధుపములు
మూగిన మహతియు - చూడగ నొప్పెను..
గాలికి కలగిన - కాటుక యెగ్గొన
గూర్పగ కన్నీ - రోడిన యట్టుల ! .. 554

మధువులు చిందుచు - మదమున దూలుచు,
మహోత్స వమ్మౌ - మధు మాసపు సిరి..
సిగ్గిలు నట్లుగ - సుర సుమదామము
వచ్చి యజుని సతి - వక్షము పైబడె ! .. 555

వక్షము పైగల - స్వర్గ దామమును
వనిత కనుంగొనె - నొక క్షణ మంతియె !
వివశ యౌచు మరు - క్షణము మూసెకను,
చీకటి ముంచిన - శశి జ్యోత్స్నైనగా ! .. 556

పట్టును దప్పుచు - వ్రాలుచు పడతియు
పతిని గూడ తా - నిలకు వ్రాల్చినది..
జారెడు తైలము - తోడనె దీపపు
జ్వాలయు భూమికి - జారెడు రీతిని ! 557

ఉభయుల సహచరు - లొక్కుమ్మడి వడి
గొల్లున తల్లడ - మందుచు నేడ్వగ..
సరోవరాశ్రిత - సత్త్వము లన్నియు
సమ దుఃఖముతో - చలించి పొక్కెను ! .. 558

వీచుట లాదిగ - నుప చారంబుల
మూర్ఛ దేరె నజు - డాయమ దేలదు !
ఆయువు గల్గిన - నేగద చికిత్స
లాయువు దీరిన - నేమిట తేదగు ? .. 559

తంత్రీ విరహిత - మగు వీణియ నా
జీవ విరహిత - మ్మగు ప్రియ తనువును..
చిర పరిచితమౌ - తన యంకమ్మున
చేర్చెను ప్రేమా - స్పదు డగు నజుడును ! .. 560

ప్రాణా నిలములు - సన, వెలవెల నౌ
ప్రియ నొడి జేర్చిన - విభు డగుపించెను..
వేగెడు వేళను - మృగాంక మలినము
తోడును తోచెడు - తొగ తేడనగా ! .. 561

కన్నుల నీరయి - గళము రుద్ధ మయి
కడు విలపించెను - ధైర్యము కోల్పడి..
కొలిమిని, యినుమును - మృదువగు ననగా
దేహి విషయమిక - దెలుపు టెందులకు ?.. 562

" వపువును దాకిన - తోడనె విరులును
అసువుల హరింప - నోపినచో యిల..
వధింప విధికిని - వసుధను బరగిన
వేఱొక టెయ్యది - కాదు కరణముగ ?.. 563

మృదుల వస్తువున - మృదువుల గూల్పగ
పని బూనెనొ యా - ప్రజా హంతకుడు !..
తుషార శీకర - ములకును సమసెడు
సరోజిని యె నా - తొలి నిదర్శనము !.. 564

పూదా మమ్మును - ప్రాణము దీయున ?
ఎద దాల్చిన న - న్నేల చంపదది ?..
అగు విషమొకతఱి - యమృత, మట్టులె
అమృత మగు విష - మీశ్వర నియతిని !.. 565

విధి, నా భాగ్యము - నష్టమగుట చే
విసరెనొ ? యశనిని - ఇట్టుల నాపై..
అయినను వృక్షము - కూలక నిల్చెను
దానికి బ్రాకిన - పూలత కూలెను !.. 566

దోషము జేసిన - నన్నెన్నడు మును
అవజ్ఞ సేయవు - అతివా ! నే డిటు..
అనపరాధి నై - యున్నను నెందుకు
పలుక దలంపవు - కనులను విప్పవు ? 567

నానిజ రూపము - నెఱిగితివా ప్రియ ?
కపట వత్సలుడు - కడు వంచకు డని !
కావుననే నా - కొకింత దెలుపక
తిరిగి రాని - యా పరమున కరిగితి ! .. 568

నీతో వెడలిన - పాడు ప్రాణములు
ఒంటిగ నేలనొ - తిరిగి వచ్చినవి..
అందుకె స్వకృత - మునకు శిక్షగా
ఓర్చగ నిమ్మీ - వేదన నిరతము ! .. 569

నీ నెమ్మోమున - నిలచియె యున్నది
సురత ఖేదజము - చిఱు చెమటింకను..
అంత మందె లత - యాత్మతోడు, నీ
తను వపార మిసి ! - ధరింప నెందుకు ?.. 570

మనసున నేనియు - మగువా ! అప్రియ
మెప్పుడు దలపనె - యేల వీడనను ?
శబ్ద మాత్రమున - పతి నీ వసుధకు
భావ బంధమది - బరగును నీకయి ! .. 571

తుఱిమిన విరులును - తుమ్మెద కాంతులు
కుటి లాలకలను - కదల్చు గాలులు..
కాంచుచు నుండగ - కాంతా ! నిన్నివి
క్రమ్ముఅ బ్రతికిం - చెడు నని పించును !.. 572

త్వరగా దేఱును - విషాద మడప్పుము,
చంద్రుడు వెల్గిన - వెల్గు నోషధులు..
మంచు కొండ గుహ - లందు చీకటుల
మాయము జేయుగ - సమర్థమౌ గదా ! 573

క్రౌంజివు రులతో - గూర్చిన సెజ్జయు
కఠినమ్మయి నీ - కాయము నొచ్చును..
ఓ ప్రియురాలా ! - చితి పై దీనిని
చేర్చుట యెట్లులో ? - సహించు టెట్లులో ?! 574

మధుర భాషణల - నునిచితి పికముల,
అంచల నలసా - లంకృత నడలను..!
చంచల దృక్కుల - హరిణీ చక్షుల..
పవన చలిత లత - లందు విభ్రమము !.. 575

అకటా ! దివమున - కేగెడు త్వరలో
నీ గుణముల నా - కొఱకెటు లునిచితి !
అయిను నీ విర - హమ్ము భరింపగ
అలవి గాదు నా - కతివ ! ప్రియాస్పద !.. 576

ధైర్యము జారెను - కోర్కెలు గూలెను !
ఋతు శోభను గన ! - గీతము గిట్టదు..
భూషలు వ్యర్థము - శయనము శూన్యము,
గృహిణిని గొని విధి - యేమి మిగిల్చెను ! 577

అతివా నాముఖ - మధువుల నట్టుల
క్రోలిన గానవె ? - తీరని కోర్కెల !
అశ్రు దూషిత - మ్మగు ముఖమున నే
నిప్పుడు నివాప - జలమిడ గొందువ ?.. 578

విభవము లున్నను - నుండవు సుఖములు
అజునకు నీవిక - లేని కతమ్మున..
విషయము లవి న - న్నాకర్షింపవు
ఆశ్రయమగు దీ - వన్ని విషయముల !.. 579

ప్రియ కాంతకునై - కరుణార్ద్రమ్ముగ
కోస లేశ్వరుడు - గోడు గోడు మన..
అచటి వృక్షములు - మరందా శ్రువుల
నప్పుడు రాల్చిన - వధిక దుఃఖమున ! 580

సతికై ప్రాణము - విడిచెను ప్రభువను
అపవాదును వా - రింపనె బ్రతికెను..
నిజమున కజుడట - చితిలో బడకను,
అతనికి బ్రతుకున - నాశయె లేదిక ! .. 581

ఉద్యానము నని - దీర్చెను క్రియలను..
పురకాంతల బా - ష్పాంబు వులను తన
శోక పరీ వా - హమ్మును గాంచుచు,
అజుడు పురమ్మున - జొరె దిన శశి యన ! 582

<u>వసిష్ఠుని</u> <u>ఆశ్వాస</u> <u>సందేశము</u>

యజ్ఞ దీక్షితు - డౌ వసిష్ఠుడు
దివ్య దృష్టిని - దుఃఖ మగ్నుని
తేని గాంచియు - శిష్య ముఖమున
బోధ నిటు చే - యంగ బంపెను ! 583

"నీదు దుఃఖము - నెఱిగియును ముని
యజ్ఞ విధి చే - రాదు స్వయముగ..
తప్పి ప్రకృతి - దుఃఖ మందెదు
నిన్ను ప్రకృతి - యందు నిల్పగ ! 584

"ఉత్త మంబగు - గురుని వాణిని
సంగ్ర హోక్తర - పార సరణిని..
చక్కవిని నీ - హృదయ మందున
పాదు కొల్పుము - పిండి తార్థము ! 585

"ఆది పురుషుని - మూడు పదముల
జరిగి నదియును - జరుగు చున్నది..
జరుగ నున్నది - యెల్ల దివ్య
జ్ఞానమున నత - డెఱుగు నేకద ? 586

"మున్ను తృణబిం - దనెడు ఋషి తా
జేయు తపసుకు - జడిసి, ఇంద్రుడు
హరిణి యను న - చ్చరను బంపెను
తపము జరుపగ - మౌని చెంతకు ! 587

"వగలు బోయెడు - దాని గని ముని
మానుషివి గ - మ్మని శపించెను..
యోగ శాంతి ని - రోధ రోషము
వేల దాటగ - ప్రళయ జంఝుగ ! 588

"స్వామి కమ్ముడు - బోయి బ్రతికెడు
సేవికను నను - కావు మనగా..
స్వర్గ కుసుమము - జూచి నంతనె
శాప మోక్షము - గలుగు ననె ముని ! 589

"అట్లు క్రథ కై - శిక కులమ్మున
అప్సరస జ - న్మించి నీ సతి..
యాయె, శాపము - దొలగి తుదకిటు
స్వర్గ సుమముల - వివశ యాయెను ! 590

"కాన నామె వి - యోగ దుఃఖము
మాను, జీవికి - చావు ధ్రువ మగు..
మాన వేశుల - కరయ వసుమతి
యొక్కటే గద - నిక్కమౌ సతి ? .. 591

"అభ్యు దయమును - బొంది నప్పుడు
వినయమున వెల - యింతు శ్రుతమును..!
తాప మొదవిన - తఱిని ధృతితో
తిరిగి వెలయిం - పుము శ్రుతమ్మును ! 592
"ఎంత యేడ్చిన - నేమి లాభము ?
నీ లయమ్మున - తా లభించున ?
స్వీయ కర్మల - చే శరీరుల
దారి వేర్వే - రగు పరమ్మున ! 593
"దుఃఖ ముడిగియు - తర్ప ణాదుల
నిమ్ము తృప్తిగ - నాత్మ సఖి కిని..
ఉడుగ కిచ్చుట - బంధు లేడ్చిన
ఊర్ధ్వమున ప్రే - తమ్ము కార్తియె ! 594
"మృతియె ప్రకృతి - దేహి కందురు,
జీవితము వి - కృతి యటందురు !
నిమిష మూపిరి - నిలచి యుండుటె
లాభమగు నిల - జంతు తతికిని ! 595
"మూఢ దృష్టికి - ఇష్ట నాశము
హృదయ శల్యము - గాగ దోచును..
బుద్ధి మంతుడు - దానినే తన
శ్రేయ వాసపు - భద్ర తనుకొను ! .. 596
"కలసి వీడుట - తనదు దేహా
త్మలకె,తప్పక - యునికి తెలిసియు
బాహ్య విషయము - లందు నెడబా
టెట్లు ప్రాజ్ఞుల - నొప్పి వఱచును ? .. 597

"నిగ్ర హోతృుడ - వైన నీవిటు
పామరుని గతి - పనవ వచ్చునె ?
కుజము, కొండయు - నొక్కటౌ గద
కదుప గల్గిన - గాలి రెండిటి ?! 598

అనిన గురు సం - దేశమును విని
అజుని హృదయము - శాంతి నందదు
శాంతి సందే - శము సమస్తము
శిష్యుతో జని - నట్టు లాయెను ! 599

* * *

పోయిన ప్రియ సతి - ప్రతిమల గాంచుచు
స్వప్నము లందున - జూచి చలించుచు..
ఎనిమిది యేండ్లైలో - గడుప గలిగెనజు
డతి చిఱు ప్రాయపు - నాత్మజు నెంచియు ! 600

కృత సంస్కారుని - కొమరుని, కవచము
తొడిగెడు నీడున - తన రాజ్యమునకు
రాజు నొనర్చియు - నిజ దేహమ్మును
తీర్థ జలమ్ముల - విడచె నజుండును !.. 601

వెను వెంటనె నత - డమరత్వము గని
మునుపటి కంటెను - శోభిలు సతి గని..
నందన వనమున - చెంత మేడలను,
తరుగని తీయని - కోర్కెల దేలెను !.. 602

====*====

దశరథుని రాజ్యపాలన : సర్గ - ౯

శమ దమంబుల - శస్త కీర్తియు,
రక్షణావన - ప్రాగ్ర సరుడును..
ఐన దశరథు - డేలె నుత్తర
కోసలము తన - తండ్రి వెనుకను ! 603

వంశ ధర్మము - విడుడు, పూర్వుల
వోలె పౌరుల - జాన పదులను..
శాస్త్ర విధి కడు - నాప్త లనుగా
నేలు వాసవ - విక్ర మంబున ! 604

అచను దప్పక - కర్మ పరులకు
కురియు వారని - యందు రిర్వుర !
అర్థ వంతుల - కష్ట జీవుల..
కా బలారిని ! - అజుని యాత్మజు ! .. 605

రఘువు, అజుడును - రాజ్య పాలన
జేయ నెట్టుల - వర్థిలెనొ - ఇల..
అటులె దశరథు - అలఘు వీర్యుని
స్వామి గా గని - చెలగె వసుధయు ! .. 606

సమత, సంపద - లిడుట, దుష్టుల
నిగ్ర హమ్మున ! - బుక్ప్రతిష్ఠత !
క్రమముగా నత - డను సరించెను
యముని, దనదుని - వరుణు నగ్నిని ! .. 607

వేట, వెలదియు - జూద పానము
లెట్టి వైనను - ఇంచు కాతని..
అభ్యు దయమును - గాంచు సంపద
లాచి కొనలే - వధిక తరమది ! .. 608

నవ్వు లందును - కథల యందును,
దీను డును ! దే - వేంద్రు పట్లను..
అతని వాక్కులు - అవి తథమ్ములు !
అపరు షమ్ములు - అరుల కైనను ! .. 609

రాజు లకు నుద - యాస్త మమ్ముల
రెండి టిని నా - తండె గూర్చెను..
ఆజ్ఞ మీరని - వారి కాప్పుడు !
ఆహో సేరులకు - సయో హృదయుడు ! 610

ఉదధి మేఖల - యైన భూమిని
ఒకడె విల్లె - క్కిడి జయించెను !
గజ తురంగా - దికము సేనయె..
అగును కేవల - విజయ ఘోషకు ! .. 611

నూరు ముఖముల - పదను గల్గిన
వజ్రమున మును - గిరుల గూల్చిన
వజ్రివలె నిత - ఉరి నృపాలుర..
బాణ వృష్టిని - గూల్చి మించెను ! .. 612

అమిత పౌరుషు - నితని పదముల
సురలు వాసవు - పదములను వలె..
పడిరి దశరథు - పాద నఖరుచి
మకుట కాంతుల - మలయు నట్లుగ ! 613

శత్రు కాంతల - మాత్య బోధల
వచ్చి మ్రొక్కగ - పుత్ర యుతులై..
జాలి వెనుకకు - మరలె నజ సుతు
డాత్మ నగరికి - అపర యలకకు ! 614

వివాహము

మగధ కేకయ - కోస లేశుల
సుతలు పతిగా - బడసి రాతని..
గిరుల సుత లౌ - నదులు సాగరు
వోలె శత్రు ని - ఖాత సూర్యుని ! 615

సతులు ముగ్గురి - తోడ ననల ని
రూఢి ప్రజకయి - బరగె ప్రభుడును..
శక్తి త్రితయము - తోడ భూమికి
నరుగు దెంచిన - హరి హయుండున !.. 616

ఇంద్రునకు దుర - మందు తోడయి
నాక కాంతల - భీతి బాపుట..
వార లీతని - కీర్తి గీతుల
వెలయ బాడగ - వినె స్వయమ్ముగ !.. 617

దిక్కులను సా - ధించి తెచ్చిన
సంపదల సవ - నములు జేసిన..
విభుడు నిల్పిన - యూప సంతతి
వెలయు 'తమసా' - సరయు కటు నిటు !.. 618

కుశా రశనను - మృగా జినమును
దాల్చి మృగ శృం - గమును కేలను..
వచశ్శీలుడు - యజ్ఞ దీక్షితు
డైన యతనిని - వెలిగె నీశుడు ! .. 619

వ్రతుడు, నియతుడు - నవ బృథుండును
సుర సమాధిక - వైభ వుండును..
అయిన ప్రభు డొక - వర్ష దాతగు
వాసవునికే - మ్రొక్కె ప్రభువని ! 620

యుద్ధముల పలు - మారు వాసవు
క్యగ్ర సరుడై - ధను ష్టాండితి
దనుజ రక్త ని - షేచ నమ్మున
నడచె రోదసి - రేగు రజమును ! .. 621

వసంతము

కుబేర దిశకును - దరలు నరేశుడు
సారథి రథ్యము - లటు మరల్పగను..
మంచును ముంచుచు - మెరయు నుషస్సుల
మేలిమి హేళిని - మలయము వీడెను. 622

ధనేశు నుదధీ - శుని యము నింద్రుని
బోలు నొకే యొక - భూమీ శుండని..
దశరథు సేవకు - చనుదెంచెనో యన
విరిసిన సుమముల - వచ్చె వసంతుడు !   623

తుమ్మెద వైనము - పరభృత గానము,
చివురుల సౌరున ! - శోభిత సుమమును..
అగు తరు బృందము - లారామమ్ముల
ఆమని రాకను - అలరెను విందుగ !   624

సుగుణ వర్ధితము - సుజనార్థం బగు
భూకాంతుని సిరి - గోర వెడలెనన..
మధూ సమగ్రము - లైన తామరల
నిధాన ములపై - జేరిన యళులును !   625

మొగ్గల దొడిగిన - మావి చివురులను
మలయా నిలముల - మెల్లన గదలుచు..
అభిన యమ్మునకు - సిద్ధమైన దన
నలరుచు కలచెను - అనంగారి మది ! ..   626

క్రొత్తగ మోసులు - వేసియు ఘుమఘుమ
వాసన లీనెడు - వనుల వినంబడె..
ముగ్ధ వధూక్తుల - బోలి రపోదయ
మగుచు, మితమ్ముగ - బలుకు పికమ్ములు !..   627

తేటుల ఝుంకృతి - పాటలు గానయి
పూవుల కాంతులు - పల్వారు సలుగా..
లయగా గాలికి - గదలు లతాతతి
నాట్య సుందరుల - నటనగ భాసిలు ! 628

పొగడల బొమ్మను - పలుచని వాసన
ప్రబలి మనోల్లా - సమ్మును గూర్పగ..
ప్రేమకు నూపిరి - పోయు మద్యమును
గ్రోలుదురతి గా - మగువలు మగలతొ ! 629

కాటుక చుక్కల - వలె నందమ్ముగ
కిసలయ ములపై - వ్రాలగ నళులును..
సురుచిర వనసతి - శోభిత కీర్తికి
తిలకము నిజముగ - తిలకమె యాయెను ! 630

చలిత పల్లవా - ధర దరహాసిత
ఆసవ మాధురి ! - సౌరభ మేదురి !
తరు విలాసినీ - లతా మల్లికయు
మనసు హరించును - ముగ్ధ కాంతవలె ! 631

అరుణ రాగముల - అంశు కమ్ములను
యువాంకు రమ్ముల - దాల్చ స్రావముల..
అనంగ బలములు - నగు కోకిలములు
చేసె విలాసుల - చెలుల బానిసల !.. 632

ముసిరిసిన తుమ్మెద - గుంపుల మధ్యను
పరాగ పూర్ణము - తిలక మంజరియు..
భాసిలె నలకల - మధ్యను నొప్పెడు
ముత్యపు సరమన - ముచ్చట గొలుపుచు ! 633

ధన్వి మన్మథుని - ధ్వజపట మనగా
మధు మాసపు సిరి - ముఖ చూర్ణంబన..!
వీచెడు గాలుల - వనోత్థితం బయి
వెలయును పుప్పొడి - విస్తృత శోభల ! 634

వసంత డోలల - వేడుక ప్రమదలు
ప్రియ కంఠమ్ముల - కౌగిలి వ్రేలగ..
బటువగు రజ్జువు - లున్నను జార్తురు
దోర్లత లాసన - రజ్జువు లొందుచు ! 635

కోసము, తగవులు - తగ వుపభోగ్యము
ప్రాయము వోయిన - రాదని కంతుడు..
కోకిల మాటలు - దెల్పగ, కాంతలు
కోర్కెలు దీరగ - గూడిరి ప్రియులను ! 636

దశరథుని వేట

మధు మన్మథుడును - మన్మథ నిభుడగు
మనుజనాథు డా - మధు మాసమ్మున..
మధుర వతులతో - నార్తవ సుఖముల
కై యాఖేటక - విహారి యాయెను ! .. 637

కదలేడి లక్ష్యము - గొట్టు సాధనకు
భయ, రోషమ్ముల - ప్రాణుల జదువను..
వపువు దృఢంబయి - యోర్వ కష్టముల
వేటకు వోయెను - వశుధా ధీశుడు ! 638

వేటకు దగినటు - వేషము దాల్చియు
కంఠమునకు దన - చాపము దగిలిచి..
సేనల మధ్యను - రేగు ధూళులను
నడచె మహీపతి - మహి దినపతిగా ! 639

అడవి పూవులను - ముడిచిన కురులను
తరు పలాశముల - బోలిన కవచము..
అశ్వగతిని చెవి - పోగు లూగగా
అలరెను తేడా - దుప్పుల పాలమున ! 640

పూదీగెల దమ - మేనుల జొనిపియు,
పుష్పం ధయముల - జూడ్కుల గొలిపియు..
వనదేవత లా - భూవిభు గాంచిరి
నయ నందితు శుభ - నయనుని తృప్తిగ ! 641

వలలను, శ్వానము - లనుగొని వేటకు
తన బలములు జన - తస్కర, దావము
లణగ గోవులకు - హరిణాదుల కును
విహరణ యోగ్యం - బాయెను వనమట !.. 642

హేమ పిశంగం - బైన భాద్రపద
అభ్రము హరివి - ల్లును దాల్చిన గతి..
అధిజ్య కార్ముఖు - డగు ప్రభు ఠంకృతి
రోష భీషణము - లాయె సింహములు ! 643

చప్పుడు చుటలను - నాప శాబకము
లల్లన నెనరున - నిలచె హరిణులును..
దర్భలు నోటను - దనరిన జింకలు
ధరణీశుని గని - నిక్కుచు, బెదరుచు ! 644

అమ్ముల లాగుచు - నశ్వము పైజను
నరేశు గాంచియు - విచ్చిన మృగముల
వని విలసిల్లెను - కడు శ్యామల మై
తెమ్మెర దాకిన - కలువల గమియున ! 645

సహాను చారిణీ - హరిణీ హరిణమున
కడ్డుగ నిలువగ - నార్ద్ర హృదయుడగు
ప్రభుడు ప్రియా ప్రవ - ణుండు కావునను,
శరమును విడువక - శమించె నూరక ! 646

ఆపయి దక్కిన - లేళ్లను గొట్టగ
పూనిన నరవరు - పూనిక సడలెను..
భయా తురములౌ - మృగముల కన్నులు
ప్రియా నేత్ర వి - భ్రమములు జూపగ ! 647

చల్లగ బురదను - పొరలుచు నుండియు,
తుంగ ముస్తె లపు - డప్పుడె పొరలిచి..
ప్రభునికి భయపడి - పొంతెడు పందుల
దారుల తడితడి - పదముల గనిచనె ! 648

కిటులను గొట్టగ - వంగి వాజిపయి
నున్న నరేశ్వరు - నెదుర్చ వానిని..
వీపుల కడ్డయి - యున్న వృక్షముల
కంటగ గొట్టియు - కట్టె బాణముల ! 649

వన మహిషమ్మును - గొట్టగ విడచిన
బాణము నేత్ర యు - గాంతర మున దిగ..
పరువున తనపై - కురుకగ బో నది,
పుంఖము బట్టుకు - గూలిచె దానిని ! 650

అర్ధ చంద్రముల - ననువుగ బరపియు
త్రెంచె ఖడ్గముల - తలలను దోకల..
పూచిన మద్దుల - కొన కొమ్మల వలె
కూలిచె పులులవి - దూకగ తనపై ! 651

కరి కుంభమ్ముల - బగిల్చి ముత్యము
లిల్లిన గోళ్లను - వెలుగు సింహముల..
తన రణ భాగుల - ఋణము దీర్చెనన
గూల్చెను కోలల - కోస లేశ్వరుడు ! 652

చమరీ మృగముల - జాత్తి తురగముల
శరముల గురిసియు - డ్రెంచి వాలముల..
నృపాలురకు వలె - శోభల మాన్పెను
నిశాంత శాంతిని - నెఱపెను నవ్వని ! 653

తురగము దాపున - బర్హము విప్పిన
బర్హిని గొట్టగ - బూన డొకింతయు..
రతి వీడిన సతి - కబరీ భరమటు
విరిసిన పురి నా - నెమ్మి దలిర్పగ ! 654

ధరణీ పతి యిటు - మృగయా సక్తిని
రాజ్య భారమును - సచివుల పైనిడి..
ఏక క్రియా సుఖ - సక్తుం డాయెను
వేటయె వేడుక - కత్తయి లోగొన ! 655

పరిజన విరహితు - డై ధరణీశుడు
కిసలయ కుసుమ మ - నోహర శయ్యను..
బండెను పండిన - వెన్నెల భూమిని !
రేయిని పుచ్చెను - రమ్య స్మృతులను ! 656

వేకువ గజముల - కర్ణ తాళములు
పటహా రావములు - పరభృత గీతులు..
వంది మాగధుల - స్తుతు లయి యొప్పగ,
వీడి నిద్దురను - వేడుక మేల్కనె ! 657

అంతట నతడొక - దుప్పిని గాంచియు
నొంటిగ వార్వము - పయి వెన్నంటుచు..
కడు దూరము జని - జేరె నదీ తటి
జంతు వదృశ్యం - బైన క్షణం బది ! 658
నదీ జలమ్ముల - పాత్రను నింపెడు
రవము శ్రావ్యమై - బరగ ప్రభుండును..
గజ బృంహితమని - భ్రమసిన వాడయి
శబ్ద వేదియౌ - శరమును విడచెను ! 659
రాజు లొనర్పగ - కూడని నేరము
శ్రుత వంతుండయి - గూడ నొనగూర్చెను..
దశరథు డాహా ! - రజో బద్ధుడయి
అపథమ్మున పద - మిడె దురదృష్టము !.. 660
'హా ! తాతా !' యను - నార్తా రవమును
విని విషణ్ణుడై - వేగమె నరపతి..
రోయుచు జని కనె - శరక్షతుని ముని
కుమారు, కుంభా - న్వితు,బధాయుతు ! 661
తురగ ముడిగి యా - ధరణీ నాథుడు
కుల నామాదుల - నడిగెను మునిసుతు..
ఆతడు పొడిపొడి - మాటల దెల్పగ
ఆనవాలు గని - కొని చనె విభుడును. 662
వృద్ధులు, నంధులు - నౌ తలిదండ్రుల
ముందట బాలకు - బెట్టి తప్పిదము
తెలియక జేసిన - దని వివరించుచు,
క్షమింప వేడెను - ముని దంపతులను !.. 663

ముని శాపము

తల మున్కలుగా - నేడ్చి దంపతులు,
శరమును బుచ్చగ - నసువుల బాసిన..
సుతుకై కారిన - కన్నీటిని వడి
బట్టి కరమ్మున - శపించె నిటు ముని ! 664
'ఏక సుతుని బరి - మార్చిన నీవును
మావలె బ్రమందెదు - పుత్ర శోకమున..'
అని విష వర్షిత - నాగము వోలెను
అలరెడు ముని వృ - ద్ధున కని జేడిటు ! 665
"పుత్రుని ముఖమును - జూచెడు భాగ్యము
బడయని నాపై - స్వామీ ! శాపము..
వరమయి భాసిం - చినది నిజమ్ముగ.
కట్టెల గాల్చియు - నగ్ని, కృషివలు
భూమిని పంట వ - లంతి జేయుగద ?! 666
"మీకిటు ద్రోహము - జేసిన క్రూరుడ
నాకు నిష్కృతిని - సెల విండనగ..
పుత్రునితో జను - దారకు, తనకును
కొఱవిని వెనువెం - టనె నిడుమనె ముని ! 667

అతని యానతి - నవనీ పాలుడు
దీరిచి నగరికి - మరలె గభీరుడు..
మనమున వినాశ - హేతువు శాపము
ఔర్వ ముదధి నటు - లేర్చుచు నుండగ ! 668

===*===

పుత్ర కామేష్టి : సర్గ - 10

దివిజుల యేలిక - మించి తేజమున
దశరథ విభు డీ - ధరణిని యేలగ..
గడచెను పదివే - లేండ్లు సుఖమ్ముగ
దేశము సుభిక్ష - మై విలసిల్లగ ! 669

పితౄణమ్మును - బాయు సాధనము
దుఃఖ తమమ్మును - దొలిచెడు జ్యోతియు..
నగు సంతతి తన - కెంతకు గల్గమి,
అవనీపతి కడు - నాతురు డాయెను ! 670

చిర కాలమ్మా - రాజు సంత తికి
ఎదురు చూచుచునె - గడిపె కష్టముగ..
మణులు పుట్టునని - తెలియని యప్పుడు,
మథనకు ముందుగ - కడలి మనమ్మటు ! 671

ఋష్య శృంగుడు - తేని సంతతికి
ప్రారం భించెను - పుత్ర ప్రసాదిని..
'కామేష్టి' ని కడు - ప్రసిద్ధ క్రతువును,
దయగల వాడై - దశరథ ప్రార్థన ! 672

విష్ణువును వేల్పులాశ్రయించుట

రావణ హింసితు - లైన దేవతలు
శ్రీహరి యందును - జేరిరి యప్పుడు..
గ్రీష్మ తాపమున - కడలిన పాంథులు
ఛాయా వృక్షము - జేరెడు చాయను ! 673

పాల సంద్రమును - వారలు జేరిన
తోడనె మేల్కొనె - తొలి దైవంబును..
వారలు వచ్చిన - పని ఫలసిద్ధిని
గాంచు టెరుంగును - కరుణా పూర్ణుడు ! 674

శేషా సనమున - జెలగ ఫణామణి
ప్రభలు ప్రఫుల్లము - లై విలసిల్లగ,
నభమున దేలెడు - నాభి తామరను
కొలువై సిరి తన - పాదము లొత్తగ.. 675

కదలిని మూల్గెడు - సిరులకు గుర్తౌ
కౌస్తుభ మురమున - కాంతుల నీనగ,
పారిజాత మిం - కొకటి బుట్టినన
శాఖల బోలిన - భూషణ బాహుల.. 676

దానవ కాంతల - గండ యుగళ మద
రాగము మ్రింగెడు - క్రూరా యుధములు,
సచేత నములై - చెంత వసించుచు
జయజయ ధ్వాన - ముల్కల విల సిల్లగ ! 677

వజ్ర వ్రణాంకుడు - సుర గారియు, గరు
డుండు వినీతుడు - సేవ లొనర్పగ,
యోగ నిద్ర తరు - వాత విశదమౌ
పావన దృక్కుల - ప్రసాదించు చును.. 678

సౌఖ శాయనికు - లై భృగ్వాదులు
స్తుతింప చిరు న - వ్వనుగ్ర హించుచు,
దర్శన మిచ్చిన - దనుజారిని గని
సాష్టాంగము గా - నెఱగిన సురలిటు
స్తుతింప దొడగిరి - అవ్యయు, నగమ్యు ! 679

విష్ణుస్తవము

"తొలితొలి జగమును - జేతువు నీవే !
ఆవల నొక్కొక - విశ్వము గూర్చుట,
ఆపయి త్రివిధ - మ్ముల మాయించుట,
నీవే యగు దే - కాత్మ ! నమస్సులు ! 680

"దివ మందుండియు - గురిసెడు నీరము
తొలి యొక టయ్యును - పలు సీమల పలు
రీతుల బొసగెడు - గతి గుణసంగతి..
అవికారుడ వీ - వవస్థ లందుదు ! 681

"ఏకంబగునీ - కుపాధు లెన్నియొ !
ఏవిధో పాధుల - నెయిది యవస్థల
బడయుదు, రాగా - దుల సంగతి కడు
వర్ణ ఘటితముగ - నొప్పు స్ఫటికమున ! 682

"ఇచ్ఛావహు డవు ! - అనిచ్ఛు డగుదువు !
మిత లోకుండవు - నమేయు డగుదువు..
వ్య క్తా వ్యక్తుడ - వజిత స్థితి వియు,
జిష్ణుండవు నగు - దేవ ! నమస్సులు ! 683

"హృదయ గతుండును - సన్నికృష్టుడును,
నిస్పృహుడవు సం - స్పృష్టవు నీవని..
తపసివి, దయాళు - వాది పురుషుడని,
అజరుడ వనఘుడ - వని నిన్నందురు ! 684

"సర్వము దెలియుదు - తెలియ వేరికిని !
ఆత్మ భవుండవు - నఖిల యోని వీ
వేలం బడకను - నేలుదు సర్వము ..!
ఎల్ల రూపములు - నేకము నీవే ! 685

"సామ సప్తకము - స్తుతియగు నీకును
సాగర సప్తక - మగు సుఖ శయ్యయు..
సప్త జిహ్వా నీ - వదనం బందురు,
సప్త లోక సం - శ్రయుడవు నీవే ! -- 686

"చతుర్వర్గ ఫల - సద్విజ్ఞానము
చతుర్యుగ స్థితి - కాల భేదమును,
చతుర్వర్ణమయి - ప్రకృతి సర్వము
చేయుదు నీవొక - డవె చతురాస్యా ! 687

"సాధన చేతను - నివృత్తి బడసిన
మనసున ముక్తిని - బొందుట కొఱకై..
జ్యోతిర్మయుడవు - నీవు కావునను
యోగులు హృత్ప - ద్మముల వెదకుదురు ! 688

"భవము లెఱుగవని - భవము లందు దని,
సుప్తుడ వని, జా - గరుడవు నీవని..
నిర్లిప్తారివని - నిస్పృహుండ వని
నిన్నందురు నిజ - మెవ్వ డెఱుగు నని ? .. 689

"ఘ్ను విషయముల - బడయగ, బొనరుప,
కఠిన తపమ్ముల - గావగ జనులను
ఉదాసీన గతి - చరింతు ప్రాణుల
దేవా ! చాలుదు - వన్నిటి కొకడవు ! 690

"ఆగ మమ్ములవి - యనేకమ్ములయి
సిద్ధి హేతువులు - వేర్వే రైనను..
సర్వ సరిత్తులు - సాగరమున వలె
చివరకు నిన్నే - చేరును దేవా ! 691

"చిత్తము సర్వము - చేర్చియు నీపై
చేత లవెల్లను - చెందును నీకని..
వీత రాగులు గ - వరలుదు రెవ్వరు
వారల ముక్తికి - గతివీ వగుదువు ! 692

"నీ మహి మమ్మయి - నేత్ర లబ్ధమగు
నీ పృథ్వియె మా - కంతు తెలియదే !
ఆప్త వాక్య మను - మాన ప్రమాణము
నను నిను దెలియుట - యెట్టులు దేవా ? 693

"రత్నా కరమున - రత్నరాశి యటు
రవి కిరణమ్ముల - రహస్య మట్లులు !
అగోచ రములౌ - నీ చరితమ్ముల
నెట్లు నుతించిన - నెక్కు డెట్టులగు ? 694

"అగమ్య మైనది - అందని దన్నది
ఏమున్నది నీ - కెచ్చట గాంచిన..
ఎక్కడ నీవెటు - జన్మించిన నది
లోకో పకృతి - కొఱకే నైనది ! 695

"నీమహి మమ్ముల - సన్నుతి జేసియు
వాక్కులు సాగక - విరమించుట యిట,
మా యసమర్థత - మా యజ్ఞానమె..
స్వామీ ! మీ గుణ - సర్వము గాదిది ! 696

అని యారీతిని - యథార్థ మహిమను
పలికి ప్రసన్నుని - జేయ నధోక్షజు
డాహరి, పరమే - ష్ఠియు, గని సురలను
కుశలం బడిగెను - గ్రుచ్చి దయానిధి ! 697

అకాల ప్రళయము - గుర్చిన యసురుల
యాగడములు తా - మార్తి దెల్పికొన..
తీర గిరీ గ - హ్వరముల మ్రోయగ
పరిక్షుభ పయోధి - రవ్వడై హరియనె ! 698

హరి అభయ మిచ్చుట

అనాది యగు కవి - ఆ నారాయణు
వాక్కులు వాగ్దే - వికి భూషలుగా..
రదన జ్యోత్స్న, పద - గంగ జనితమగు
పరితోషము ప్రభ - వింప బల్కె హరి ! .. 699

"మీ మహిమంబును - పరాక్ర మంబును
రాక్షస గతమౌ - టెల్ల - ఎఱుంగుదు !
దేహుల సత్వ, ర - జోగుణ ద్వితయము
తృతీయ మగు తమ - మందు గలిసి నటు ! 700

"తెలియక చేసిన - పాపము సుజనుల
మనము దహించెడు - విధమున నిప్పుడు
మూడు లోకములు - రాక్షస పీడను
క్రుగ్గుచు నుండుట - మరి నే నెఱుగని ?.. 701

"పని బడినప్పుడు - ప్రవర్తింతు నే
వాసవ ప్రార్థన - లను పని బూనను..
అనలుని కెప్పుడు - ననిలుడు స్వయముగ
చేయుబూను గద - సారథ్యమ్మును ?.. 702

"నా ఖడ్గమ్మున - కెఱగా కున్నది
దశమమ్మగు నా - దశాస్యు శిరమది !
నిక్కమ్ముగ నా - చక్రమ్మున కది
భాగముగా నియ - మింపగ బడినటు !.. 703

"విరించి యొసగిన - వరమును దలచియు
ఆ క్రూరాత్ముని - యారో హాణమును
ఓర్చితి నెంతయు - నోటున బుచ్చక,
అహా తలకెక్కిన - చందన తరువటు ! 704

"తపమున దృప్తుని - జేసిన ధాతను
వేడెను గద నా - గర్వి దానవుడు..
మానవ గణమును - గణింప కింతయు
దేవ గణము చే - మరణము వలదని ! 705

"దశరథ తనయుడ - నై జనియింతును,
కదనము నందున - కడింది మగడై
పూజకు తామర - పూలు గోసినటు,
దనుజుని తలలను - దునుముదు శరముల ! 706

"యజ్ఞము లందున - నగ్నిని వ్రేల్చిన
హవిస్సు లచిరం - బున మీ కబ్బును..
నడుమను మ్రింగెడు - నక్తం చరులను
చేరదు హవ్యము - మీకే చేరును ! 707

"వైమానికు లిక - విడతురు భయముల
పుష్పక దర్శన - మాత్రన మబ్బుల
దాగెడు దివిజుల - జంటలు భయమును,
సిగ్గును విడచియు - స్వేచ్ఛ చరింతురు ! 708

"శాప హతుండగు - పౌలస్త్యునిచే
కొప్పులు బట్టుక - నీడ్వగ బడియును,
ఒప్పు చెడక బం - ధితలౌ కాంతల
వేణీ బంధము - లను విప్పుండిక ! 709

అను వాగమృత - వృష్టిని దడిసిన
సుర సస్యమ్ములు - రావణా వగ్రహ
బాధ బాసి కను - కృష్ణ మేఘమది
లోక కీర్తినై - లోగొన దుఃఖము ! 710

దేవ కార్యమున - కై శ్రీహరియును
తరలగ సురలును - నిజాంశ ములతో..
హరి కనుయాయులు - గా జనిరప్పుడు
నిరులు తరువులను - వీడని యట్టులు ! 711

<u>యజ్ఞ ఫలము</u>

ఋత్విజు లట కా - మేష్టి ముగింపగ
అనాది పురుషుం - డగ్ని సముద్భవు
డభ్యు త్థానము - నందె, కలశమును
పాయసాన్న సం - యుతమును గొనివెస ! 712

ప్రాజా పత్యు ప - పన్న మన్న మది !
ప్రభుడు గ్రహించెను - పరమ ప్రీతిని..
పయోధి జనితం - బగు పీయూషము
నా యమరేంద్రుం - డర్థిత గొనినటు ! 713

జనన్య దుర్లభ - మైన గుణమ్ముల
అలరెడు తేనిని - యలవియె పొగడగ !
ముల్లో కంబుల - బుట్టించెడు వా
డాతని వలనను - బుట్ట దలంపగ ! 714

వైష్ణవ తేజం - బగు పాయసమును
సతు లిర్వుర కత - డొసగె సమమ్ముగ..
భానుడు బాలా - తపమును, దివికిని
భూమికి సమముగ - పంచిన యట్టుల ! 715

పెద్దగు కావున - కౌసల్యకు నిడె
ప్రణ యాధిక్యత - కైక కొసంగెను..
సు[illegible]త్ర నారల - వలన భాగములు
స్వీ[illegible]గా - గోరెను తేడును ! 716

భూపతులకు పతి - బహుజ్ఞుడగు నా
అజాత్మజుని సతు - లుచితజ్ఞులు బో..
ఆత్మ భాగముల - నిర్వురు వెలి సగ
మొసగిరి సుమిత్ర - కుచిత స్నేహమున ! 717

వారి కూరిమికి - నెఱపె కృతజ్ఞత
సరస రాగ సం - స్పృక్త సుమిత్రయు..
ద్విరద గంధ మద - రేఖల ముదితము
లైన ద్విరదే షాం - గనల చందమున ! 718

రాణులు అంతర్వత్నులగుట

ప్రజాభ్యు దయముకు - రాణులు ముప్వురు
తాల్చిరి గర్భము - దేవాం శమ్మును..
అమ్మయి గర్భము - నమృత నామక
సౌర నాడులవి - దాల్చు చందమున ! 719

సత్త్వ లక్షణము - లవి పెనుపొందగ
సతీ లలామలు - పాండుర దేహాలు..
సుఫలాం తర్గత - సస్య లక్ష్ములన
సురుచిర శోభల - బరగిరి నిండుగ ! 720

శంఖ చక్రములు - శార్ఙ్గగదా జల
జాంకి తాంగు లగు - వామను లెందరో..
రక్షిం చెడునొక - యుజ్జ్వల రూపము
వరుసగ వారలు - గనిరి స్వప్నముల ! 721

రెక్కల కాంతులు - దిక్కుల బర్వగ
రయమున నంబుద - ములు వెంబడి బడ..
గగనము నంజను - గరుడుని మీదను
కనుగొని రందరు - నాత్మ రూపమును ! 722

వరుని కౌస్తుభము - వ్రేల వక్షమున
కేలను దామర - పీవన దాల్చియు..
కేళి జనింపగ - విలాస గరిమను
'కమల' కొలువ గని - రా రూపమ్మును ! 723

సుర గంగను సు - స్నాన మొనర్చిన
సప్తర్షులు, కడు - బ్రహ్మ వాదులును..
వేద మంత్రముల - భక్తి పఠించుచు
సేవలు చేయుచు - నుండుట గాంచిరి ! 724

స్వప్న వృత్తమును - సతులు దెల్పగను
విన్న విభుం డ - త్యంత ప్రీతిగని..
ఆత్మ దలంచెను - నత్యున్న తుడుగ
అఖిలోన్నతు డిక - నాత్మజు డౌనని ! 725

రాణుల గర్భము - లందున నా హరి
ఆత్మ విభక్తుం - డయి విలసిల్లెను..
అనిల చలిత జల - సందో హమ్మున
అనంత శశిబిం - బములు తోచునటు ! 726

శ్రీరామావతరము

పార్థి వోత్తము - పట్ట మహిషికి
నంత కానుపు - వేళ యగుడును..
'రాత్రి' జ్యోతి - ర్గ తను గన్నటు
కనియె కొమరుని - తమో హారిని ! 727

లోక శ్రేయము - గూర్చు సంజ్ఞను
లోక మం దఖి - రామ మూర్తికి..
ప్రథమ సుతునకు - నొసగె తండ్రియు
ప్రేమ తో 'శ్రీరాము' - డను చును ! 728

వంశ దీప్తియు - నస దృశంబగు
తేజమున వెలు - గొందు శిశువు, ప్ర
సూతి గృహమున - నుండ నటునిటు
వెల్గు దివ్వెలు - బోయె వెలవెల ! 729

రాము తోడను - శయ్య నుండిన
నా కృశోదరి - తల్లి యొప్పెను..
పూజ కొసగిన - పంక జముతో
పులిన లీనగు - శరద్గంగన ! 730

అంత కైకయు - గనియె భరతుని
అన్న బోలిన - వాని వినయుని,
అతడు తల్లికి - సంపదల కును
అన్ని విధముల - వన్నె తెచ్చెను ! 731

అవల లక్ష్మణు - నల శత్రుఘ్నుని
గనెను కవలల - సతి సుమిత్రయు..
సుప్ర బోధము - సరగ వినయము
గనిన ప్రాఖ్య - స్తమ్ము విద్యటు ! 732

దోష రహిత - మ్మాయె పుడమియు
సకల సద్గుణ - సంశ్ర యమ్మాయి..
భువికి పురుషో - త్తముని వెంటను
స్వర్గ మేదిగి - వచ్చినది యన ! 733

నాల్గు మూర్తుల - హరి జనింపగ
నల్గురా ది - క్పాలకుల సతు
లాశ నిట్టూ - ర్చిరో యనంగను,
అనిలములు, విర - జములు వీచెను ! 734

అసుర పీడల - నణగి తేజము
వెలుగు నగ్నులు - వీడి వ్యథలను..
రామ సోదరు - లుదయ మందిన
సమయమున రా - జిల్లె శోభల ! 735

అవని పైబడి - నశ్రు జలములు
అసుర లక్ష్మి - శోక ఫలములు..
పంక్తి కంఠుని - మకుట మణులవి
పుడమి రాలిన - వైన మెప్పుగ ! 736

శత్రు హంతుడు - జేసి నగరిని
ఉత్స వోచిత - మైన వాద్యము
లొప్పు బరగక - మున్నె దివమున,
మ్రోసె దివిజుల - దుందుభులు కడు ! 737

భూమి కల్పక - మౌచు వరలగ
కురిసె వృష్టియు - స్వామి పుట్టుట..
భావి శుభములు - గురియు శకునము
బాగుగా ప్రా - రంభ మాయెను ! 738

తండ్రి కానం - దమును గూర్చుచు
నెదుగు సుతులతి - వినయ సంపద
వెల్గి రనలము - హవ్య సంగతి
విస్తృతో జ్జ్వల - మైన యట్టుల ! 739

అను గుణమ్ముగ - నన్న దమ్ములు
అలరి యలరిం - చెదరు పెద్దల..
పౌర వనమును - ఋతు చయమ్మది
కలసి వేడుక - గొలుపు రీతిని ! 740

భ్రాతృ భవము - ఒక్క టయ్యెను
రామ లక్ష్మణు - లొక్క జంటగ..
భరత శత్రు - ఘ్నులును నొకటిగ
బరగ ప్రణయము - విరిసె నిండుగ ! 741

జంట జంటగ - నున్న వారల
నంటు స్నేహా - మ్మెడప దేదియు..
కడలి, చంద్రులు - కీలి, కరువలి
గలిసినటు చెలు - వొందు చుందురు ! 742

ఆశ్ర యింపగ - దగిన వారయి
అమిత తేజము - నంది ప్రియులయి..
ప్రజల మనసుల - కెక్కి రందరు
ఎండతుది కరి - మబ్బు లట్టుల ! 743

ధరా ధీశని - సంతు విడివిడి
నొప్పు పురుషా - ర్థములు నాల్గన..
ధరణి ధర్మము - కామ మర్థము
రూపు గొనినటు - వరల పుత్రులు ! 744

ప్రీతి నల్వురు - సుతులు తండ్రిని
కొల్చి 'గుణములు' - కూర్మి బడసిరి..
నాల్గు పొగర - ములును నిజ ర
త్నముల ప్రభువును - గొల్చు రీతిని ! 745

బలము శక్తియు - నీతి కరణము
లందు వెన్నుని - బోలె తేడును..
అతని సుతులతి - శక్తి యుక్తులు
కల్గుటను, వి - ష్ణ్వంశ జనితులు ! 746

* * *

కౌశికుని ఆగమనము: సర్గ - 11

అంతట నొకనా - డధ్వర విఘ్నము
లను బాపుటకై - రాముని తనతో
పంపగ దశరథు - గోరె కౌశికుడు..
వయసు గణింతురె ? - తేజస్వులయెడ ! 747

అపు రూపమ్ముగ - గన్న యాత్మజుని
అనుజుడు లక్ష్మణు - తో నర్పించెను..
అవనీ విభునకు - అది సహజము గద
రాఘవు లర్థుల - వ్యర్థుల జేయరు ! 748

బాలురు వెడలుదు - రనిపుర వీథుల
బాగుచేయ విభు - డనిపిన తోడనె..
పైపై మబ్బులు - పర్వగ, హితమగు
పవనము లొలసెను - పూలవాసనల ! 749

తండ్రియాన తల - దాల్చిన తనయులు
ధనుర్ధరులు వన - గాములు వినయులు..
రామ లక్ష్మణులు - పితృ పాదముల
వ్రాల, తండ్రి కను - లార్ద్రము లాయెను ! 750

తండ్రి కనుల తడి - జూచి చలించియు
తరలిరి ముని వెను - వెంట సోదరులు..
పురజనముల నను - రాగ దృష్టులవి
తోరణ మాలిక - లయి పెనుపొందగ ! 751

'రాముని' లక్ష్మణ - మాత్ర సహాయుని
కొనిచన కౌశికు - డతని రక్షణకు..
సేనకు బదులుగ - దీవన ననిపెను
దశరథ భూవిభు - డది చాలును గద ?! 752

అనుజు లిర్వురును - నటుపై తల్లుల
కెఱిగి కౌశికిని - వెంటను బోవుచు..
శోభిత మూర్తులు - చూడగ నొప్పిరి
దినకరా నుగత - మధు మాసములన ! 753

రామలక్ష్మణుల నడకలు

చిన్న తనమ్మున - చెలువు రహింపగ
చిలిపిగ బాహువు - లూపుచు నడచెడు
సోదరు లొప్పిరి - వాన కాలమున
ఉధృత మగు నదు - 'లుద్య ద్భిద్య' లన ! 754

అడవి మార్గమున - నంతగ నడచియు
ఆటల తల్లుల - చెంగట మసలిన
రీతిని సోదరు - లలసట దెలియరు,
సంయమి 'బలాతి - బల' మంత్రమునను ! 755

తండ్రికి హితమును - గోరు పురాతన
ముని కౌశికుడును - పూర్వ గాథలను
చెప్పుచు ముందున - నడచుచు నుండగ,
కాలి నడల శ్రమ - గానరు కొమరులు ! 756

విరులు రేణువుల, - విసరుచు గాలులు..
ఎండల గొడుగులు - గా మేఘమ్ములు..!
స్వాదు జలమ్ముల - సరో వరమ్ములు
కొలిచె కుమారుల - మార్గము వెంబడి ! 757

వారల గాంచిన - తపస్వి జనులకు
తామర సంగత - మధుర జలమ్ములు..
శ్రమాప నోదము - లగు తరు ఛాయలు
మునుపటి వలె మో - దమ్మును గూర్చవు ! 758

ఇన వంశోత్తము - డాత్త కార్ముకుడు
అలికాక్షుని నే - త్రాగ్నిని మడిసిన..
కామభూమి జరి - యించె మరుండన !
'కృతము` గాని దగు - 'హేతు` గాత్రమున ! 759

తపో వనమ్మును - ధ్వంసము జేసిన
సుకేతు సుత వృ - త్తాంతము సాంతము..
తెలుపగ శాపా - దికము కౌశికుడు,
ధనువుల నెక్కిడి - రప్పుడె కొమరులు ! 760

వారల గుణరవ - మంటియు మింటను
తాటక తోచెను - చీకటి ముద్దగ..
పుత్తెల దండలు - గదలగ, బెగ్గురు
పక్షులు గల - కటి మబ్బన ! 761

దారిని తరువులు - రయమున నెగురంగ
కళేబ రమ్ముల - ఖండ వస్త్రముల..
వల్లకాటి సుడి - గాలన వచ్చెడు
నాకృతి గనె శ్రీ - రాముడు సరభస ! 762

అరచుచు రక్కసి - భయంక రమ్ముగ
మొల నూలనగా - వ్రేలగ ప్రేవులు !
బాహువెత్తి పై - బడబోవుడు, స్త్రీ
వధా విముఖుడును - విడిచె శరమ్మును ! 763

రామ బాణమున - వ్రచ్చిన రక్కసి
యురము శిలా ఘన - కర్కశ వివరము,
దుర్గమ మగు రా - కాసి లోకమున
కాలుడు చొరనగు - వాకిలి యనజనె ! 764

సుకేతు సుత భీ - కరముగ గూలిన
గిరి తరు యుతమగు - గహన భూమితో..
గజశ్వేత దశ - కంఠుని సిరియును
అల్లల నాడెను - కల్లో లమ్మయి ! 765

రామ మన్మథుని - దుర్భర శరమది
ఎడదను గాడిన - వెడలె నిశాచరి..
రక్త చందనా - లంకృత వక్షగ
రయమున జీవే - శాల యమ్మునకు ! 766

తాటకాంత కుని - మెచ్చి కౌశికుడు
నైర్భ తఘ్నమగు - నస్త్ర మొసంగెను..
కాష్ఠ దహన యో - గ్యమ్ము తేజమును
సూర్య కాంతమున - కొసగు సూర్యునటు ! 767

అటుపై మునిచే - మును విన్నది యగు
వామన వనమును - రాముడు చేరగ..
పూర్వ భవమ్ముల - వివర మన్వేష్టము
గాగ మనమ్మొక - విధమై యొప్పెను ! 768

ఆత్మ తపోవన - మా ముని చొరగనె
ఆతని శిష్యులు - ఆహ్వానించిరి..
కిసల యాంజలుల - నిలచె వృక్షములు,
దర్శ నోత్సుకత - లేళ్ళేదు రాయెను ! 769

యాగ రక్షణము

అటుపై యజ్ఞము - చేపట్టిన ముని
కర్థి రాఘవులు - విఘ్నము బొరయక..
కాచిరి, చీకటి - లోకము గప్పగ
రవి, శశి నిజతే - జముల గాచునటు ! 770

సాగగ సవనము - వేదిక నొలికెను
మోదుగు పూలన - రుధిర బిందువులు !
హోమ సవరణలు - వ్యర్థము కాగా,
భీతిని వడకిరి - ఋత్విజు లెల్లరు ! 771

అంతట రాముడు - రాక్షస బలముల
ఇర్వురి నేతల - గొట్టగ బూనెను..
ఉరగాంతకు డెటు - వాన పాములను
గైకొన దట్టుల - గాంచడు పెఱలను ! 772

రాముడు అనిలా - స్త్రమ్మును విడువగ
తాటకాత్మజుడు - ఎండు టాకువలె
కూలె, మహత్తర - శైల సమాంగుడు..
అమేయ బల సా - హసుడు భీకరుడు ! 773

మరియొక డగు మా - యావి సుబాహుడు
రాముని కొకింత - దొరుకక దాగెను..
అస్త్ర విశారదు - డర్ధ చంద్రమున
నాతని, ఖండితు - వినరె సుదూరము ! 774

యజ్ఞ ఘాతకుల - గూల్చిన శూరుల
నెల్లరు బొగడుచు - చేసిరి జన్నము..
మౌన వ్రతుడు ముని - అవబృథ మొనరిచి
సుతుల స్పృశించుచు - విడె నాశీస్సులు ! 775

<u>మిథిలా ప్రయాణము</u>

మిథిలా నాథుని - యాహ్వా నమ్మున
యజ్ఞ సమాప్తిని - యతీంద్రు డరుగుచు
ధనుర్ధరుల ను - త్సాహుల దశరథ
తనయుల గొనిచనె - తనతో మిథిలకు ! 776

దారిని బడి జడ - దారి వెంట నని
వారలు సంధ్యా - సమయ మ్మునకును..
చేరిరి గౌతమ - వనము సుందరము,
వాసవ కృత దో - షమునకు సాక్ష్యము ! 777

సుదీర్ఘ కాలము - శిలగా బరగిన
గౌతమ పత్నియు - గొనె నట యాకృతి..
పాప హరంబగు - పాద ధూళిబడి !
రాముని మహిమల - నేమన వచ్చును ! 778

కౌశిక ముని రా - ఘవుల దెచ్చెనని
జనకు డర్ఘ్యమును - గొని యెదురేగియు..
అర్థ కామముల - గూడిన ధర్మువు
బోలిన మువ్వురు - మూర్తుల గాంచెను ! 779

ముని కిరువంకల - ముగ్ధ కుమారులు
నడువగ విదేహా - పురీ జనమ్ములు..
కన్నుల గ్రోలుచు - తలచిరి మనముల
పునర్వసులె దిగి - రీ పుడమికి యని ! 780

శివ ధనుర్భంగము

కౌశికుడు కా - లజ్ఞు డప్పుడు
జనకునకు విని - పించె రాముని
చాప దర్శన - కౌతు కమ్మును,
స్వీయ శిష్యుని - సిద్ధ ఫలమును ! 781

కీర్తి కరమౌ - కులము గన్న ను
కీర్తి మధురా - కృతిని గాంచియు..
వంచరాని ధ - నుస్సు నెంచియు
వగచె విభుడు వి - వాహఫణ విధి ! 782

కాన జనకుడు - కౌశికున కనె
'స్వామి ! మదగజ - మేది చేయగ
జాల దట్టిది - గున్న యేన్గున
కీయ నా మన - సొప్ప కున్నది ! 783

ధన్వులగు రా - జన్య లెందరొ
వచ్చి యవమతి - నంది, స్వీయ కి
ణాంక భుజముల - వ్యర్థ శ్రమముల
దిట్టు కొనుచును - పోయి నారలు !' 784

అనగ మునియనె - 'మాట లెందుకు ?
అలఘు గిరిపై - అశని చాడ్పున
ఇప్పుడీ కోమ - రుండు ధనువున
స్వీయ సారము - జూప జూతువు !' 785

ఆప్త వచనము - గాన నమ్మెను
అవని పతియును - రాము శక్తిని..
అగ్ని త్రిదశా - ధీన మహిమము
దాహ లోహము - నందు గవినటు ! 786

పార్శ్వ చరులను - బనిచె తేడును
పూజ్య శివ కా - ర్ముకము దేరగ..
కనక కాంతుల - మేఘు పంక్తుల
పంచు మఘువుని - వోలె నప్పుడు ! 787

శివుడు యజ్ఞ మృ - గంబు వెంటను
దేని గొనిచనె - దాని, సుష్ఠం
బైన ఫణిరా - జనగ దోచెడు
దాని, లీలగ - నెత్తె రాముడు ! 788

సభ్యు లెల్లరు - నబ్బు రంపడి
తెప్ప లార్పక - జూచు చుండగ..
శైల సారం - బైన ధనువును
వంచె విరి వి - ల్లును మరుండటు ! 789

నారి నింకను - లాగ రాముడు
భూరి రవమున - విరిగె విల్లును..
క్షా త్ర తేజము - మరల ప్రబలిన
జాడ భార్గవు - డెఱుగ నోయన ! 790

శివ శరాసన - స్పృష్ట రూపము
వీర్య శుల్కము - వెలయ జనకుడు..
పొగడి రామున - కిచ్చె సీతను
అయోనిజ యజ - నావనీ జను ! 791

సత్య సంధుడు - జనకు దప్పడె
తనువు దాల్చిన - లక్ష్మి సీతను..
అగ్ని సాక్షిక - మట్లు రాముని
కొసగ ముని తే - జమ్ము నెదుటను ! 792

సీతా కల్యాణము

అటుపై విదేహ - ప్రభుడు కోసలుని
కడకు పురోహితు - నని పె దెలుప నిటు..
'మీ విమలాన్వయ - మున నిమి వంశము
నేకొన మానుత - గొనుము కోడలుగ !` 793

తగు వియ్యముకై - తలచుచు నుండగ
దశరథు కడకా - బాపడు వచ్చెను..
కల్పక ఫలమన - నప్పటి కప్పడె
కాంక్షలు పక్వము - లగు సుకృతులకు ! 794

శుభ వార్తను గొని - తెచ్చిన విప్రుని
సమాదరించియు - సందేశము విని..
ఇంద్ర సఖుడు సనె - నిన రశ్మిని నిజ
చమూ ధూళులవి - చెలగి గ్రసింపగ ! 795

సేనలు మిథిలను - చేరి బహిర్వని
విడిసి వృక్ష సం - పీడన జేసిన..
సహించె పురమును - ప్రీతి రోధమతి
ప్రియుని దీర్ఘ కరి - నోప భోగముటు ! 796

ఇంద్ర, వరుణ నిభు - లైన నరేంద్రులు
ప్రాక్తన పుణ్యవి - శిష్ఠ గరిష్ఠులు..
ఇర్వురు నొక్కట - జేరి సుతాసుతు
వివాహ విధుల నొ - నర్చి రర్థముగ ! 797

నరేంద్ర సూనులు - నల్వురు వధువుల
గూడుటచే భా - సించిరి చూడగ..
ఫలో పేతములు - ప్రసిద్ధమ్ములగు
సామ, దాన, భే - దమును, దండ, మటు ! 798

నృపాలు కన్యలు - నృపాల సుతులును,
కృతార్థులై రొక - రొకరి గూడుటను..
పవనుడు ప్రత్యయ - ప్రకృతి గలసిన
యట్టుల వారల - యొద్దిక యమరెను ! 799

పుత్ర వత్సలుడు - దశరథు డచ్చటె
నల్వుర వివాహ - ములు వేడుకగా..
జరిపి మరలె మూ - న్నాళ్ల పిదప నిజ
రాజధాని కివి - వీడ్కొని జనకుని ! 800

పరశు రామ సమాగమము

దారిబోవు ధర - ణీపతి సేనల
నెదరు గాలులవి - కాటియ పెట్టెను..
ధ్వజములు విట్టటు - చెదర, ప్రవాహము
గట్టుల విలయము - గూర్చెడు విధమున ! 801

దినమణి మింటను - కానబడియె కడు
పరివేషమ్మున - బద్ధుడైన గతి..
గరుడుడు భిన్నమొ - నర్పగ శిరమును
పన్నగ మణి కా - యమున వెల్గునటు ! 802

శీర్ణ విహంగము - పక్ష కుంతలలు
సాంధ్య మేఘ నవ - శోణ వస్త్రిలును..
ఆశా కాంతలు - రజస్వలలు వలె
కనగా రప్పుడు - కడు నిస్పృహాలయి ! 803

పశ్చిమ దిక్కున - బంగెడు నక్కలు
మిక్కిలి రానము - జేసె భార్గవుని..
క్షత్రియ రక్తము - చేత పైతృకము
చేయువాని, త్రే - రేచు చందమున ! 804

ఆ క్షణమందున - నపూర్వ తేజము
సేన ముందు వెలు - గొందుచు దోపగ..
కన్నులు నులుముకు - గాంచి రెల్లరును
కడు తడవున కది - పురు షాకృతి యని ! 805

జనకు నంశమున - జందెము దాలిచి,
జనని యంశమున - ధనువు ధరించియు..
ఆత దొప్పె శశి - గూడిన రవియన..!
త్రాచు పెనంగిన - చందన తరువన ! 806

తండ్రి యాన మును - నడలెడు తల్లిని
గొంకు లేక స్థితి - భంగము నాకను..
తల తెగవ్రేసిన - వాడు, గెల్చెమును
దయారసము, తరు - వాత మహీస్థలి ! 807

కుడి చెవి నక్షా - వళి వ్యాజంబున
నాతడు నిరువది - యొక మారులు మును..
జంపిన క్షత్రియ - నామావళి క్రో
డించిన వాడన - దాలిచె మాలిక ! 808

తండ్రి చంపబడ - దాల్చిన క్రోధము
తోడ క్షత్రసం - తతి సమయింపగ..
వ్రతుడా భార్గవు - గాంచి తేడు నిజ
వృద్ధత దలచియు - వగచె సుతులకయి ! 809

కొమరుని యందును - క్రూర శత్రువున
సమముగ నొప్పెడు - రామనామ మది..
రహించె తనికి - ప్రియము భయంబయి
సర్ప రత్నముల - రత్నము పోలిక ! 810

అర్ఘ్యమ్మున న - ర్ఘ్యమ్మ దెల్పు, ఘను
కావున రాముని - భార్గవ రాముడు..
కాంచెను క్షత్రియ - దగ్ధార్చిషమున..
దురంత భీకర - దృ క్చాలనమున ! 811

బెడిదపు విల్లది - పిడికిట బిగియగ
అంగుళు లందున - నమ్ము త్రుళ్లి పడ..
భార్గవ రాముడు - నిర్భయాత్ము డగు
రఘు రామునితో - పలికెను యిట్టుల ! 812

"నా కపకారము - జేసిన క్షత్రియ
జాతి నడంచియు - శాంతి వహించితి..
సుప్తోరగమును - దండము నడచిన
తీరున నీవి - క్రమమున రోషుడ ! 813

"భూవరు లెవ్వరు - వంచని శరమును
విఱిచి నాడవను - వార్త తఱిమెనను..
వచ్చితి నాదగు - వీర్య శృంగమునె
వుచ్చిన భావన - కలుగగ నామది ! 814

"మునుపు రాముడన - నన్నే చెందెను
నేడా శబ్దము - వినంగ సిగ్గగు..
ఉదయ భావమున - నదినను జెందగ
విస్తృతోజ్వలం - బయి విను బెనిచెను ! 815

"అకుంఠి తాస్త్రము - దాల్చిన నాకిల
ఇర్వురు శత్రులు - సమాప చారులు..
ధేను హర్త మును - కార్త వీర్యుడును,
నా కీర్తిని గొన - బూనిన నీవును ! 816

"క్షత్రియ జాతిని - అణచియు, నజితుని
నిను గని నా మన - సూరట గాంచదు..
జ్వలనము సాగర - జలమున మాత్రమె
చాలదు తృణమును - గూడ మాడ్చవలె ! 817

"నీ వట విఱిచిన - హర శరాసనము
హరుచే మున్నే - చేవ దరిగినది..
నదీ తీరమున - గుదు రెడలిన దగు
వృక్షము గూల్పదె - పిల్ల తెమ్మె రయు ! 818

"ఈ నా ధనువును - నెక్కిడి చక్కగ
అమ్మును దొడుగగ - జాలితి వేనియు..
బలమున నాతో - సముడని యెంతును,
పోరును విరమిం - తును నోటమిగొని ! 819

"నిప్పులు చెరిగెడు - కుఠారమును గని
నీకు భయమ్మను - మానము గలిగిన..
ఊరక నారిని - లాగి కఱకు దన
మబ్బిన చేతుల - నభయము వేడుము ! 820

భయం కరుండగు - భార్గవు డిట్లన
సుందర దరహా - సాంకుర మధరము
ఇంచుక చలింప - రాఘవు డూరక
ధనువు గ్రహించెను - తగు నుత్తరముగ ! 821

పూర్వము తనదే - నైన ధనువు గొని
అలరెను రాముడు - ప్రియ దర్శనుడై..
కార్మొయి లొక్కటి - హరి విల్లొప్పగ
గగన పథమ్మున - గననగు హరువున ! 822

ధను రగ్రమ్మును - ధరణిని గ్రుచ్చియు
నారిని గూర్చెను - కొప్పున రాముడు..
ప్రభా విహీనుం - డగుచు భార్గవుడు
ధారా కాష్ఠ మన - దోచెను దీనత ! 823

వృద్ధి, హీనులగు - భాసుర మూర్తుల
అభిముఖులను జను - లవలో కించిరి..
రాఘవ, భార్గవ - రాములు పున్నమి
సంధ్యను శశి సూ - ర్యుల వలె బరగగ ! 824

తన్నెదిరింపగ - వచ్చిన భార్గవు
డమోఘు మాత్మ శ - రాసన మొసగియు
జడుడై యుండగ - జాలి దలంచిన
రాఘవు డిటులనె - జనములు మెచ్చగ ! 825

"విప్రుడ వౌటను - గొట్టను నిన్నిట
నీయుపకార మ - దెట్టిది యైనను..
ఏమి పెడుమందువు - నా యీ శరమును
నీదౌ స్వర్గము ? - పాప లోకమున ? 826

అనగా ఋషి యనె - 'అనఘా ! యెరుగుదు
ఆది పురుషు డీ - వని రూపము గని..
ఈ ధారుణిపై - నేను వైష్ణవము
కష్టాస గోరియె - కోపము గూర్చితి ! 827

"పిత్రరి వర్గము - గూల్చితి, భూమిని
ససాగరమ్మును - దానము జేసితి..
పరమేష్ఠివి నీ - వను గ్రహించిన
పరాజయమె నా - కగు నతిభాగ్యము ! 828

"ఉదారమతి వీ - వొసగుము నాకును
పుణ్య తీర్థగతి - బోయెడు మోదము..
స్వర్గము దుర్గమ - మైన సంతసమె
భోగ విముఖుడగు - నాకెందుల కది ? 829

అనగ దాశరథి - అమోఘ శరమును
ముక్త మొనర్చెను - ప్రాఙ్ముఖమ్ముగను..
దానను భార్గవ - రాముకు స్వర్గము
నిరర్గళమ్మగు - మార్గము నెరపెను ! 830

అటుపై రాముడు - భార్గవు పదముల
నంటి క్షమింపగ - గోరె వినయముగ..
శక్తు డెదిరి తన - శక్తిని గెలిచియు
వినమ్రు డగుటది - యశమ్మె గూర్చును ! 831

సాత్వక మగు రా - జసమును మానిచి
సైత్విక మగు శాం - తమ్మును గూర్చితి..
సకల కార్యముల - నవిఘ్నమగు నని
రామ లక్ష్మణుల - వీడె భార్గవుడు ! 832

అంగదు సన, సుతు - కవుంగ లించెను
పున రుద్భవు డని - యెంచిన జేడును..
దవాగ్ని జిక్కిన - తరువును మేఘము
తడిపి కాచినటు - తనిసెను తానట ! 833

అటుపై కతిపయ - దినముల కాతడు
పరివారముతో - నయోధ్య జేరగ..
సీతను గన పుర - కాంతలు మూగిరి
సౌధ జాలముల - లాలిత నయనలు ! 834

* * *

తనివి దీరగ - విషయ సుఖముల
ననుభ వించియు - చరమ దశలో..
వరలె తేడును - వేగు దివ్వెగ,
పరమ నిర్వా - ణముకు చెంతగ ! 835

ఫలిత కేశము - లనెడు మిషతో
రాజు చెవికడ - చేరి జరయును..
చెప్పె రాజ్యము - రాము కిమ్మని
రాణి కైకకు - జంకు చున్నటు ! 836

పుర జనమ్ములు - మెచ్చు రాముడు
రాజ్యమున కభి - షిక్తుడగు నను
వార్త ప్రజలకు - ప్రీతి గూర్చెను
వారి ధారల - పొంగు వనమటు ! 837

కాని యభిషే - కోప కరణము
లెల్ల క్షణమున - జెల్లె, తేనిని
కైక క్రూరం - బైన కోర్కెలు
శోకమున ముం - చెత్తి నందున ! 838

నీరు దూరగ - బొరియ గ్రక్కిన
సర్ప ద్వితయము - బోలె కైకయు..
అలక దీర్పగ - జూచు తేనికి
ముందు గ్రక్కెను - పూర్వ వరములు ! 839

ఒక్క వరమున - రాము డడవికి
పోవు పదునా - ళ్లేండ్లు, రెంటను
కొడుకు రాజగు - ననుచు ప్రియపడె
పడతి, భర్తయు - పోవు లెరుగదు ! 840

తండ్రి ధారుణి - నివ్వ జూవగ
రామ చంద్రుడు - చారు ముఖమున
విచారమ్మొకి - యింత దోపగ
బాష్ప నేత్రుం - డౌచు మొగ్గెను ! 841

వెంటనే యటు - పిమ్మ టొసగిన
యాన, కానకు - నేగ వలయుట..
గూడ ప్రియముగ - స్వీకరించెను,
అతడు సుచరిత - కాలవాలము ! 842

మంగ ళార్థము - పట్టు వస్త్రము,
వనము కేగగ - వల్కలమ్మును..
కట్టినను ముఖ - రాగ మొకటిగ
నొప్పు రాఘవు - చూడ చోద్యము ! 843

<u>శ్రీ రామ</u> <u>వనవాసము</u>

తండ్రి సత్యము - చెల్ల నివ్వగ
తనయుడగు శ్రీ - రామ చంద్రుడు..
సీతతో ల - క్ష్మణుని తోడను
దండ కాటవి - జొరె ప్రశస్తిగ ! 845

ఆర్తి ముంచగ - పుత్ర విరహము
అప్పుడా రా - జునకు శాపము..
స్మృతికి రా తన - పాప కర్మము
దీర్ప సమయం - బంచు నెంచెను ! 846

దశరథుం డటు - దేహ త్యాగము
చేయ, నగరిని - కొమరు లేయను
లేమి, రాజ్యము - పరుల పాలగు
నంచు వెరచిరి - ఆప్త సచివులు ! 847

ఎటులో దుఃఖము - మ్రింగికొని తా
మేగి భరతుడు - మేన మామల
వీట నుండిన - వాని దెచ్చిరి,
కాల గతి నే - మనగ వచ్చును ? 848

తండ్రి బోయిన - కారణము విని,
కైక తనయుడు - కన్న తల్లినె..
కాదు, చూడగ - విముఖు డాయెను
రాజ్య లక్ష్మిని - గూడ నెంతయు ! 849

అన్న వెడలిన - దారి వెంటనె
తరలె భరతుడు - సేన తోడను..
కనుల నీరో - డ్చుచును మునులను
అన్న యునికిని - యడుగు చేగెను ! 850

అట్లు చనిచని - చిత్ర కూటము
నందు నగ్రజు - గలిసి జనకుని
మరణ వార్తను - దెలిపి, తాకని
'రాజ్య రమ' చే - పట్ట వేడెను ! 851

అన్న యుండగ - తాను రాజ్యము
నేలు టన్నది - అనుజు డన్నకు
ముందె పెండ్లని - యాట వంటిది,
అనుచు భరతుడు - చేసె వాదము ! 852

<u>పాదుకా ప్రదానము</u>

స్వర్గము కేగిన - జనకుని యానతి
తప్పి చరింపగ - నొప్పని యగ్రజు..
పాదుకలను న - ర్థించెను భరతుడు,
కాపి యొసంగగ - రాజ్య దేవతల ! 853

రాముడు కరుణిం - పగ పాదుకలను
మరలి యయోధ్యకు - జేరక భరతుడు..
నంది గ్రామమున - నిలచి యేలె ధర
న్యాసముగా తన - కన్న యునిచి నటు ! 854

భ్రాతృ భక్తి నిటు - భరతుడు జూపెను
రాజ్య భోగముల - పరాఙ్ముఖుండయి..
తల్లి యొనర్చిన - తగని పాపమును
తాను దీర్చె నిటు - కర్మ జాతమును ! 855

ఆకు లలము లా - హారముగా, సతి
సీతయు, తమ్ముడు - తోడుగ నడవిని..
రాముడు గడిపెను - నిక్ష్వాకుల తుది
యాశ్రమ మతి చిరు - ప్రాయము నందున ! 856

కాకాసురుడు

ఒక పరి రాముడు - బడలియు వనమున
భూసుత యొడి తన - తలనిడి వృక్షపు
నీడను నిద్దుర - వోనగ, నీడయు
చెలింప దాయెను - అతని మహిమను ! 857

అప్పుడు సీతా - సతి కుచయుగమును
వాయస మొక్కడు - రక్కె నఖమ్ముల..
ప్రియు రాలివి యగు - భోగ చిహ్నముల
తప్పు పట్టు ప్రియు - నొప్పి దమ్మునను ! 858

జానకి లేపగ - లేచిన రాముడు,
విసరెను తెల్లును - త్రుళ్ళడగింపగ..
ఆ యస్త్రమ్మున - కక్షి నొక్కటిడి
చావుకు దప్పియు - పక్షి బ్రతికినది ! 859

అటుపై కోసల - మంతిక మందున
నుండుట భరతుడు - మరల వచ్చునని..
చిత్ర కూటమును - వీడ్కొని రాముడు
తరలెను తమితో - చూడ హరిణ తతి ! 860

శ్రీ రాముని దండకాగమనము

అచ్చటచ్చట - నాతి థేయము
లొసగు ఋష్యా - శ్రమము లందున..
నాగుచును జనె - దక్షిణము నకు
'రాశి' నాగుచు - కదలు 'రవి' యన ! 861

రాము వెంబడి - బోవు జనకజ
యొప్పె కర మా - కైక వలదని
యన్న, గుణ ప్రియ - లక్ష్మి, విడువక
అనుసరించెను - అధిప సుతు నన ! 862

పుణ్య గంధము - పిసాళింపగ
అత్రిసతి యా - సీత కలదిన..
మేని పూతకు - మరిగి భ్రమరము
లెల్ల విపిన ను - మాల వీడెను ! 863

అట్లు రాముడు - నరుగు దారికి
సాంధ్య మేఘము - నా, విరాధుడు
అడ్డుపడె, శశి - మార్గ మందున
రాహు వట్టుల - క్రూర ఫణితిని ! 864

రామ లక్ష్మణ - మధ్య గతయగు
సీత నారా - క్షసుడు బట్టగ..
పోలె శ్రావణ - భాద్ర పదముల
మధ్య వృష్టి గ్ర - సించు గ్రహమటు ! 865

రామ లక్ష్మణు - లా విరాధుని
చెండి, పీనుగు - కంపు సీమకు..
కల్ల కుండగ - పాతిపెట్టిరి
వాని గుర్తులు - మిగుల కుండగ ! 866

పంచవటీ వాసము

పంచవటి నా - రామ చంద్రుడు
బరగె స్థిర వా - సమును జేకొని..
అల నగస్త్యుని - శాసనమ్మున
వింధ్య స్థిరగతి - నొప్పి నట్లుగ ! 867

రావణానుజ - కామ తృష్ణను
రాము జేరె, ని - దాఘ తీవ్రత
బరగ హరిచం - దనము జేరెడు
ఉరగి భంగిని - యుస్సు రసురని ! 868

సీత యెదుటనె - చుప్ప నాతియు
తనదు వంశము - పేరు దెల్పియు..
రాముతో రమి - యింప గోరెను,
కాము కెఱుగదు - ఉచిత కాలము ! 869

కామ సుందర - వక్షు డప్పుడు
'కామినీ ! నే - నుంటి సతితో..
వాడె ! నా సో - దరుడు బొమ్మటి,
వాని గొల్వుమ' - టంచు బల్కెను ! 870

అచట లక్ష్మణు - 'డతివ ముందుగ
కోరి అగ్రజు - గాన గైకొన'
నంచు బల్కగ - తిరిగె రాముని
జేర నింతుగ - బాఱు నేలటు ! 871

అప్పు డవనిజ - నవ్వ, రక్కసి
తెచ్చి కో ల్పా - మ్యమ్ము విఱుగగ..
క్షోభ నొందె ని - వాత జలనిధి
చంద్రు గని పై - కెగసి పడనటు ! 872

'పులిని పరిహా - సించె లేడియె
చూడు ఫలితము - నిప్పుడే' యని..
ఘోర రూపము - దాల్చ రాక్షసి
బెదరి సీతయు - రాము బిగి గొనె ! 873

'మొదట కోకిల - పోలె బల్కెను
పిదప నక్కటు - లులివు బెట్టెను..
చూడ నిది పలు - టక్కు లాడ' ని
తెలిసె లక్ష్మణ - స్వామి వెంటనె ! 874

అంతె ! కరవా - లమును దూసియు
సొచ్చి పర్ణకు - టీరమును వెన
భయదముగ పై - కుఱుకు రక్కసి
జేసె రెండిం - తల కుయాపిని ! 875

అదియు మింటికి - నెగసి వెదురుల
వంటి కఱకగు - వ్రేళ్ళ గణుపుల..
అంకు శమ్ముల - వంటి నఖముల
విద్రుచుచు బెది - రించె వారిని ! 876

మరల పరువిడి - జన స్థానము
జేరి 'ఖర' ము - ఖ్యులకు దెల్పెను..
రామ చంద్రుడు - మొదలు పెట్టిన
క్రొత్త దగు ర - క్షోధన మానము ! 877

ఖర-దూషణ సంహారము

ముక్కు సెవులును - గోలు పోయిన
చుప్ప నాతియె - ముందు నడువగ..
రాము నెదిరిం - పగను బోయెడు
రాక్షసుల కష - భములు తోచెను ! 878

ఆయు ధమ్ముల - నెత్తి నిక్కుచు
నెత్తి రా, రా - క్షసులు రాముడు..
విజయ భారము - వింటి కొసగెను
సీత రక్షణ - నొసగె ననుజాకు ! 879

లక్షలగు ర - క్షో బలంబుల
కగుచు నందఱు - కందఱనగా..
రాము డొక్కడె - తోచె నద్భుత
లీల జయశ్రీ - నోలి దాల్చుచు ! 880

సుగుణ భూషణు - డైన రాముడు
దూషణుని సహి - యింప దాయెను..
దోష మీష - న్మాత్ర మైనను
దుష్ట కర్మము - నోప డాతడు ! 881

ఖరుడు, త్రిశిరుడు - దూషణుల పై
శరములను జడి - గాగ నడరిచె..
పరుస వింటిని - వీడినను నవి
గొక్క సారినె - వెడలెనన జనె ! 882

వారి దేహము - లుచ్చి శరములు
తొల్లి వలె ప్రా - ణమ్ము లానగ..
వెచ్చ వెచ్చగ - వారి రక్తము
లానె నచ్చటి - పక్షు లన్నియు ! 883

రాము శరములు - రక్కసుల, చ
క్కాడ నిలువరు - నొక్కరక్కడ..
మిగిలె మొండెము - లక్కటీ కముగ
సాంద్ర బలముల - సడియె సెలగదు ! 884

దనుజ సేనలు - బాణ వర్షము
గురియు రాముని - తోడ బోరుచు..
సద్దు మణగెను - పెద్ద నిద్దుర
గ్రద్ధ గుంపుల - నీడ లందున ! 885

ఏక వీరుడు - రాము చేతను
తెగిన యసురుల - గూర్చి రావణు
దెల్ప నొక్కతె - చుప్ప నాతియు
మిగిలె నక్కట ! - పొగులు చునుకడు ! 886

అనుజ నవమా - నించి యాశ్రిత
బంధువుల బరి - మార్చి రాముడు..
ఉంచె పాదము - తన శిరమ్ముల
నంచు దలచెను - పంక్తి కంఠుడు ! 887

సీతాపహరణము

మాయా మృగముగ - బంపి మారిచుని
వంచన రాఘవు - లను బెడ బాపియు,
భూజాతను హరి - యించి రావణుడు
లంకజేరె ఖగ - విఘ్నము దాటియు ! 888

వనమున సీతను - వెదకు సోదరులు
కని గొకచోటను - దశరథు నెయ్యపు
ఋణము దీర్ప, కొన - యూపిరి తోడను
ఎదురు చూచు మహి - తాత్మ జటాయువు ! 889

రామ లక్ష్మణుల - ముందు జటాయువు
నోరు విచ్చి, జన - కాత్మజ హరణము..
తన యాటంకము - ఫలితము దెల్పియు,
కన్ను మూసి, కడు - ధన్యత గాంచెను ! 890

తండ్రికి మిత్రుడు - పోవుచు తండ్రిని
గుర్తు చేయగా - హగిలి సోదరులు..
తండ్రికి జేసెడు - రీతి దహన క్రియ
లాచరించి రట - శ్రద్ధాళువులై ! 891

అటుపై రాముడు - కబంధు ద్రుంచియు
శాపము బాపగ - వాని వాక్యమున..
తనవలె సతికయి - తపించు కపీంద్రు
చెలిమి జేసె తా - మిత్రు తోడుగను ! 892

జనకుల తిలకుం - డగు శ్రీరాముడు
అటుపై వాలిని - వధించి సోదరు
సుగ్రీవుని, తన - చెలిమికాని, మును
ప్రతిజ్ఞ చొప్పున - చేసెను రాజును ! 893

హనుమద్దౌత్యము

సీత జాడను - దెలియ క్రోతులు
వెదుక బోయెను - స్వామి యాజ్ఞను..
మిక్కు టమ్మగు - నార్తి, రాముని
కోర్కెలవి పరు - గెత్తు నట్టుల ! 894

సీత గూర్చిన - జాడ మారుతి
తెలిసి సంపా - తియును దెల్పగ..
దాటె వార్నిధి - ధర విరాగియు
దాటు సంసా - రంబు పోలిక ! 895

లంక గలయగ - వెదకి కనుగొనె
రామ పత్నిని - రాక్షసీ పరి
వృతను, విషలత - లందు సంజీ
వనిని బోలిన - లలిత మూర్తిని ! 896

పతి యొసంగిన - యంగు ళీయము
నొసగ వాయుజు - డామె కన్నుల
నుబికె నీరము - హర్ష జనితము,
పతికి ప్రత్యు - ద్గతము గొని నటు ! 897

ప్రియుని వార్తల - దెలిపి జానకి
హర్ష మొందగ, - ననిలజుడు వెస
'నక్షు' ద్రుంచియు - నరికి జిక్కియు,
మరల విడివడి - కాల్చె లంకను ! 898

స్వామి కార్యము - దీర్చి మారుతి
సీత యొసగిన - గుర్తు భర్తకు
ముందు నునిచెను - ముదిత మనమది
యాపుగొని వెలు - గొందు నదియన ! 899

ఆమె చూడా - మణిని యెదనిడి
రాము డాచెలి - స్పర్శ సుఖమును
చనుల తాకిడి - దప్ప కౌగిలి
యనుభవము గనె - నిమీలితు డయి ! 900

ప్రియా కథనము - వినిన యంతనె
కలుగ సంగమ - కాంక్ష, రాముడు
తలచె లంకా - వేష్టి వారిధి
దాటగా దగు - పిల్ల కాల్వని ! 901

లంక ముట్టడి

రామ చంద్రుడు - శత్రు హారణకు
తరలె హరిసే - నా యుతుండయి..
దండు నేలనె - గాదు నింగిని
నిండి యుద్ధం - డముగ నడచెను ! 902

జలధి తీరము - జేరు నంతకు
చేర వచ్చెను - రాము చెంతకు..
అసుర రాజ్య ర - మాధి గతుడగు
విభీషణుం డ - ర్థించి స్నేహము ! 903

రాక్ష సాధిప - తిత్వ మతనికి
నొసగె వాగ్దా - నముగ రాముడు..
సమయమున కను - కూల మగునటు
సంతరింపగ - వలెను నీతిని ! 904

అల వికూరుడు - నంబు నిధి పవ
ళింప శేషుడు - రసాతలమును..
వీడి నటు గ్రా - లంగ కపులను
జలధి సేతువు - గట్ట బూన్చెను ! 905

సేతువును దఱి - యించి కడలిని,
లంక ముట్టడి - చెసె రాముడు..
కనక కాంతుల - లంక జొట్టిన
క్రోతు లవియొక - వప్ర మనజనె ! ౯౦౬

వానర-రాక్షస సంగ్రామము

వానరులు రా - క్షసులు ఘోరము
గాఁగ, బోరుచు - బొబ్బలిడ, జయ
ఘోషణములను - నిండె రోదసి..
రావణుని రా - ఘవుని దిక్కుల ! ౯౦౭

విఱిగె పరిఘలు - వృక్షములచే,
చెడెను బండల - ముద్గర ములును..
శస్త్ర వితతిని - మించె గోళ్లును,
గజము లడగెను - వివరు కొండల ! ౯౦౮

తెగిన రాముని - తలను చూపగ
మూర్ఛ వోయిన - సీత, త్రిజటయు
తేర్చి తెలిపె, న - దెల్ల రాక్షస
మాయయే ! యని - మగువ కప్పుడు ! ౯౦౯

మేఘ నాదుని - యస్త్ర బంధము
లెల్ల గరుడుని - రాక వీడగ..
రాఘవుల క్షణ - కాల కష్ట మ
దయ్యె కలలో - కష్ట మనగా ! ౯౧౦

శక్తి రాజము - చేత రక్ష్మణు
స గము గొట్టగ - రావణుండు ను,
గ్రుచ్చు పడనిది - యయ్యు రాముని
హృదయమును బగి - లించె నాస్థితి ! 911

అనిలజుడు కొని - తేర నోషధి
తేటి లక్ష్మణ - స్వామి లంకాం
గనల గురువయి - నేర్పె నేర్పును,
శరములను సా - ధనములను గొని ! 912

మ ఘువు చాపము - వంటి వింటను
మేఘ నాదుడు - చేయు ఘర్తల..
నిల్వనీ డోకి - యింత లక్ష్మణు
డప్పుడు శరదం - బుదము లనువలె ! 913

కపి కులేశుడు - గొయిక తనచెవి
కుంభ కర్ణుడు - భగిని పోలిక..
భంగపడి భూ - ధరము నట్టుల
రాము కత్తము - దగిలె క్రుద్ధుడు ! 914

'కానితటి మీ - యన్న నిన్నును
లేపె నిద్దుర - పావము' ను నటు..
రాము శరములు - వెడలి వానిని
పెద్ద నిద్దుర - పుచ్చె వెంటనె ! 915

మిగులు పెక్కురు - పొలసు దిండ్లట
మ్రందిరా కపి - సేన మధ్యను..
వారి నెత్తుటి - యేఱు లందున
నడగె నాజిని - రేగు ధూళులు ! 916

మరల నగరిని - వెడలి వచ్చెను
రావణుడు తెగి - యించి, నేడిల
'యరామమ్మో !' - 'యరావణమో !'
తేల వలెనను - గట్టి పట్టున ! 917

<u>రామ రావణ సంగ్రామము</u>

రథము పై రా - వణుడు రాగా,
రామ చంద్రుడు - పాద చారిగ..
నుంట గని దే - వేంద్రు డప్పుడు
పంచెనొక రథ - మతని కడకును ! 918

గగన వాహిని - యలల నొలసిన
తెమ్మెరల గద - లాడు సిడమున
నొప్పు జైత్ర ర - థమ్ము రాముడు
ఎక్కె కేలం - దివ్వ మాతలి ! 919

అసుర యస్త్రా - స్త్రములు తామర
దళములన వృథ - జేయ గల్గిన..
ఇంద్ర కవచము - నతని సూతుడు
తొడిగ శ్రీరా - మునకు నప్పుడు ! 920

ఒకరి నొక్కరు - చూచు కొంచును,
వీరమున కడు - విక్ర మించుచు..
రామ రావణు - లపుడు చెలగిన
పోరు, పోరుల - చరిత కెక్కెను ! 921

మొదటి స్థితి గా - కున్న దనుజుడు
పెక్కు బాహులు - తలలు దాల్చియు..
ఒక్కడే ర - క్షో బలంబుల
గూడి నటుగా - దోచె బలియుడు ! 922

లోక పాలుర - విక్ర మంబున
గెల్చె ఘనుడని - యెఱిగి నందున..
భక్తి భర్గుని - పూజకై తన
తల లొసంగుట - తెలిసి నందున.. 923

గండు మగడై - వెండి కొండను
బట్టి యెత్తిన - శక్తు డనియును..
తెలియు గావున - రాము డతనిని
ఏమిటను జూ - ల్కనగ నెంచడు ! 924

సీత నెయ్యము - గుర్తు చేసెడి
రాము కుడిభుజ - మందు క్రుద్ధుడు,
రావణుం డొక - శరము నాటగ..
రాము డొకటను - నురము వ్రచ్చెను ! 925

వాద ప్రతివా - దముల పండితు
లట్లు వారలు - అస్త్ర మస్త్రము..
చేత ప్రతిహత - మొనర జేయుచు
ప్రబలి రన్యో - న్యము జిగీషల ! 926

ప్రబలమగు పలు - యుద్ధ రీతుల
బోరు నిర్విర - కును జయేందిర..
సరి సమానగ - బరగు చుండెను
పెంపు లేన్గుల - పోరు నందటు ! 927

దేవ దానవు - లాక సమ్మున
వారి వారల - కొఱకు విరులను
సహర్షమ్ముగ - గురియ, బాణము
లాపె మధ్యనె - యసహ నమ్ముగ ! 928

రాక్ష సేంద్రుడు - రాము మీదికి
వైవ కుంచిత - మతడు దానిని..
అర్ధ చంద్రము - బఱపి, యరటిని
బోలె తెగగొనె - దారి మధ్యనె ! 929

సతీశోక ని - వార ణౌషధ
మన నమోఘం - బైన దానిని..
దాశరథి యే - కైక వీరుడు
తొడిగె నిజకా - ర్ముకము నందున ! 930

గగన మందది - నూఱు విధముల
విభక్తం బయి - క్రక్కు చనలము..
తోచె భీకర - ఫణా భోగుం
డైన శేషుని - రూపమో యన ! 931

రావణ వధ

మంత్ర పూతం - బౌ మహాస్త్రము
తోడ రాముడు - దనుజు తలలను
త్రుంచె, తెగుటను - కలుగు బాధది
తెలియుటకు మునె - త్రెళ్ళె శిరములు ! 932

కూలు దానవు - దేహ మందున
వెలసె కాంతుల - పంక్తు లప్పుడు..
కదలు నల్లని - నీటి లోపల
బాల భానుని - బింబముల గతి ! 933

తెగిన తలలను - చూచియును నవి
మరల కలియునొ - యేమొ ! యనియెడు
శంక బాయరు - సురలు, దానవు
మహిమ తెరిగిన - వారు కావున ! 934

రావణారి శి - రంబు నందెట
నూన నున్నదొ - రత్న మకుటము..
దాన విరులను - సురలు గురియగ,
దిగ్గజంబుల - మదము మరిగిన
బంభ రమ్ములు - వచ్చె పరుగున ! 935

దేవ కార్యము - దీర్చి వింటను
మార్వ్వి డించిన - రాము వీడ్కొని,
దివికి దోలెను - రథము మాతలి
దనుజ నామ మ - దెక్క టెక్కెము ! 936

పుణ్యవతి యగు - సీత గైకొనె
నగ్ని శుద్ధను - నర్క కులజుడు..
శత్రు లక్ష్మని - మిత్రు కొసగియు
సూర్య తనయుడు - అనుసరింపగ.. 937

విక్రమార్జిత - మౌ విమానము
'పుష్పకం' బను - దానినెక్కియు..
తరలె లక్ష్మణు - తోడ రాముడు
ఆత్మ నగరి క - యోధ్య కంతట ! 938

* * *

సర్గ - 13

శ్రీ సీతా రాముల పుష్పక యానము:

పుష్పక మెక్కిన - సీతా రాములు
నిజదేశా కా - శము జేరగనె..
ఎదురుగ కనుగొని - పారావారము
సతితో రాముడు - అనె నేకాంతము ! 939

"చూడుము జానకి ! - మలయము దనుకను
వార్నిధి రెండుగ - నురగల దేలుచు..
విభక్త మయి నా - సేతువు తోడను,
తారల శరదా - కాశము బోలెను ! 940
"మా పూర్వుల - యాగాశ్వము నింద్రుడు
రసాతలంబున - కపిలు ముందు నిడ..
దాని కొఱకు మా - తాతలు భూమిని
త్రవ్వగ నీ సా -గర మేర్పడినది ! 941

"దీన గర్భమగు - భాను కిరణములు
అనంత సంపద - లకు నాకరమిది..
జలేంధ నముగా - వహ్ని దాల్చె నిది
చల్లని చంద్రుని - జన్మ భూమి యిది ! 942

"అనేక దిశలను - వ్యాపించియు నిది
అవస్థ లనేక - ముల నందుచు నిది..
ఇది యది యన రా - నట్టి రూపముల
విష్ణువు బోలుచు - నున్న యుదధి యిది ! 943

"పరమ పురుషు డిట - యుగాంత మందున
జగముల నడచియు - పరుండి నప్పుడు..
నాభి జాతమగు - నాళీకము నను
విధాత స్తవమును - జేయుచు నుండును ! 944

"ఇటనే గిరిభి - దృయాతు రమ్ములు
శరణము బొందిన - వెన్నో గిరులును..
ఆదివరాహము - వుక్కిట జల్లిన
వున్నవి జలములు - ఉర్వర భూషలు ! 945

"సరస సరిత్తులు - మోమందివ్వగ
శరధి సరిత్తుల - కిచ్చె మోవి సుధ..
చూడుము చెలి ! యవి - క్రోలి క్రోలబడి
సతీ పతుల చతు - రిమము జూపుటలు ! 946

"నదీ ముఖమ్ముల - తీయని జలముల
నోరు విచ్చి గ్రహి - యించి తిమింగిల
మదె గను ! నోటిని - మూసి మస్తకపు
రంధ్రము లన్వీర - జిమ్మెడు పైకిని ! 947

"ఏన్గుల పొడవున - నొప్పు నక్రములు
అటు నిటు జీలిన - యుదధి నుర్వులను..
లేపిన మెడతో - క్షణ మగుపించెను
కర్ణ చామరలు - కలిగిన వనినటు ! 948

"తీరము నందున - గాలి మేపునకు
వెలియలి కట్టను - జేరిన చిలువలు..
ఉజ్జ్వల తరంగ - ములె యనిపించెను
ఫణాగ్ర మణు లిన - కాంతి జ్వలించుట ! 949

"నీ పెదవులపై - అసూయ జెందెడు
పవడపు దీవుల - జిక్కిన యలలును..
వానిని నెట్టిన - దాటగ ముఖమున
మోనులు దిగబడి - నొచ్చె శంఖములు ! 950

"జలముల మీదికి - వ్రాలెడు మబ్బుల
గిరగిర దిరిగెడు - సుడిపై జూడగ..
రహించె కడలియు - మరియొక మారటి
గిరీంద్రమును పత - వైచి చిల్కు నటు ! 951

"గేదగి పుప్పొడి - తోడి సమీరము
సమర్పించె నీ - ముఖాబ్జ మిప్పుడు..
అలంకారమున - విలంబ మోర్వని
నీ యధరాశితు - నన్నొత్తిగిన యటు ! 952

"విమాన రయమున - దూర సముద్రము
క్షణమున జేరితి - మతివా కనుమిటు..
వంగిన పూగము - లటు సైకతములు
వరలె ముత్యముల - శుక్తులు వగులగ ! 953

"వచ్చిన మార్గము - వెనుకకు జూడుము
అగుపడు నేలయె - యంబుధి నడవిగ..
నామది వలె నె - మ్మది జను విమాన
మును గను మొకచో - సురలటు లెగురుచు
పతంగ, మేఘ సర - ణింజను నొక్కట ! 954
గగన పవనములు - ఐరావణ మద
గంధోల్లసితము - లయి సురగంగా..
లహరుల చలువల - గొని వీచుచు చెలి
నీముఖ స్వేదము - నార్పెను కనుగొను ! 955

"వాతాయనమున - లీలగ జాపిన
నీకయి మేఘుడు - దాక కినుకపడు
నీకయి మఱియొక - మెఱపు కంకణము
కాన్క జేసెనన - దోచెను తళ్కది ! 956

"జన స్థానమును - గనుమా నెచ్చెలి !
తొలగ విఘ్నములు - తమ స్థానమ్ముల
చిరోర్జి తమ్ముల - జేరుచు ఋషులట
నవోట జమ్ముల - నిర్మించుటలును ! 957

"నీపద సరోసీ - రుహము బాసి వ్యథ
మౌనమూనె నన - నీమంజీరము..
నీకయి యడవుల - వెదకుచు వచ్చిన
నాకగు పించిన - దిచ్చటనే చెలి ! 958

"మాయ రాక్షసుడు - మగువా ! నిను గొని
పోయిన మార్గము - జూచిన లతికలు..
నోరులేమి, మీ - పోయిన దారిని
చూపగ కిసలయ - కరముల జాపెను ! 959

"నీగతి దెలిపెను - మగువా నాకిట
కుశల గ్రహింపక - మృగీ సమాజము..
నను తెప్పలపై - కెత్తి దక్షిణపు
దిక్కును జూచుచు - పొక్కుచు పారిపారి ! 960

"మహోన్న తంబగు - మాల్య వంతమదె
నను, నవమేఘుని - విరహుల జేసెను..
నిన్నెడబాసిన - నాకిట నయ్యెను
బురద వాసనలు - కృషికుల కేకలు ! 961

"ఇచ్చటి గుహలను - నెచ్చెలి ! కౌగిలు
లిచ్చిన యనుభవ - మోర్చితి నెట్టులో..
అప్పటి వలె మరి - మ్రోయ మేఘములు
అప్పటి యూసులు - ఎద గదిలింపగ ! 962

"వానకు దడిసిన - నేల యరటి విరి
విచ్చుచు నాయెద - గ్రుచ్చెను భావన..
పెండ్లి నాడు పొగ - గ్రమ్మిన నీకను
లెఱ్ఱగ బాష్పము - లురలిన దృశ్యము ! 963

"అదె కనుగొనుమా - సరోవరము దరి
అశోక లతికను - విరిసిన స్తబకను..
నీవను భ్రమ నా - శ్లేషము నందగ
బోనగ లక్ష్మణు - డాపె నార్తి నను ! 964

"మన విమానమున - వ్రేలెడు బంగరు
గంటల రవళికి - గోదా పరిసర..
సరసి హంసములు - నెగురుట గను, నీ
కెదురు కోలుగా - నెగసి వచ్చె నటు ! 965

"బరువగు ఘటముల - లలిత మధ్యమున
మోసి జలమ్ముల - మృగ, రసాలమ్ముల..
బెనుచుట నున్మఖ - మయి నీకొలికవి
జూడ, పంచవటి - జూడ ముచ్చటగు ! 966

"ఈ యడవులనే - నాఖేట శ్రమ
బడి, మరలగ నీ - గౌతమి తెమ్మెర..
తాపము గుర్పగ - ఏకాంతము నీ
యొడి నిద్రించుట - స్మరింతు నిప్పుడు ! 967

"బొమముడి మాత్రము - చేతను నహుషుని
మహేంద్ర పదవిని - గూల్చిన వాడును..
కల్మషాంబువుల - నిర్మలంబులుగ
చేసిన ముని యా - శ్రమ మదె మధ్యను ! 968

"ఆ మహితాత్ముడు - ఆశ్రమ మందున
అవిరతి వ్రేల్చెడు - వహ్ని ధూమముల..
మూర్ధ్నిన గల్గితి - పుష్పకమున నిట
మాన్పె జాలె నవి - రజో గుణంబుల ! 969

"ఆవలి సరసది - పంచాప్సరమగు
శాతకర్ణి ముని - క్రీడా వనమది !
స్వచ్ఛ జలమ్ములు - చుట్టు వృక్షములు
జలదాల మధ్య - శశి బింబం బది ! 970

"మున్నా మునియట - దర్భ కబళముల
తేళ్ల మధ్య తప - మాచరింప, భయ
మంది మహేంద్రుడు - అప్సర పంచక
మొటకు బుచ్చె తన - యిచ్ఛ దీర్చ కొనె ! 971

"జలవాసమ్మున - చరించు నాముని
అచట నొలయు సం - గీత ప్రపంచము
ప్రతి ధ్వనించుచు - పుష్పక జాలక
మందున క్షణమిట - వినంగ నాయెను ! 972

"అతడె 'సుతీక్ష్ణుడు' - చూడుము ! తపమున
అగ్నులు నలుగడ - నిడి నెగడుచు కడు..
చూచుచు సూర్యుని - యోర్పక తెప్పలు
ఏకాగ్రత నెటు - లార్జించెనో తను ! 973

"నవ్వుల చూపుల - నాటుచు కలకల
మ్రోసెడు కాంచిని - యించుక జూపుచు..
కైతవ శృంగా - రమ్ముల మిలమిల
లాడు నచ్చరల - కతడు చలింపడు ! 974

"ముని శరభంగుని - యాశ్రమ మౌనిది
ఆహితాగ్నియౌ - పావన మూర్తియు..
అగ్ని పూజ పచ - రించుచు చిరమిట
ఆత్మ దేహ మా - యగ్ని కాహుతిడె ! 975

"బడలిన పాంథుల - నీడల, ఫలముల
నిచ్చియు నిచ్చటే - పుణ్య వృక్షములు..
సత్పుతు లట్లుగ - శుశ్రూషించును
అతిథుల, నెంత ద - యాళువు ప్రకృతి ! 976

"చెలియా చూడుము - చిత్ర కూటమది !
అదె గనుమా దూ - రాంతర గోచర
నగోప కంఠము - నను మందాకిని..
అవని కంఠమున - కౌ నది హారము ! 977

"అత్రి మహాముని - యాశ్రమ మియ్యది
ఇట ననసూయయు - బరగించిన దా..
హరుని జటాసర - మై సప్తర్షులు
తరింప మునిగెడు - త్రిమార్గ గంగను ! 978

"వీరాసను లయి - మునులు ధ్యానమున
వేదిక లందున - వెలయుచు నుండగ..
గాలియు కదలదు - ఊగవు తరువులు..
అన్నియు యోగా - ధిష్ఠము లైనటు ! 979

"ఎంతయు నల్లని - దెల్క చెవాకది
ఎప్పుడొ నన్నును - గోరియుంటి చెలి !..
చూడుము పచ్చగ - పండిన దిచ్చట
మరకతముల ప్రో - వనగా ముచ్చట ! 980

* * *

"గంగ యమునను - గలియు దృశ్యము
అంగనా కను - గొనుము చోద్యము !
అటుల చూడగ - నింద్ర నీలము
ఇటుల గన ము - క్త్యాల తళుకులు ! 981

"నల్ల గల్వల - గలిపి కట్టిన
పుండరీకపు - దండ వోలెను..
మేఘ పంక్తుల - గలసి పోయిన
మాన సౌక చ - యంబు లాయెను ! 982

"అగరు పత్రము - నందు జేర్చిన
చల్లనగు వెలి - గంధ మట్టులు..
ఒకటనిరు లురి - యాడు రీతిని
ఒకట వెన్నెల - వెల్లు నట్లును ! 983

"శరన్మేఘము - లీల నొకచో
కృష్ణ సర్పము - చొప్పు నొకదెస..
నొప్పు, బూదిని - బూయు వేల్పను
చాడ్పునను యా - పొంది నదులట ! 984

"నదీ సంగమ - మిది పవిత్రము
ఇచట స్నానం - బాచ రించిన..
తత్వ శూన్యం - డైన నరుడును
దేహాబంధము - వాయు తథ్యము ! 985

"నిషద పురియిది - చూడుమా చెలి !
శిరోమణి తొల - గించి జడలను
చుట్టి తిచ్చట - సుమంతుండును
కైక నిందిం - చుచును నేడ్వగ ! 986

"యక్ష కాంతల - వక్షముల్, నే
స్వర్ణ పద్మ ప - రాగ మంటునొ..
అట్టి దగు నీ - బ్రహ్మ కొల, నదె
కను!ప్రసిద్ధం - బైన సరయును ! 987

"ఈ నదీ జల - మతెవ పాఱును
రాజధాని న - యోధ్య దాకుచు..
యూప సమితిని - కలుగు తీరము..
జలము పావన - మైక్ష్వాకులకు.. 988

"పూజ్య జనకుని - బాసి యీనది
ఏం ప్రవాసిని - నన్ను-అమ్మయు..
అలల చేతుల - తోడ చల్లని
గాఢ కౌగిలి - నొసగు గావును ! ౧౯౯

"ఎదుట కెంధూ - ళులను గాంచుము
ఎల్ల సంజన - నెంతొ యొప్పెను..
మారుతియె మన - రాక దెలుపగ
ఎదురు వచ్చెనొ - ఏమొ భరతుడు ! ౨౦౦

"సాధు వర్తను - డతడు రక్షిత
సిరిని 'జిత సం - గరుకు నాకిడు..
ఎటు 'ఖరాదుల - గూల్చి వచ్చెదు
నాకు నిను ల - క్ష్మణుండిదె నటు ! ౨౦౧

"పురోహితులను - ముందు నిడుకొని
వెనుక వాహిని - వెంట మంత్రుల..
గొనుచు భరతుడు - నార చీరల
దాల్చి నడకను - దెచ్చె నర్ఘ్యము ! ౨౦౨

"తండ్రి యొసగిన - రాజ్య సంపద
ప్రాయ మందును - అనుభవింపడు..
ఇన్ని యేండ్లీ - యనఘు డసిధా
రావ్రతంబును - జేసె నాకయి !.. ౨౦౩

భరత-శ్రీరామ సమాగమము

అనుచు బలికెడు - రాము మనమును
దెలిసి దిగె నా - పుష్ప కమ్మట..
భరతు వెంటను - గల్గు ప్రాకృతు
లెత్తి మెడలను - జూడ మింటికి ! 994

విభీషణుడును - దారి జూపగ
చేయి సుగ్రీ - వుండొ సంగగ..
స్ఫటిక సోపా - నముల వెంబడి
దిగెను రాముడు - పుష్పకమ్మును ! 995

× × ×

కులగురు కంతట - గూర్చి ప్రణామము
అర్ఘ్యము గొని, కౌ - గిట భరతుని గొని..
అభిషేకము బో - ద్రోచిన మూర్ధము
మూర్కొనె నశ్రువు - లొలుకగ రాముడు ! 996

పెరిగిన గడ్డము - మీసలు జడలను
వృద్ధ సచివు లతి - విరాగ వికారు
లయి ప్రణమిల్లుడు - శుభ వీక్షణముల
జూచి క్షేమముల - నడిగె మృదూక్తుల ! 997

'పులస్త్య వంశుం - డీ సుగ్రీవుడు
ఆహవ శూరుడు - నా కాత్మీయుడు'..
అని గారవముగ - బల్కగ లక్ష్మణు
వీడి భరతు డత - నర్చించెను వడి ! 998

ఆవల మ్రొక్కెడు - తమ్ముని లక్ష్మణు
లేవదీసి బిగి - కౌగిట గ్రుచ్చెను..
ఇంద్రజిత్తు ప్రహ - రించిన యురమును
హత్తుచు వేదన - బుచ్చెడు రీతిని ! 999

అంతట రాముని - యాన,వానరులు
మానవ రూపము - గొని కరులెక్కిరి..
మదజల యుతముల - ఝరీ నిభృతము
లౌ గిరులెక్కిన - సుఖముల గాంచుచు ! 1000

రాముని యానతి - విభీష ణుండును
రథముల నెక్కెను - తన బలగముతో..
తమవగు మాయా - రథముల మించిన
మానవ స్యందన - శోభకు మురియుచు ! 1001

అంతట ననుజుల - తోడను రాముడు
లసత్పతాకము - కామ చరంబగు..
విమాన మెక్కెను - మెరపు మేఘముల
బుధ గురు చంద్ర యు - తుండును బోలెను ! 1002

ప్రళయము వలనను - అన పాయమ్ముగ
విష్ణువు గాచిన - యుర్వని బోలుచు..
మబ్బుల నుండియు - శరదా గతిచే
సుద్ధ రింపబడు - వెన్నెల వడువున.. 1003

రావణ కల్పిత - దుర్భర చెఱ, కడు
సురక్షితముగా - రాముని చేతను..
ఈగిన జనకజ - కనుగొని భరతుడు
సాగిలబడి తన - భక్తిని దెలిపెను ! 1004

రావణు మ్రొక్కుల - ద్రోచి దృఢవ్రత
మైన మహీసుత - పాద సరోజము
అన్నలు జడలను - దాల్చిన భరతుని
శిరమును గలిసి, ప - విత్రము లాయెను ! 1005

జనములు ముందున - నడువ మెల్లగను
నడచు పుష్పకము - మీదను రాముడు..
చని యట క్రోసట - విడిసె శత్రుఘ్నుడు
ఉపవని గూర్చిన - విడిదిని ప్రీతిని ! 1006

*   *   *

<u>మాతృ సందర్శనము:</u> <u>సర్గ-14</u>

ఉపవన మందున - రామ లక్ష్మణులు
కనిరి తల్లులను - దశాంత రాత్రుల..
విభుడు సనిన వెత - వట్టయి వారలు
వృక్షము గూలిన - లతలన నుండిరో ! 1007

శత్రు విజేతలు - సుందర రూపులు
మాతృ మూర్తులకు - మ్రొక్కగ వారును..
చక్కగ గనుగొన - నైరి బాష్పముల
తనయ స్పర్శనమె - తనివిని గూర్చెను ! 1008

వారల శీతల - హర్ష బాష్పములు
శోకోష్ణాశ్రుల - బైకొనె నప్పుడు..
కవోష్ణ గంగా - సరయూ జలములు
పీయూషాద్రి నిష్యం - దమున బరగునటు ! 1009

అసుర శస్త్రముల - వ్రణములు పచ్చిగ
నున్నటు తనయుల - మేనులు వుడుకుచు..
క్షత్రియాంగనలె - యయ్యు తమంతట
వీరమాతలను - బిరుదుకు నొల్లరు ! 1010

'భర్తకు నిడుముల - దెచ్చు నభాగ్యను
సీతను నే' నని - పేరు జెప్పికొని..
భక్తి వినయ సౌ - భాగ్య సంపదల
మ్రొక్కె నత్తలకు - కోడలు కూరిమి ! 1011

'చిట్టి తల్లి ! మా - భాగ్యమ ! లెమ్మ' ని..
'నీవిశుద్ధమగు - వర్తన నేగద
అన్ని కష్టముల - దాటెను విభుడ' ని..
అత్తలు కౌగిట-నాశ్వాసించిరి ! 1012

శ్రీరామ పట్టాభిషేకము

అంత రామ మ - హాభి షేకము
కొఱకు బంగరు - కుండ లందున..
వృద్ధ సచివులు - పుణ్య జలముల
దెచ్చు కార్యము - పూర్తి జేసిరి ! 1013

అబ్ధి సరసుల - దిరిగి దనుజాలు,
కపులు దెచ్చిన - జలము రాముని..
మూర్ధమున,'విం - జమున మేఘుడు
గుగిసి నట్లుగ - కురిసె నప్పుడు ! 1014

తపసి వేషము - నందు జూడగ
నొప్పు రాముడు - రాజ వేషము
నందు గూడను - నొప్పుటను, పున
ర్యుక్త దోషం - బొకటి గూర్చెను ! 1015
ఉల్ల సిలగా - తోరణమ్ములు
పిక్కటిలగా - తూర్య రవములు..
ప్రీతి పౌరులు - కురియు లాజలు
విజయ రాముడు - రాజధానికి
చేరె దనుజ ప్ల - వంగ సేనల ! 1016

చామరము లిడ - చిన్న తమ్ములు
గొడుగు భరతుడు - బట్టి కొలువగ..
తేరిపై నరు - దెంచు రాముడు
నాల్గు నయముల - గూడె ననజనె ! 1017

మేడ లందలి - ధూప రేఖలు
గాలి కటునిటు - విరియ దోచెను..
కాన కేగిన - రాజు వచ్చుట
గాంచి నగరీ - వేణి విడినటు ! 1018

అత్త లొసగిన - యుచిత వేషము
తోడ చిరుతే - రెక్కె సీతయు..
రాగ, సాకే - తమున కాంతలు
జాలకమ్ముల - జూచి మ్రొక్కిరి ! 1019

అరుణ వస్త్రము - నంగ రాగము
తోడ భూసుత - వెలిగె చూడగ..
మరల రాముడు - పౌరులకు నై
ఆసు నగ్నిని - దింపి, కొనెనన ! 1020

నెయ్యుంకు దగు - విడిదు లొసగియు
ఉచిత మర్యా - దలకు గూర్చియు..
చొచ్చె భక్తిని - పితృ పూజా
లయము నృశులు - విందు వందగ ! 1021

అంత కైకను - గాంచి 'తల్లీ
నీవు తండ్రికి - సత్య వ్రతమును
దక్క జేయుట - దక్కె స్వర్గమ`
టంచు నాశ్వా - సించె రాముడు ! 1022

అంత కపులకు - దనుజ విభులకు
తలపు నందలి - భోగ్య వస్తువు
తక్షణమె సమ - కూర్చె రాముడు
నెఱుగుపడ తా - మంద రక్కడ ! 1023

తనను అభినం - దింప వచ్చిన
దేవమును లట - దెలియ జెప్పగ
వినెను రాముడు - రావణుని కథ,
తన ప్రశస్తియు - వారి నోటను ! 1024

ఇట్లు తపసుల - తోడ వేడుక
గడచె పదునే - న్వాస రమ్ములు..
మునులు వెడలగ - సీత స్వయముగ
నసిపె నర్చల - కపుల,నసురుల ! 1025

అసుర జీవము - తో హరించిన
దమర పుష్పమ - దైన పుష్పక..
మపుడ పుచ్చెను - వాహనముగా
మరల కైలా - సాధి పతికిని ! 1026

పితృ పనుపున - వవికి నేగియు
మరల రాజ్యము - నంది రాముడు..
తమ్ము లందర - జూచె సమముగ
అర్థ, ధర్మము - కామ, వృత్తులు ! 1027

తల్లు లందర - నుదారమ్ముగ
గాంచె షణ్ముఖు - డారు మోముల..
పాలు ద్రావిన - కృత్తికల తన
ప్రేమ నింపిన - తీరు దోపగ ! 1028

లోకు లెల్లరు - ధనుతె యాతడు
దాతయై పో - షించె గావున..
ప్రజ క్రియా ధ్యం - బాయె విఘ్నము
అతడు బాపును - గాన నెప్పుడు ! 1029

తల్లి దండ్రియు - గల్గు వారయి
రెల్ల రాతడు - నేత యగుటను !..
పుత్ర వంతులు - నయిరి యెల్లర
కతడు శోకము - బాపె కావున ! 1030

-: శుభమ్ :-